పేజీలు :12
వేల :5/-

మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 177 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 28-9-2026 పేజీలు 15 వేల 5/-

బ్యాంకుల సమ్మె
వాయిదా

ఐబీఏతో చర్చల తర్వాత యూఎఫ్‌బీయూ ప్రకటన

5 రోజుల పని విధానంపై చర్చించేందుకు కమిటీ

అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం గుర్తిస్తాం

అక్టోబరు 2న 'నో యూపీఐ డే' రిటైల్ చెల్లింపులకు అవరోధం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27: మీడియా టుడే

దేశవ్యాప్తంగా సోమవారం నుంచి మూడు రోజుల పాటు (సెప్టెంబర్ 28-30) నిర్వహించాల్సిన బ్యాంకు ఉద్యోగుల సమ్మె చివరి నిమిషాల్లో వాయిదా పడింది. ఆదివారం రాత్రి ఈ విషయాన్ని యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ప్రకటించింది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్(ఐబీఏ-బ్యాంకుల యాజమాన్యాల ప్రతినిధి సంస్థ)తో జరిగిన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. దీంతో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల శాఖలు యథావిధిగా పనిచేయనున్నాయి. వారంలో ఐదు రోజుల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని, మరికొన్ని కీలక డిమాండ్లతో యూఎఫ్‌బీయూ మూడు రోజుల సమ్మెను తలపెట్టింది. ఉద్యోగులపై పని భారం అధికంగా ఉన్నందున వారంలో సోమవారం నుంచి శుక్రవారం వరకే పనిదినాలు ఉండాలని బ్యాంకు ఉద్యోగులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి నెలా రెండవ, నాల్గవ శనివారాలు బ్యాంకు ఉద్యోగులకు సెలవులుగా ఉన్నాయి. అదే మాదిరి మిగిలిన అన్ని శనివారాలను సెలవుగా ప్రకటించడంపై చర్చించేందుకు ఐబీఏ, యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు యూఎఫ్‌బీయూ ప్రకటించింది. "ఈ కమిటీ అన్ని ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తుంది. భాగస్వాములు అందరితో చర్చించి.. కస్టమర్లు సహా అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని గుర్తిస్తుంది"అని యూఎఫ్‌బీయూ తన ప్రకటనలో పేర్కొంది. స్కేల్ 4, అంతకుమించిన అధికారులకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకానికి (పీఎల్‌ఐ) సంబంధించి పథకంలోనూ సవరణలపై ఐబీఏతో చర్చలు ప్రారంభిస్తామని తెలిపింది. మిగిలిన పెండింగ్ అంశాలపైనా ఇరువర్గాలు సత్వర పరిష్కారం కోసం చర్చిస్తాయని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత సమ్మెను వాయిదా వేస్తున్నట్టు తెలిపింది. కాగా, సమ్మె ప్రభావం ప్రజలపై భారీగా పడకుండా కేంద్రం చొరవతో ఆదివారం కూడా బ్యాంకులు పనిచేయడం విశేషం.

అక్టోబర్ 2న యూపీఐ బంద్!

అక్టోబర్ 2న షాపుల్లో యూపీఐ చెల్లింపులు నిలిచిపోనున్నాయి. ఎందుకంటే 'ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్' (ఏఐఎంఆర్ఏ) అక్టోబర్ 2ను 'నో యూపీఐ డే'గా ప్రకటించింది. అంటే ఆ రోజున దేశవ్యాప్తంగా మొబైల్ ఫోన్ల రిటైల్ స్టోర్లలో యూపీఐ చెల్లింపులను అనుమతించరు. ఏఐఎంఆర్ఏకి ఇతర రిటైల్ వర్తక సంఘాలు కూడా కొన్ని మద్దతు ప్రకటించాయి. రూ.2,000కు మించిన మర్చంట్ యూపీఐ (వర్తకులకు చేసే) చెల్లింపులపై 0.4శాతం ఎండీఆర్‌ను(మర్చంట్ డిస్కౌంట్ రేటు) కేంద్రం ఇటీవలే ప్రకటించడం గమనార్హం. అక్టోబర్ 15 నుంచి ఇది అమల్లోకి రానుంది. దీనిని వ్యతిరేకిస్తూ ఏఐఎంఆర్ఏ ఈ నిరసనకు దిగింది. అక్టోబర్ 2న రిటైలర్లు తమ దుకాణాల్లోని యూపీఐ క్యూఆర్ కోడ్స్‌పై నల్లటి వస్త్రం కప్పి నిరసన తెలియజేయనున్నారు.

మేడిగడ్డకు పూర్తిస్థాయి
డయాఫ్రమ్ వాల్

పునాదుల రక్షణకు బ్యారేజీ పాడవునా..

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో దిగువన

కోతపడకుండా స్టిల్లింగ్ బేసిన్ల బలోపేతం

అవసరమైన చోట పునర్నిర్మాణం

ప్రస్తుతానికివి నిపుణుల ప్రతిపాదనలే..

రెండు, మూడు వారాల్లో తుది డిజైన్

వచ్చే ఖరీఫ్ నాటికి పునరుద్ధరణ: ఉత్తమ్



హుజూర్‌నగర్, సెప్టెంబరు 27: మీడియా టుడే

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ బ్యారేజీ పునాదులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించేందుకు డయాఫ్రమ్ వాల్ నిర్మించాల్సి రావచ్చని భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. మేడిగడ్డతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీల దిగువన ఉన్న స్టిల్లింగ్ బేసిన్లను బలోపేతం చేసి, మరింత పొడిగించాల్సిన అవసరం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారని తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో మీడియాతో మాట్లాడిన మంత్రి ఉత్తమ్.. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ, గోదావరి జలాల వినియోగంపై కీలక వివరాలు వెల్లడించారు. మేడిగడ్డ బ్యారేజీ పునాదుల కింద నుంచి నీటి లీకేజీని నియంత్రించి, పునాదులకు దీర్ఘకాలిక భద్రత కల్పించేందుకు బ్యారేజీ వెడల్పున డయాఫ్రమ్ వాల్ నిర్మించే ప్రతిపాదన పరిశీలనలో ఉందని తెలిపారు. ఇక మూడు బ్యారేజీల వద్ద వరద నీటి వేగాన్ని అదుపు చేసేందుకు, బ్యారేజీల దిగువన కోత ఏర్పడకుండా ఉండేందుకు.. ప్రస్తుతమున్న స్టిల్లింగ్ బేసిన్లను పొడిగించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఇవి సాంకేతిక పరిశీలనలో ఉన్న ప్రతిపాదనలు మాత్రమేనని స్పష్టం చేశారు. జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎ?సఏ) సూచించిన మట్టి, కాంక్రీట్, పునాదులకు సంబంధించిన పరీక్షలు దాదాపు పూర్తయ్యాయని.. పరీక్షల ఫలితాలను డిజైన్ సంస్థలు పరిశీలించి, ప్రతి బ్యారేజీ వద్ద చేపట్టాల్సిన నిర్మాణ పనులను ఖరారు చేస్తాయని ఉత్తమ్ తెలిపారు. రెండు, మూడు వారాల్లో తుది డిజైన్ సిద్ధమయ్యే అవకాశం ఉందన్నారు. నవంబర్‌లో లేదా ఆలస్యమైతే డిసెంబర్‌లో పునరుద్ధరణ పనులు ప్రారంభించి.. వచ్చే వానాకాలానికి(2027జూన్ నాటికి) పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

అత్యుత్తమ స్థాయిలో పునరుద్ధరణ..

కొత్త నిర్మాణాన్ని చేపట్టడం కంటే దెబ్బతిన్న బ్యారేజీలకు మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావడం సాంకేతికంగా క్లిష్టమైన ప్రక్రియ అని మంత్రి ఉత్తమ్ వివరించారు. రాష్ట్ర విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మూడు బ్యారేజీల పునరుద్ధరణకు ప్రభుత్వం సిద్ధమైందని, అవసరమైన చోట పునర్నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ విషయంలో తమకు ఎలాంటి రాజకీయ ఉద్దేశాలు లేవని స్పష్టం చేశారు. అత్యుత్తమ ఇంజనీరింగ్ పరిష్కారాలతో మూడు బ్యారేజీలను పూర్తిస్థాయి వినియోగంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని చెప్పారు.

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గినప్పటికీ 2025-26లో తెలంగాణ రికార్డు స్థాయిలో 340 టీఎంసీల గోదావరి జలాలను వినియోగించుకుందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఒకే సంవత్సరంలో ఈస్థాయిలో గోదావరి జలాలను వినియోగించుకోవడం ఇదే తొలిసారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఏ ఒక్క ఏడాది కూడా ఇంత భారీగా గోదావరి నీటిని వినియోగించ లేకపోయిందని విమర్శించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కను రైతుల అవసరాలను మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న నీటి సమస్యకు ఎల్‌నినో ఒక్కటే కారణం కాదని.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న లోపభూయిష్టమైన నిర్ణయాలతోనూ సమస్య నెలకొందని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టును నిర్మించి ఉంటే 165 టీఎంసీల ప్రాణహిత జలాలను వినియోగించునే అవకాశం ఉండేదని స్పష్టం చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టును పూర్తి చేయకుండా మేడిగడ్డకు మార్చారని.. అక్కడ నిర్మించిన బ్యారేజీల్లో తీవ్రమైన నిర్మాణ లోపాలు బయటపడ్డాయని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రజలు ఓట్లేసి సీఎంను చేస్తే..
సోనియా కుటుంబం కోసం ప్రాణాలిస్తారా?

రాహుల్‌గాంధీని చూస్తే జాలేస్తోంది: కిషన్‌రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబరు 27: మీడియా టుడే

రాష్ట్ర ప్రజలు ఓట్లేసి రేవంత్‌ను సీఎం చేస్తే, ఆయన మాత్రం సోనియా కుటుంబం కోసం ప్రాణాలర్పిస్తారా?.. అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రప్రజల కంటే సోనియా కుటుంబమే ఆయనకు ప్రాధాన్యంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ సహా హిమాచల్, కర్ణాటక రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీసి, అవినీతిలో కూరుకుపోయాయని ఆరోపించారు. ధైర్యముంటే, ఆయా రాష్ట్రాల్లో మళ్లీ పోటీ చేసి గెలవాలని రాహుల్‌గాంధీకి సవాల్ విసిరారు. ఆదివారం, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ వైఖరిని చూస్తుంటే జాలేస్తోందని ఎద్దేవా చేశారు. తాము ఓట్లను చోరీ చేయమని, ప్రజల మనసులను గెలుచుకుంటామని.. అందుకే జనం పదేపదే బీజేపీని ఆశీర్వదిస్తున్నారని చెప్పారు. ఓడిపోతే ప్రజాతీర్పును అవమానిస్తూ.. గెలిస్తే మాత్రం సమర్థతగా ప్రచారం చేసుకోవడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. యూపీ, బెంగాల్, బిహార్, ఏపీ వంటి రాష్ట్రాల్లో ఆ పార్టీ ఎందుకు అధికారంలోకి రాలేకపోతుందో ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు.ఎన్నికల కమిషన్ సభ్యుల మధ్య విభేదాలపై స్పందిస్తూ.. ప్రజాస్వామ్యంలో అంతర్గతంగా చర్చలు సహజమని అన్నారు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని కమిషన్ సభ్యులు స్పష్టత ఇచ్చాక విపక్షాలు రాద్ధాంతం చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్‌తో పాటు నల్లగొండ- ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేయడమే కాకుండా.. విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

ఫ్యూచర్ సిటీ లేదు..
గాడిద గుడ్డూ లేదు..

నల్లమల పులిబిడ్డ పోరుగు రాష్ట్ర సీఎంకు దాసోహం: కేటీఆర్

శంషాబాద్, సెప్టెంబరు 27: మీడియా టుడే

"సీఎం రేవంత్ రెడ్డి మాటిమాటికీ ఫ్యూచర్ సిటీ అంటాడు.. కానీ హైదరాబాద్‌లో దోమలకు మందు కొట్టేటోడే లేడు. ఇక ఫ్యూచర్ సిటీలో ఏం చేస్తాడు. ఫస్ట్ హైదరాబాద్‌ను పట్టించుకోండి. ఫ్యూచర్ సిటీ లేదు.. గాడిద గుడ్డూ లేదు.. అదో హైదరాబాద్ ఫార్మాసిటీ" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం మణికొండ, శంషాబాద్ మండలాల ముఖ్య నాయకులు బీఆర్ఎ?సలో చేరారు. ముఖ్య అతిథిగా హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పని కూడా అయిపోయిందని, ఘంసిమియాగూడ, కొత్వాల్‌గూడ భూములు రక్షించుకోవడం కోసమే కాంగట?ప్రలో చేరాడని ఆరోపించారు. రేపు తమ ప్రభుత్వం వచ్చాక విడిచిపెట్టబోమని ఆయనను హెచ్చరించారు. కాగా, సీఎంగా తొలిసారి సిరిసిల్లకు వస్తున్న రేవంత్ రెడ్డికి కేటీఆర్ స్వాగతం పలుకుతూ పలు ప్రశ్నలతో బహిరంగ లేఖ రాశారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ నాయకులు 8వేల ఎకరాల ప్రభుత్వ భూమిని దోచుకున్నారని,




అందులో 2,400 ఎకరాలను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుందని అసెంబ్లీలో పేర్కొన్న సీఎం..ఆ భూముల వివరాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ నాగర్‌కర్నూల్ జిల్లాలోనూ పర్యటించారు. దేశిటిక్కాలలో ఎండిన పంటలను పరిశీలించారు. నల్లమల పులి బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డి కృష్ణా జలాల అంశంలో పోరుగు రాష్ట్ర సీఎంకు దాసోహమయ్యారని ఆరోపించారు. శ్రీశైలం ప్రాజెక్టులో సమృద్ధిగా నీళ్లున్నా వినియోగించుకోలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి సర్కార్ ఉందని ధ్వజమెత్తారు.

మన్మోహన్ పేరుతో
యూనివర్సిటీ పెట్టాం

మన్మోహన్‌సింగ్ ఎర్త్‌సైన్స్ వర్సిటీని చూడండి

ఎక్స్‌లో రాజ్‌దీప్ సర్దేశాయి ట్వీట్‌కు సీఎం రేవంత్ రీ ట్వీట్



హైదరాబాద్, సెప్టెంబరు 27 మీడియా టుడే

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణపై ప్రముఖ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయి, సీఎం రేవంత్‌రెడ్డి మధ్యన ఎక్స్‌లో ట్వీట్-రీట్వీట్‌లు సాగాయి. శనివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మన్మోహన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఆ విషయాన్ని రాజ్‌దీప్ సర్దేశాయి ఎక్స్‌లో పేర్కొంటూ.. మన్మోహన్ జయంతి సందర్భంగా ఆయన్ను గుర్తించడం సంతోషమేనని, అయినప్పటికీ ఆయన పేరుతో యూనివర్సిటీ లేదా కళాశాల ప్రారంభిస్తే బాగుండేదని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. సీఎం రేవంత్ ఎక్స్ ఖాతాకు ట్యాగ్ చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. తాము ఇప్పటికే రాష్ట్రంలో 2025 డిసెంబరు 2న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో ప్రారంభించామని తెలిపారు. ఎర్త్ సైన్స్, మైనింగ్, పర్యావరణ రంగంలో విద్యార్థులకు యూజీ, పీజీ కోర్సులు అందించే దేశంలోనే తొలి యూనివర్సిటీ ఇదేనని పేర్కొన్నారు. మీరు ఈ సారి తెలంగాణకు వచ్చినప్పుడు ఈ యూనివర్సిటీని సందర్శించాలని ఆహ్వానిస్తూ.. రాజ్‌దీప్ ట్వీట్‌కు సీఎం రేవంత్ రీ ట్వీట్ చేశారు.

అక్టోబరు 2న ఆందోళనకు
అనుమతివ్వకపోతే జైల్‌భరో ఆందోళన్: సీజేపీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27: చీఫ్ ఎలక్షన్ కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ ముంబయిలో అక్టోబరు 2న తల పెట్టిన ఆందోళనకు ముంబయి పోలీసులు అనుమతి నిరాకరించారని కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ఆదివారం పేర్కొంది. ఈ ఆందోళనకు తమను అనుమతించని పక్షంలో అదే రోజు ముంబయిలో జైల్‌భరో ఆందోళన చేపడతామని సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీపేక్ స్పష్టం చేశారు. సీఈసీ రాజీనామా కోరుతూ తాము ఇచ్చిన 24 గంటల అల్టిమేటమ్ శనివారంతో ముగియడంతో అక్టోబరు 2 నుంచి దేశ వ్యాప్త ఆందోళన చేపట్టనున్నట్లు సీజేపీ ప్రకటించింది.

'మునుగోడు' కోసమే
సీఎంను కలిశా

మంత్రి పదవి కోసం కాదు: రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబరు 27:

మునుగోడు నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసమే తాను సీఎం రేవంత్‌రెడ్డిని కలిశానని, అంతేతప్ప మంత్రి పదవి కోసం కాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టంచేశారు. యాదాద్రి జిల్లా సంస్థాన్‌నారాయణపురంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. మునుగోడు ప్రాంతం కొన్నేళ్లుగా సాగునీటికి నోచుకోక ఎడారిగా మారిందని, గత ప్రభుత్వం శివన్నగూడెం రిజర్వాయర్ నిర్మిస్తామని చెప్పి శంకుస్థాపన చేసి పదిలేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాంతానికి డిండి ప్రాజెక్టు ద్వారా నీరు వచ్చేలా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశానన్నారు. అందులో భాగంగానే ఇటీవల నకిరేకల్‌లో జరిగిన సీఎం బహిరంగ సభకు వెళ్లానని చెప్పారు. అభివృద్ధి కోసం సీఎంను



కలిసినా.. మంత్రి పదవి కోసమేనని కొందరు బద్నాం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తనకు మునుగోడు ప్రాంత అభివృద్ధే ధ్యేయమని, ఇక్కడి సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే మరోసారి సీఎంను కలుస్తానని రాజ్‌గోపాల్‌రెడ్డి వెల్లడించారు.

భారత్‌పై కన్నేస్తే మీ భరతం పడతాం!

- ఉగ్రవాదులకు ప్రధాని మోదీ హెచ్చరిక

- డ్రగ్స్‌పై పోరులో భాగస్వాములవ్వండి - 'మన్ కీ బాత్'లో యువతకు ప్రధాని పిలుపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27: మీడియా టుడే

ఉగ్రవాదం విషయంలో భారత్ 'జీరో టాలరెన్స్' విధానం అమలు చేస్తోందని... దాని ఫలితాలు అందరూ చూస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. మన దేశం వంక కన్నెత్తి చూసే ఉగ్రవాదుల భరతం పడతామని హెచ్చరించారు. ఉగ్రవాద దాడులకు ప్రతీకారంగా దశాబ్దం కింద పాకిస్థాన్‌పై చేసిన బాలాకోట్ సర్జికల్ దాడులు, గత ఏడాది చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ఈ దిశగా చేపట్టినవేనని స్పష్టంచేశారు. ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమైన 'మన్ కీ బాత్' 138వ సంచికలో ఆయన ప్రసంగించారు. దేశ భద్రతే ప్రథమ లక్ష్యమని, ఉగ్రవాదంపై రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. భారత్ సాధించిన చరిత్రాత్మక ఘనతల్లో ఒకటైన బాలాకోట్ సర్జికల్ స్ట్రయిక్స్ జరిగి సోమవారానికి పదేళ్లు పూర్తవుతున్నాయని గుర్తుచేశారు. కాగా, యువత డ్రగ్స్ బారిన పడుతుండడంపై ప్రధాని ఆందోళన వ్యక్తంచేశారు. డ్రగ్స్‌పై పోరాటంలో పాల్గొనాలని పిలుపిచ్చారు. కేంద్రం ప్రారంభించిన 'నషా ముక్త్ యువ అభియాన్'లో కోట్ల మంది పాల్గొంటున్నారని.. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిన చేస్తున్నారని చెప్పారు. తమదైన భాషలో సందేశమిస్తున్నారని తెలిపారు. ఈ పోరులో సృజనాత్మక ఉపయోగించి పాలుపంచుకోవాలని మరోసారి కోరుతున్నానని చెప్పారు. ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జనాభా లెక్కల సేకరణలో పాల్గొనడం జాతీయ కర్తవ్యమని మోదీ



అన్నారు. దేశ భవిష్యత్‌కోసం రూపొందించే ప్రణాళికల కోసం జనాభాకు సంబంధించిన కచ్చితమైనా డేటా అవసరమని.. ప్రజలు ఆన్‌లైన్‌లో తమ వివరాలు స్వయంగా నమోదు చేయాలని పిలుపిచ్చారు.

ప్రపంచ రేబీస్ దినోత్సవం

కుక్క కాటును నిర్లక్ష్యం చేయవద్దు వెంటనే యాంటీ రేబీస్ టీకా వేయించుకోవాలి

- అనురాధ రావు బాలల హక్కుల సంఘం



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 27:

2007 వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28న ప్రపంచం అంతట ప్రపంచ రేబీస్ దినోత్సవం జరుపుకుంటారు.రేబీస్ వ్యాధి నివారణ టీకాను కనుగొన్న శాస్త్ర వేత్త లూయిస్ పాశ్చర్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి సశేశ్రీశ్రీ శావజూ 28న ప్రపంచ రేబీస్ దినోత్సవం జరుకుంటున్నాం రేబీస్ వ్యాధి ఎంత ప్రమాదకరమైనదో, ఎలా నివారించ వచ్చో ,టీకాల ప్రాధాన్యత గురించి ప్రజల్లో అనగాహన పెంపొందిచడం లక్ష్యం. 2026 సం॥ థీం "స్ట్రాంగర్ టుగెదర్" 2030 నాటికి కుక్కల కాటు వల్ల వచ్చె రేబోస్ వల్ల మనుషులు చనిపోకుండా పూర్తిగా నివారించడం లక్ష్యం –్గవతీశీ ఎఎ 2030భారత దేశంలో ఏటా సుమారు 37 లక్షల నుండి 47 లక్షల వరకు కుక్క కాటు కేసులు నమోదు అవుతున్నాయి. పశుధన్ ప్రహరి నివేదికల ప్రకారం2025–2026 సంవత్సరాల్లో 40.44 లక్షల కేసులు 2025 లో నమోదు. 2026 మొదటి ఆరు నెలల్లో 30.4 కేసులు నమోదు.తెలంగాణలో చూస్తే ప్రతిరోజు 300 కేసులు నమోదు, సంవత్సరానికి సుమారు 1.22 లక్షల కేసులు నమోదు. ఽశ్వవ శ్రీఅఎఓ ప్రతికలో ప్రచురితం అయిన 5700 పైగా మానవ రేబీస్ మరణాలు అని నిర్ధారణ.తెలంగాణలో13 నుండి 20 వరకు అధికారిక మరణాలు నమోదుమరణాలకు ప్రధాన కారణాలు –కుక్క కరిచిన వెంటనే చాలా వరకు చిన్న గాయం అని నిరక్ష్యం చేయడం, నాటు వైద్యం చేయించుకోవడం. వ్యాక్సిన్ వేయించుకోక పోవడం,యాంటి రేబీస్ వ్యాక్సిన్ పూర్తి డోసులను తీసుకోకపోవడం. 0, 3, 7, 14 ఉ 28వ రోజు తీసుకొవాలి. టికాకు చిన్న పిల్లలకు తొడ భాగంలో ఇవ్వాలి. నడుము మీద, సీటు భాగంలో ఇవ్వకూడదు.గాయం తీవ్రంగా ఉండి, రక్తం వస్తే టీకాతో పాటు, రేబీస్ ఇమ్యునోగ్లోబులిన్ ఇంజక్షన్ గాయం చుట్టు ఇస్తారు.కుక్క కరిచిన వెంటనే మంచినీటితో శుభ్ర పరిచి, హాస్పిటల్ తీసుకెళ్లి వైద్యం చేయించాలి, ఆలస్యం చేయకూడదు. రేబీస్ గురించి భయం కాదు, అవగాహన అవసరం.చిన్న నిరక్ష్యం ప్రమాదం కావచ్చు.ఈ విషయం తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి,అవగాహనతో మెలగాలి.కుక్కల దగ్గరకు వెళ్లి ఆటలు ఆడకూడదు అని చెప్పాలి. పెంపుడు కుక్క కరిచినా,గీరిన ,నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్లను సంప్రదించాలి. పిల్లలను కాపాడడం మనందరి బాధ్యత.

కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు ఘనంగా

మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

బాలాపూర్ , సెప్టెంబర్ 27:

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన తెలంగాణ వాది, స్వాతంత్ర్య సమరయోధుడు, నిబద్ధత కలిగిన రాజకీయవేత్త ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు ఆదివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటాన్ని, ప్రజాసేవలో ఆయన చూపిన నిబద్ధతను నాయకులు స్మరించుకున్నారు. భవిష్యత్ తరాలకు ఆయన ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు, మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారిగళ్ళ లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, మాజీ ఉప సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రోల రాములు ముదిరాజ్ పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మాజీ కోఆర్డినేటర్ ఏపూరి నరసింహ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకులు వత్తుల నారాయణ, మహేశ్వరం గ్రామం 14వ వార్డు ఇన్‌చార్జ్ పొట్లగారి చందు, యువ నాయకులు ముచ్చింతల శీను, పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, గంగారం గ్రామ శాఖ అధ్యక్షులు రవి నాయక్, పద్మశాలి సంఘం నాయకులు పులిపాటి శ్రీనివాస్, కౌకుంట్ల శ్రీనివాస్, మునగపాటి ప్రవీణ్, ఏలే రమేష్,



పెద్దమ్మ పెంటయ్య, పెద్దమ్మ శ్రీకాంత్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో నర్సంపేట విద్యార్థుల సత్తా

షేక్ జానీ మాస్టర్ శిష్యుల అద్భుత ప్రతిభ



నర్సంపేట, సెప్టెంబర్ 27 మీడియాటుడే న్యూస్

హనుమకొండ జిల్లా కాజీపేటలోని ఏ జి ఆర్ ఏ సి గార్డెన్స్‌లో షాడో షోటోకాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026లో నర్సంపేట విద్యార్థులు ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. చీఫ్ ఆర్గనైజర్ జి. నర్మద నేతృత్వంలో జరిగిన ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 3,000 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.నర్సంపేటలోని +ాఖణ అంగడి గ్రౌండ్ కరాటే అకాడమీ, కరాటే మాస్టర్ షేక్ జానీ శిష్యులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. బాలికల విభాగంలో షేక్ అప్స తవ్వకల్ బ్రాంజ్, వై. అనుశ్రీ, ఎస్. దయాన్షి, జి. వేదాన్షి సిల్వర్ పతకాలు సాధించారు. బాలుర విభాగంలో ఈ. సిద్ధు ముదిరాజ్ గోల్డ్, కె. నిహాంత్ పటేల్, ఎం. సంజు సిల్వర్, ఎం. చాణిక్య బ్రాంజ్ పతకాలు కైవసం చేసుకున్నారు.విజేతలకు శిక్షణ అందించిన కరాటే మాస్టర్ షేక్ జానీని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన మాస్టర్లు అభినందించారు. అలాగే మదర్స్ ల్యాండ్ హైస్కూల్ చైర్మన్ పి. రమేష్, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ కె. అమర్నాథ్, మాంటిస్సోరి హైస్కూల్ ప్రిన్సిపాల్ రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ రాజు తదితరులు విద్యార్థులను, మాస్టర్ షేక్ జానీని ప్రత్యేకంగా అభినందించారు.

పట్టభద్రులు ఓటు వేసి గెలిపించాలి

ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు

సూర్యాపేట, సెప్టెంబర్ 27 (మీడియా టుడే):


ఉమ్మడి ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను పట్టభద్రులు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ గడల శ్రీనివాసరావు కోరారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎం.జెడ్. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు తెలంగాణలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు జనసేన పార్టీని బలోపేతం చేయడంతో పాటు అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా పనిచేస్తానన్నారు. నిరుద్యోగ యువత సమస్యలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు అందకపోవడం, పీఆర్సీ బకాయిల చెల్లింపులో జాప్యం వంటి సమస్యలను ప్రస్తావించారు. రాజకీయ పార్టీలు స్వార్థ ప్రయోజనాలకు కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తనను శాసనమండలికి పంపితే పట్టభద్రులు, ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలను మండలిలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో మిరియాల రామకృష్ణ, సాయి శిరీష, ఎడమ రాజేష్, సరికొప్పుల విజయలక్ష్మి, నాగేశ్వరరావు, రామగిరి శివసాయి, అరవింద్ కుమార్, పసుపులేటి రామారావు, సాయినాయుడు, ఏవీ రావు, అజయ్‌తో పాటు నాలుగు నియోజకవర్గాలకు చెందిన



జనసేన నాయకులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పోరాటం నిజం నిరంకుశ కొండ లక్ష్మణ్ బాపూజీ 111జయంతి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి /మీడియా టుడే సెప్టెంబర్ 27

స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల ఉద్యమ నేతగా చిరస్మరణీయులని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆదివారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీలో ఘనంగా నిర్వహించారు. తొలుత మంజూరునగర్‌లోని బాపూజీ విగ్రహానికి ఎమ్మెల్యే, ప్రజాప్రతిధులు, అధికారులు, బీసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపూజీ నిజాయితీ, నిస్వార్థతకు ప్రతీకగా నిలిచారని స్పష్టం చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజలకు విశేష సేవలందించారని తెలిపారు. రాష్ట్ర సాధనకోసం మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమించడం ఆయన నిబద్ధతకు నిదర్శనమన్నారు. తెలంగాణ కోసం ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన మహనీయుడని పేర్కొన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు, సిద్ధాంతాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో బాపూజీ సేవలు, త్యాగాలు తరతరాలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ఇ. ఇందిర, ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, కురుమిళ్ళ శ్రీనివాస్ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్, ఎలగొండ రాజేంద్ర ప్రసాద్, సత్యనారాయణ, గూట్ల ుతి.కృష్ణమోహన్, అడ్డగట్ల శ్రీధర్, భాగవతం భిక్షపతి, కూచన కిషన్ ప్రసాద్, గౌనె భాస్కర్, శేఖర్, పాశికంటి శ్రీనివాస్, షేరు కుమారస్వామి, గుండా వీరస్వామి, సుజాత, ప్రభాకర్, శ్రీధర్‌తో పాటు వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇ.ఇందిర కృతజ్ఞతలు తెలిపారు.

రాజిరెడ్డి కుటుంబానికి లారీ అసోసియేషన్ సభ్యులు 1.44.000/- అందజేత

లారీ ఓనర్ కుటుంబానికి అసోషియేషన్ సభ్యుల భారీ సహాయం

కుటుంబ సభ్యులకు రూ లక్ష నలభై నాలుగు వేయిల రూపాయల నగదు అందచేత

భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 27

గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన లారీ ఓనర్ నల్ల రాజిరెడ్డి సెప్టెంబర్ 17 న మరణించగా నేడు దశదిన ఖర్మ కార్యక్రమం లో పాల్గొన్న గణపురం మండల లారీ ఓనర్స్ నల్ల రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటామని హామీ ఇచ్చారు అనంతరం లారీ ఓనర్స్ అందరూ మానవత దృక్పథంతో గణపురం మండల లారీ ఓనర్స్ అసోషియేషన్ అధ్యక్షులు గండ్రత్ సురేందర్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 1,44,000/- అందచేశారు కార్యక్రమంలో మండల లారీ ఓనర్స్ అందరూ పాల్గొన్నారు



కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా

కోదాడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు

కోదాడ, సెప్టెంబర్ 27 (మీడియా టుడే):



నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను కోదాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం, ప్రజా ఉద్యమాలకు ఆయన అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యబాబు, కుక్కడబ్బు బాబు, సంపేట ఉపేందర్, షేక్ కరీముల్లా, బత్తుల ఉపేందర్, చలిగంటి వెంకట్, కందుల శ్రీకాంత్, మణికంఠ కుమార్, సంగిశెట్టి గోపాల్, గొర్రె రాజేష్, జానీ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులే పాఠశాలకు ఆస్తి

జిల్లా ఎస్పీ నరసింహ, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి.

సూర్యాపేట, సెప్టెంబర్ 27 (మీడియా టుడే):



పూర్వ విద్యార్థులే పాఠశాలకు నిజమైన ఆస్తి అని జిల్లా ఎస్పీ నరసింహ, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జడ్పీఎంహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గుంటకండ్లదామోదర్‌రెడ్డి అధ్యక్షతన 8వ వార్షికోత్సవ సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు, సమాజానికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారు. తాము చదువుకున్న పాఠశాలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని సూచించారు.విద్యార్థుల్లోని ప్రతిభను చిన్ననాటి నుంచే గుర్తించి ప్రోత్సహించడంతో పాటు విద్యతోపాటు క్రమశిక్షణ, మంచి విలువలను అలవర్చుకోవాలన్నారు. పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ద్వారా పాత జ్ఞాపకాలను నెమరువేసుకోవడంతో పాటు పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన పూర్వ విద్యార్థులను ప్రతిభా పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి తాటి చంద్రశేఖర్, కన్వీనర్ డాక్టర్ వేణుధర్, విద్యాసాగర్, డాక్టర్ పటేల్ నరసింహారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, చిలువేరు రఘురాం, రాఘవాచారి, మహేందర్‌రెడ్డి, ముత్తంగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవ శుభాకాంక్షలు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 27:



ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు, దేశ విదేశాల నుంచి మన రాష్ట్రాన్ని సందర్శిస్తున్న పర్యాటకులకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు .“తెలంగాణకు ఉన్న అపారమైన సహజ, సాంస్కృతిక, చారిత్రక, ఆధ్యాత్మిక సంపదను ప్రపంచ పర్యాటక పటంలో మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నది ప్రజాప్రభుత్వ సంకల్పం. చారిత్రక కట్టడాలు, దేవాలయాలు, కోటలు, జలపాతాలు, అటవీ ప్రాంతాలు, వన్యప్రాణి అభయారణ్యాలు, చెరువులు, జానపద కళలు, పండుగలు తెలంగాణ ప్రత్యేకతను చాటుతున్నాయి. రామప్ప, వరంగల్, యాదాద్రి, భద్రాద్రి, అలంపూర్, మేడారం, హైదరాబాద్‌లోని చారిత్రక కట్టడాలు వంటి అనేక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసి దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.తెలంగాణ టూరిజం పాలసీ 2025–30 ద్వారా పర్యాటక రంగంలో పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తూ, కొత్త పర్యాటక ప్రాజెక్టులు, అడ్వెంచర్ టూరిజం, క్యారవాన్ పార్కులు, వే–సైడ్ అమినిటీస్, ఎకో టూరిజం తదితర రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నాం. ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, మెడికల్ టూరిజంతో పాటు వారసత్వ పర్యాటకానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం.పర్యాటకులకు మెరుగైన వసతులు, సౌకర్యవంతమైన ప్రయాణం, నాణ్యమైన సేవలు అందించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించి తెలంగాణను దేశంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది.తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధిలో స్థానిక ప్రజలు, పర్యాటక రంగ సంస్థలు, హోటళ్లు, ట్రావెల్ ఏజెన్సీలు, కళాకారులు, హస్తకళాకారులు, యువత భాగస్వామ్యం ఎంతో కీలకం. మన వారసత్వాన్ని కాపాడుకుంటూ, ప్రకృతిని పరిరక్షిస్తూ, స్థానిక సంస్కృతికి గౌరవం ఇస్తూ స్థిరమైన పర్యాటక అభివృద్ధిని సాధిద్దాం.తెలంగాణకు వచ్చే ప్రతి పర్యాటకుడికి ఆత్మీయ స్వాగతం పలుకుతూ, మన రాష్ట్ర ప్రత్యేకతలను ప్రపంచానికి చాటుదాం. తెలంగాణను ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దే ప్రయాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతున్నాను” అని ముఖ్యమంత్రి గారు ఒక సందేశంలో పేర్కొన్నారు.

లో ప్రెషర్‌కు చెక్

త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం!

ఎత్తు ప్రాంతాల కాలనీలకు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

అధికారులతో చర్యలు చేపట్టాలని - ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ఆదేశం

మీడియా టుడే.కుత్బుల్లాపూర్: ప్రతినిధి సెప్టెంబర్ 27

త్రాగునీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ తెలిపారు. 131–కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేజ్–2తో పాటు పలు కాలనీలకు చెందిన ప్రజలు చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను కలిసి త్రాగునీటి సమస్యలను వివరించారు.కాలనీల్లో ముఖ్యంగా లో ప్రెషర్‌తో నీరు సరిగా అందకపోవడం, ఎత్తు ప్రాంతాల్లో నివసించే ప్రజలకు తగిన స్థాయిలో నీటి సరఫరా లేకపోవడం వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే.. త్రాగునీటి సరఫరాలో నెలకొన్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.లో ప్రెషర్ సమస్యను అధిగమించడంతో పాటు ఎత్తు ప్రాంతాల్లోని కాలనీలకు కూడా సక్రమంగా త్రాగునీరు అందేలా అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు నిరంతరాయంగా, సమర్థవంతంగా త్రాగునీరు అందేలా చర్యలు చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, స్థానికంగా ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వేగంగా పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ఆయా కాలనీల వాసులు, అపార్ట్‌మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.



దోరకుంటలో ఉల్లాస్ వయోజన విద్య పరీక్షలు

చదువు రాని మహిళలకు అక్షర జ్ఞానం అందించడమే లక్ష్యం

కోదాడ ,సెప్టెంబర్ 27
(మీడియా టుడే):



దోరకుంట గ్రామంలోని పాఠశాలలో ఉల్లాస్ వయోజన విద్య కార్యక్రమంలో భాగంగా చదువు రాని మహిళలను గుర్తించి వారికి అక్షరాస్యత నేర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉల్లాస్ పరీక్ష నిర్వహించారు.ఈ పరీక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయి అధికారులు సందర్శించి పరిశీలించారు. స్టేట్ అబ్జర్వర్ బి.ఎన్. లక్ష్మజీ, ఉల్లాస్ డిడీ జిల్లా అధికారి సీహెచ్. అనిల్ కుమార్ పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అలాగే ఏపీఎం శోభారాణి, సీసీ బి. చిన్న తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పాలకి సురేష్ మాట్లాడుతూ చదువు రాని మహిళలకు అక్షర జ్ఞానం అందించేందుకు ఉల్లాస్ వయోజన విద్య కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మహిళలు ఆసక్తిగా పాల్గొని అక్షరాస్యత సాధించాలని కోరారు.కార్యక్రమంలో వీఓఏలు ఎం.డి. షాకిరా, కె. నిలావతి, ఫాతిమా, ఉపసర్పంచ్ పత్తిపాక రమాదేవి వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, షఫీ, షేక్ ఆరిఫ్తో పాటు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న యువకుడికి తీవ్ర గాయాలు

108 సిబ్బంది అత్యవసర చికిత్స.. ఎంజీఎంకు తరలింపు

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 27
(మీడియా టుడే న్యూస్)



వరంగల్ అర్బన్ బ్రిడ్జి సమీపంలో ఆదివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారి పక్కన ఆగి ఉన్న లారీని ద్విచక్రవాహనం ఢీకొనడంతో తురుక చందు (30) తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో అతడి తలకు తీవ్ర గాయం కావడంతో రక్తస్రావం జరిగినట్లు సమాచారం.సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈఎంటీ కరుణాకర్, పైలట్ సాంబయ్య వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. చందుకు అత్యవసర ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు

శాఖ గ్రంథాలయ అధ్యక్షులు ఆదిమూలం సోమేశ్ మేరు ఆధ్వర్యంలో



మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 27

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని శాఖ గ్రంథాలయ ఆవరణలో గ్రంథాలయ అధ్యక్షులు సోమేశ్ మేరు ఆదివారం రోజు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. అదే విధంగా నిజాం వ్యతిరేక పోరాటం పాల్గొన్నారు. 1969, 2001 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ 1969 లో తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన త్యాగశీలి కొండ లక్ష్మణ్ బాపూజీ అని ఆయన అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ "పదవీ కన్నా ప్రజా సేవే గొప్పదని" నిరూపించిన మహా వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరును తెలంగాణ స్టేట్ ఆర్టికల్చర్ యూనివర్సిటీగా అదేవిధంగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ యూనివర్సిటీలకు ఆయన పేరు పెట్టడం జరిగింది. కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు కొనియాడుతూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బత్తిని అరుణ్, పిట్టల ఆంజనేయులు, మౌనిక పాఠకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 27 (మీడియా టుడే):



తెలంగాణ ఉద్యమ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మిర్యాలగూడ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను స్మరించుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఆయన ఆశయాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

బాపూజీ బాటలో జనచైతన్యం

కొంపల్లిలో ఘనంగా 111వ.ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

త్యాగం, పోరాట స్ఫూర్తికి ప్రతీక బాపూజీ.. ఘన నివాళులర్పించిన

కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

మీడియా టుడే.కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 27

కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను కొంపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజా సేవలు, సామాజిక చైతన్యం, తెలంగాణ కోసం చేసిన పోరాటాన్ని పలువురు నాయకులు స్మరించుకున్నారు. అనంతరం నిర్వహించిన నృత్య కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు అందజేశారు. అలాగే పద్మశాలి సంఘం సభ్యులు, పలువురు ప్రముఖులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రెటరీ గోపాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఆది రెడ్డి మోహన్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ వర్మ, పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి ప్రవీణ్, సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్థుల సభ"ను విజయవంతం చేయాలి

రోస్టర్ సవరణ సాధన కోసం అక్టోబర్ 4వతేదీన ఉస్మానియాయూనివర్సిటీ వేదికగా తలపెట్టిన



మీడియా టుడే న్యూస్
సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ సెప్టెంబర్ 27

హుజురాబాద్,నియోజకవర్గం లోని అంబేద్కర్ చౌరస్తా ?మాల సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరిస్తూ, రోస్టర్ సవరణ సాధన కోసం అక్టోబర్ 4వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా తలపెట్టిన "మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్థుల సభ"ను విజయవంతం చేయాలని కోరుతూ చేపట్టిన ప్రచార యాత్ర ఉత్సాహంగా కొనసాగుతోంది.?ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో ప్రారంభమైన ఈ ప్రయాణం రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు విస్తరిస్తూ, మాల ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు మరియు ఉద్యోగస్థులను కలుస్తూ ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా ఈరోజు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో మాల స్టూడెంట్స్ జేఏసీ మరియు మాల సంఘాల ఆధ్వర్యంలో సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఘనంగా విడుదల చేయడం జరిగింది.?ఈ కార్యక్రమానికి మాల స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు మరియు మాల సంఘాల నాయకులు సొల్లు బాబు నాయకత్వం వహించారు.?ఈ సందర్భంగా మాదాసు రాహుల్ రావు మాట్లాడుతూ.. మాల సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయాలపై ప్రతి ఒక్కరూ గళం విప్పాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. రోస్టర్ సవరణ సాధనే లక్ష్యంగా అక్టోబర్ 4న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న ఈ మహాసభను చారిత్రాత్మక విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గం నుండి విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ ఉద్యగాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.?ఈ కార్యక్రమంలో పలువురు మాల సంఘాల నాయకులు, విద్యార్థి ప్రతినిధులు బాల మహానాడు రాష్ట్ర నాయకులు పాక సతీష్ మరియు మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పసుల స్వామి హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ సొల్లు సునీత మరియు హుజూరాబాద్ మాల సంఘం మహిళా నాయకురాలు వేముల పుష్పలత పోతుల సంజీవ్ యాదగిరి బెల్లి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ హాఫ్ మారథాన్ పూర్తి చేసిన గొల్లగూడెం ఉప సర్పంచ్ దుస్స కుమార్

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్
సెప్టెంబర్ 27

సైదాపూర్ మండల కేంద్రంలోనిగొల్లగూడెం ఉప సర్పంచ్ దుస్స కుమార్ 2 గంటల 20 నిమిషాల్లో పూర్తి చేశారు.మారథాన్‌ను విజయవంతంగాపూర్తికరీంనగర్ సైక్లింగ్ అండ్ రన్నర్స్ అసోసియేషన్ కరీంనగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్ రన్‌ను గొల్లగూడెం ఉప సర్పంచ్ దుస్స కుమార్ 2 గంటల 20 నిమిషాల్లో పూర్తి చేశారు. మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా సిద్దిపేట కమిషనరేట్ CCS ACP గద్దం సదన్ కుమార్ చేతుల మీదుగా దుస్స కుమార్ ఫినిషేర్ మెడల్ అందుకున్నారు.దుస్స కుమార్ ఫిట్ ఇండియా ఫౌండేషన్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఫిట్‌నెస్‌పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు ప్రతిరోజూ వ్యాయామం, రన్నింగ్ వంటి శారీరక కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని ఆయన



సూచించారు. ఈ హాఫ్ మారథాన్‌లో వివిధ విభాగాల్లో దాదాపు 1500 మంది రన్నర్లు, క్రీడా కారులు పాల్గొన్నారు. ఆరోగ్యక రమైన సమాజ నిర్మాణానికి ఇటువంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.

కొంపల్లిలో గణనాథుడికి కోలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

మీడియా టుడే కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 27



నియోజకవర్గ ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని గణనాథుడిని వేడుకున్న కాంగ్రెస్ ఇంచార్జ్ కొంపల్లి డివిజన్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కోలన్ హన్మంత్ రెడ్డి దర్శించుకుని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని గణనాథుడిని ప్రార్థించారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి భక్తులతో కలిసి గణనాథుడి ఆశీస్సులు తీసుకున్నారు. ప్రజలకు శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రెటరీ గోపాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఆది రెడ్డి మోహన్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోయిని వెంకటేష్, శ్రీధర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి ఉత్సవాల భూమి పూజలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ, సెప్టెంబర్ 27 (మీడియా టుడే)

: హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ నందు నిర్వహించనున్న విజయదశమి ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఉత్సవాల ప్రారంభానికి సూచికగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి విజయదశమి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఉత్సవాల నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

22-ఏ జాబితా నుంచి అర్హత భూముల తొలగింపునకు ప్రభుత్వ చర్యలు

మాజీ.ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.

మీడియా టుడే కుత్బుల్లాపూర్
ప్రతినిధి సెప్టెంబర్ 27





ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూములు, ప్లాట్ల సమస్యకు పరిష్కారం కుత్బుల్లాపూర్: 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న చట్టబద్ధమైన అనుమతులు కలిగిన భూములు, ప్లాట్లను నిబంధనల ప్రకారం తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు.గాజులరామారం సర్కిల్ పరిధిలోని మహాదేవపురం ప్రాంతంలో మల్లారెడ్డి నగర్‌లోని సర్వే నంబర్లు 329/3, 329/8, చెన్నకేశవ్ నగర్ 329/2, మహాదేవపురం 329/4 నుంచి 329/10 వరకు ఉన్న అర్హత కలిగిన భూములు, ప్లాట్లను 22-ఏ జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ తదితర సంస్థల నుంచి చట్టబద్ధమైన అనుమతులు పొందిన భూములు, ప్లాట్లను రెవెన్యూ అధికారులు పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయితే ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న భూమి, ప్లాట్ యజమానులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు.

తొలగించిందే తామంటూ చెప్పడం సిగ్గుచేటు

మహాదేవపురంలో నిన్న స్థానిక బీఆర్ఎస్ శాసనసభ్యులు 22-ఏ జాబితా నుంచి భూములను తామే ప్రజల పక్షాన పోరాడి తొలగించామని చెప్పడం సిగ్గుచేటని కూన శ్రీశైలం గౌడ్ విమర్శించారు. నిషేధిత జాబితాలో భూములు చేర్చిన వారే ఇప్పుడు సన్మానాలు చేసుకోవడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు.

శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు

22-ఏ జాబితా నుంచి అర్హత కలిగిన భూములు, ప్లాట్ల తొలగింపునకు కృషి చేస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుకు కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భూభారతి రీ-సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

రైతులు, భూ యజమానులు తమ భూ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, సెప్టెంబర్ 27, మీడియా టుడే:

రైతులు, భూ యజమానులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రీ-సర్వే ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఖానాపూర్ మండలం రంగంపేట, నర్సంపేట మండలం రామవరం గ్రామాల్లో భూభారతి రీ-సర్వేలో భాగంగా నిర్వహించిన గ్రామ సభల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూభారతి కార్యక్రమం ద్వారా రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సుమారు 100 సంవత్సరాల తర్వాత చేపడుతున్న రీ-సర్వేలో భూముల హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలను పకడ్బందీగా నమోదు చేయనున్నట్లు తెలిపారు.రీ-సర్వే ప్రక్రియలో భాగంగా భూ యజమానులు, రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు. భూ వివరాల్లో ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలకు రీ-సర్వే ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించి, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.భూముల హద్దులు, రికార్డులను సక్రమంగా నమోదు చేయడం ద్వారా భవిష్యత్‌లో భూ వివాదాలు, ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను నివారించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో గొలుసుల సహాయంతో నిర్వహించే సర్వే ప్రక్రియకు భిన్నంగా ప్రస్తుతం ఆధునిక రోవర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ రీ-సర్వేను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రీ-సర్వేపై రైతులకు, గ్రామస్థులకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.నర్సంపేట రామవరం, ఖానాపూర్ మండలం రంగంపేటలో రేపటి నుంచి రీ-సర్వే...నర్సంపేట మండలం రామవరం, ఖానాపూర్ మండలం రంగంపేట గ్రామాల్లో రీ-సర్వే పనులు సోమవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీ-సర్వే సజావుగా జరిగేలా గ్రామస్థులు, రైతులు అధికారులకు అవసరమైన సహకారం అందించాలని కోరారు.ఎల్‌నినో ప్రభావంతో నీటి వినియోగంపై అప్రమత్తంగా ఉండాలి...ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్‌లో తాగునీరు, పశువులకు నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. రైతులు నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, నర్సంపేట, ఖానాపూర్ తహసీల్దార్లు రవిచంద్ర రెడ్డి, రమేష్, రంగంపేట సర్పంచ్ ఏ. రాజు, రామవరం సర్పంచ్ అర్జున్ అనితతో పాటు రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గాయత్రి నగర్ సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన

చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి

మీడియా టుడే కుత్బుల్లాపూర్
సెప్టెంబర్ 27



వర్షపు నీటి నిల్వలు.. డ్రైనేజీ, రహదారుల దుస్థితితక్షణమే పరిష్కరించాలి:జీడిమెట్ల: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల డివిజన్ పరిధి గాయత్రి నగర్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి కోరారు.కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న ఆయన, వారితో కలిసి కాలనీలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. వర్షాలు కురిసిన సమయంలో నీరు నిలిచిపోవడం, మురుగు కాలువల సమస్యలు, రహదారుల ఇబ్బందులతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న విషయాన్ని గుర్తించారు.కాలనీ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వర్షపు నీటి నిల్వలు, మురుగు కాలువలు, రహదారుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు వేగంగా చేపట్టాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుమేర్ సింగ్, మాధవ రెడ్డి, సంజీవ్ రెడ్డి, బ్రజేష్ ఝా, రజనీకాంత్ రెడ్డి, సురేష్, పాపయ్య, భాస్కర్ రెడ్డి, నిఖిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలి

ధీరావత్ స్వామి నాయక్

బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 26 న్యూస్,

కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పించాలని ధీరావత్ స్వామి నాయక్ కోరారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమించిన సీనియర్ కార్యకర్తల సేవలను గుర్తించి వారికి నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన కార్యకర్తలకు పదవులు కల్పించడం ద్వారా వారిలో మరింత ఉత్సాహం పెరుగుతుందని ధీరావత్ స్వామి నాయక్ పేర్కొన్నారు.పార్టీకి చేసిన సేవలు, అనుభవం, అంకితభావాన్ని పరిగణనలోకి తీసుకుని నామినేటెడ్ పదవుల భర్తీలో సీనియర్ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని ఆయన కోరారు.

గీతం ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2026

జాతీయ విద్యార్థి పిచింగ్ పోటీకి దరఖాస్తుల స్వీకరణ



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 27 :
స్మార్ట్ ఐడియాథాన్ గా పేరొందిన గీతం ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2026, తన జాతీయ విద్యార్థి పిచింగ్ పోటీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. వినూత్న ఆలోచనలు, ప్రారంభ దశలో ఉన్న వెంచర్లను ప్రదర్శించడానికి భారతదేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులను ఇది ఆహ్వానిస్తోంది. ఈ పోటీని గీతం ఐ-టీబీఐ, గీతం టెక్, బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్, వధ్వాని ఫౌండేషన్, అమెరికాలోని బాలవికాస్ సహకారంతో గీతం వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ), హైదరాబాదు, గీతం ఎంటర్ ప్రెన్యూర్స్ క్లబ్ (ఇ-క్లబ్) నిర్వహిస్తున్నాయి. ఈ విషయాన్ని ఆదివారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఏడవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన ఈ పోటీ ఆరేళ్లుగా విద్యార్థుల భాగస్వామ్యం, భారతదేశ వ్యాప్తంగా వచ్చిన వేలాది దరఖాస్తుల అనుభవంపై ఆధారపడి ఉంది. 2026 ఎడిషన్, ?5.9 లక్షలకు పైగా నగదు బహుమతులు, ?44 లక్షలకు పైగా విలువైన వెంచర్ కోచింగ్, మెంటార్ షిప్, ఇంక్యుబేషన్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ప్రోగ్రాములతో సహా మొత్తం ?50 లక్షలకు పైగా నగదు బహుమతులు, ఎకోసిస్టమ్/ప్రోగ్రామ్ లను అందిస్తోంది. ఈ పోటీ రెండు విభాగాలలో నిర్వహిస్తారు. జూనియర్ ట్రాక్ 10-12 తరగతుల విద్యార్థుల కోసం కాగా, మెయిన్ ట్రాక్ 2025 సంవత్సరం నుంచి పట్టభద్రులైన విద్యార్థులు, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ఉద్దేశించారు. ఇందులో పాల్గొనేవారు ప్లానెట్ అండ్ సస్టైనబిలిటీ, బయో ఎకానమీ అండ్ అగ్రికల్చర్, డీప్ టెక్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్, స్పోర్ట్స్ అండ్ ఫిట్ నెస్, డీ2సీ అండ్ కన్స్యూమర్ బ్రాండ్స్ అనే ఐదు ఇతివృత్తాలలో కాన్సెప్ట్, ప్రోటోటైప్ లేదా మినిమమ్ వయబుల్ ప్రొడక్ట్ (ఎంవీపీ) దశలో తమ ఆలోచనలను ప్రదర్శించవచ్చు. తొలుత ఆన్ లైన్ స్క్రీనింగ్, మెంటరింగ్ రౌండ్లలలో పాల్గొంటారు. జూనియర్ ట్రాక్ లో భాగంగా, బెంగళూరు, హైదరాబాదు, విశాఖపట్నంలో కొత్తగా ప్రత్యక్ష ప్రాంతీయ రౌండ్లు కూడా ఉంటాయి. ఈ పోటీ డిసెంబర్ 11, 2026న గీతం హైదరాబాదులో జరిగే గ్రాండ్ ఫినాలేతో ముగుస్తుంది. అక్కడ షార్ట్ లిస్ట్ అయిన ఫైనలిస్టులు, వ్యవస్థాపకులు, పెట్టుబడి దారులు, పరిశ్రమ నిపుణులు, స్టార్టప్ ఎకోసిస్టమ్ నాయకులతో కూడిన జ్యూరీ ముందు తమ వెంచర్లను ప్రదర్శిస్తారు. పిచింగ్ రౌండ్లతో పాటు, పాల్గొనేవారికి వ్యవస్థాపకులు, స్టార్టప్ స్థాపకులతో సంభాషించడానికి, వ్యవస్థాపకత సెషన్లలో పాల్గొనడానికి ఆన్ లైన్ బూట్ క్యాంపుల ద్వారా వ్యక్తిగత కోచింగ్ పొందడానికి, విస్తృత స్టార్టప్ ఎకోసిస్టమ్ లో సంబంధాలను ఏర్పరచుకోవడానికి అవకాశాలు లభిస్తాయి. దరఖాస్తులు అక్టోబరు 4, 2026 వరకు స్వీకరిస్తారు. రిజిస్ట్రేషన్ కోసం జూనియర్ ట్రాక్ కు ఒక్కో జట్టుకు ?499, మెయిన్ ట్రాక్ కు ఒక్కో జట్టుకు ?699 రుసుము చెల్లించాల్సి ఉంటుంది. గీతం ఇన్నోవేషన్ ఛాలెంజ్ అనేది వీడీసీ, ఈ-క్లబ్ ప్రయత్నాలలో ఒక భాగం, ఇది విద్యార్థులకు మార్గదర్శకత్వం, ఇంక్యుబేషన్, పరిశ్రమ భాగస్వామ్యం, విస్తృత స్టార్టప్ ఎకోసిస్టమ్ ద్వారా వినూత్న ఆలోచనలను అభివృద్ధి చేయడానికి, ముందుకు తీసుకువెళ్ళడానకి అవకాశాలను కల్పిస్తుంది. వివరాల కోసం స్రఅఖ .స్రత్ఖుఎ .వనబ ను సందర్శించాలి. దరఖాస్తులను ష్ట్రజూం://స్రవజబత్ం .స్రత్ఖుఎ .వనబ /తీవస్రఅర్తీఖ్ఖఅశీఅ / ాణనెఎవీస్ర లింక్ ద్వారా పంపాల్సి ఉంటుంది.

తెలంగాణ మలిదశ ఉద్యమానికి బలమైన పునాది

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం -ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గౌడ్

మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ 27
తెలంగాణ మలిదశ ఉద్యమానికి బలమైన పునాది వేసిన ఉద్యమ వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని బీఆర్ఎస్ శాసనసభా పక్ష విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని పురస్కరించుకొని కొంపల్లిలోని ఏఎంఆర్ గార్డెన్స్‌లో కొంపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేపీ. వివేకానంద్ హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ మలిదశ ఉద్యమానికి బలమైన పునాది వేశారని తెలిపారు. ఆయన ఏ ఒక్క వర్గానికో పరిమితమైన నాయకుడు కాదని, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతిని ఆకాంక్షించిన మహానేత అని పేర్కొన్నారు. సమాజం కోసం, ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పద్మశాలి సంఘం కొంపల్లి శాఖ చైర్మన్ మామిడాల ఉమాశంకర్, అధ్యక్షుడు గోలి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు కె. మల్లికార్జున రావు, ఎస్. వెంకటేష్ నేత, కార్యదర్శి కె. శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు భోగా నరేందర్, పి. రాకేష్, వి. రాజేందర్, కోశాధికారి కొండా కరుణాకర్, మాజీ కౌన్సిలర్లు



డప్పు కిరణ్, రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 27 :
తొలి, మలి దశ ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా పద్మశాలి సంఘం పటాన్ చెరు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మూడు తరాలపాటు అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. జాతికి వారు చేసిన సేవలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్చెరులో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అదృష్టం తనకు దక్కిందన్నారు. బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, రామచంద్రారెడ్డి, వంగరి అశోక్, కంకర శీనయ్య, వెంకటేష్, శంకర్, పద్మశాలి సంఘం ప్రతినిధులు రఘురాములు, ధర్మచంద్, పశుపతి, గీతా వెంకట్, మధు, లక్ష్మణ్, కృష్ణ, వర ప్రసాద్, రాములు, జగదీష్, లక్ష్మణ్, నాగరాజు, సతీష్, విజయ్, పట్టణ నాయకులు, కార్యకర్తలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

నూతన గ్రామ కమిటీ ఎన్నికతో క్యాడర్ లో జోష్

దామరకుంటలో కాంగ్రెస్ కు నూతన ఉత్సాహం -ఏకగ్రీవంగా నూతనంగా ఎన్నికైన దామరకుంట కాంగ్రెస్ కమిటీ

గ్రామం నుంచే పార్టీ బలోపేతం ఆత్మ కమిటీ చైర్మన్ తాండ కనకయ్య గౌడ్

బీఆర్ఎస్ కు దీటుగా పునర్ నిర్మాణం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల నర్సింలు

అభివృద్ధే లక్ష్యంగా ముందుకు గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్

మర్కూక్ సెప్టెంబర్ 27మీడియా టూ డే
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు.గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మ కమిటీ చైర్మన్ తాండ కనకయ్య గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల నర్సింలు పాల్గొని గ్రామ శాఖ అధ్యక్షుడిగా బైరగోని రవి గౌడ్ ఉపాధ్యక్షుడిగా పిట్టల రమేష్, సెక్రటరీగా బక్కల కృష్ణ,యూత్ అధ్యక్షులుగా బచ్చలి బాబు వనం రాజు,ఉపాధ్యక్షుడిగా రాజబోయిన ఐలేని,ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా లింగ అఖిల్, సభ్యుడిగా బక్కల పరశురాం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ తాండ కనకయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి నుంచి బలోపేతం కావాలి. దామరకుంటలో నూతనంగా ఎన్నికైన కమిటీ పార్టీ విధానాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలి అని అన్నారు.రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతు భరోసా రుణమాఫీ వంటి పథకాలతో రైతుల్లో భరోసా నింపాలని అన్నారు. దామరకుంట నూతన కమిటీ రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి పార్టీకి, ప్రభుత్వానికి వారధిగా నిలవాలని సూచించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రాల నర్సింలు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ కమిటీలను పునర్వ్యవస్థీకరిస్తున్నాం. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక. దామరకుంట నూతన కమిటీ సమన్వయంతో పని చెయ్యాలని మండల వ్యాప్తంగా పార్టీ పునర్ నిర్మాణం వేగంగా జరుగుతోందని ప్రతి గ్రామంలో బలమైన కమిటీలతో బీఆర్ఎస్ కు దీటుగా నిలుస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.దామరకుంట కమిటీ నమూనాగా పని చేసి మండలంలోనే ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో కాంగ్రెస్ కమిటీ పాత్ర కీలకమని నూతన కమిటీతో కలిసి గ్రామంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని తెలిపారు.పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధే లక్ష్యంగా అందరినీ కలుపుకుని పోతామని స్పష్టం చేశారు.నూతనంగా ఎన్నికైన గ్రామ అధ్యక్షుడు బైరగోని రవి గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో గ్రామ అధ్యక్షుడిగా ఎన్నుకున్న పార్టీ నాయకులకు పెద్దలకు కార్యకర్తలకు కృతజ్ఞతలు. సర్పంచ్ గారిసహకారంతో గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తా. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా అని అన్నారు.ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూమాపై నమ్మకం ఉంచి మాకు పదవులు ఇచ్చిన ఆత్మ కమిటీ చైర్మన్ తాండ కనకయ్య గౌడ్ మండలపార్టీ అధ్యక్షుడు గుర్రాల నర్సింలు సర్పంచ్ పత్తి నర్సింలు లకు ప్రత్యేక ధన్యవాదాలు. మా అధ్యక్షుడు రవి గౌడ్ నాయకత్వంలో అందరం కలిసికట్టుగా పని చేస్తాం. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్తాం.యువతను అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం అని ఏకకంఠంతో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవి విజయ రమేష్,మాజీ సర్పంచ్ పత్తి స్వప్న వెంకటేష్ యాదవ్, వివిధ శాఖల అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడలో ఘనంగా దసరా ఉత్సవాల భూమి పూజ, ధ్వజారోహణ



మిర్యాలగూడ సెప్టెంబర్ 27
మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)
మిర్యాలగూడ పట్టణంలోని క్యాంపు గ్రౌండ్‌లో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలకు సంబంధించి భూమి పూజ, ధ్వజారోహణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుదా బాలకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గత 28 సంవత్సరాలుగా మిర్యాలగూడ పట్టణంలో విజయదశమి వేడుకలను జమ్మి పూజ, రావణాసుర దహనం, ప్రత్యేక ఆకర్షణగా క్రాకర్స్ షో తదితర కార్యక్రమాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా హిందూ ధర్మం, స్నేహభావాన్ని చాటే విధంగా పట్టణ ప్రముఖుల ఆశీస్సులు, సహకారంతో దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ ఏడాది కూడా నిర్వహించే దసరా ఉత్సవాల్లో పట్టణ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, మిల్లర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి నవీన్, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రేపాల పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులు చిలుకూరి శ్యామ్, మిల్లర్స్ కోశాధికారి గందే రాము, మర్ల శ్రీధర్, గుండా నాగరాజు, ఉప్పల లక్ష్మారెడ్డి, చిల్లంచర్ల అభి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గాయం ఉపేందర్, స్కైలాబ్, నూకల వేణుగోపాల్ రెడ్డి, చందోలు నాగభూషణం, కౌన్సిలర్ లక్ష్మణాచారి, వెలుగు ఇందిరా నాగరాజు, మణి, రమేష్, కోడిరెక్క ఇంద్రకుమార్, దుర్గాప్రసాద్, మాజీ కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి, చిట్టిబాబు నాయక్, బంటు గిరి, పోరెడ్డి శ్రీను, కొంగరి రమణ, శ్రీకాంత్, అజయ్, నవీన్, అఖిల్, కూరపాటి సాంబశివరావు, లక్ష్మీనారాయణ, తొండబాబు, మేడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



నిర్మల్ జిల్లా: (మీడియా టుడే)
సెప్టెంబర్ 27, 2026
ఆదివారం కలెక్టరేట్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అధికారులు, సంఘాల నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్పతనాన్ని వివరించారు. భారత స్వాతంత్రం ఉద్యమం, నిజాం వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవాడు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వృద్ధాప్యంలో కూడా ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు అని వివరించారు. ఈ జయంతి వేడుకల్లో భాగంగా పలువురు సంఘాల నాయకులు మాట్లాడుతు, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలన్నారు. భవిష్యత్తు తరాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి గొప్ప వ్యక్తుల చరిత్రను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇలాంటి మహనీయుల జయంతి, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, ఉద్యమకారుడిగా, రాజకీయవేత్తగా, సామాజికవేత్తగా కొండా లక్ష్మణ్ బాపూజీ తమ సేవలను అందించారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సహాయ బీసీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గేసుకొండలో 30 కేంద్రాల్లో 'అమ్మకు అక్షరమాల' పరీక్షలు

806 మంది మహిళలు హాజరు



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, గీసుకొండ,సెప్టెంబర్ 27
ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (గ్రాముస్రా) ఆధ్వర్యంలో 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమం కింద నిరక్షరాస్య మహిళా సంఘాల సభ్యులకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. గీసుకొండ మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సంఘాల సౌజన్యంతో, వీవోఏలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ల సమన్వయంతో మొత్తం 30 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఈ పరీక్షలకు 806 మంది మహిళలు హాజరైనట్లు ఏపీఎం ఈశ్వర్ తెలిపారు. జిల్లా అడిషనల్ డీఆర్డీఓ పి. శ్రీనివాస్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అనిల్ పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు.వివిధ గ్రామాల సర్పంచులు పరీక్షలకు హాజరైన మహిళలను అభినందించారు. జీవితంలో తొలిసారిగా పరీక్ష రాశామని పలువురు మహిళలు ఆనందం వ్యక్తం చేసినట్లు ఏపీఎం తెలిపారు.పరీక్షల నిర్వహణలో సుమారు 60 మంది వీవోఏలు, వాలంటీర్లు, గ్రామ సంఘాల ప్రతినిధులు ఉచితంగా సేవలందించినందుకు ఈశ్వర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాళ్లు రాధిక, శారద, శిల్ప, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సురేష్, నరసయ్య, శ్రీలత, వీవోఏలు జనార్దన్, కిరణ్, సాంబరాజు, రమ, రాజు, పద్మ, స్రవంతి, లావణ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ బస్ డిపోలో ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల సందడి

టీడబ్ల్యూయూ ప్రచారం వేగవంతం



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ుతూసుజ) గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు అక్టోబర్ 9న నిర్వహించనున్న నేపథ్యంలో నారాయణఖేడ్ బస్ డిపోలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఈ ఎన్నికల్లో తెలంగాణ వర్కర్స్ యూనియన్ (ుటొఖ) ముఖ్య నాయకుడు రాథోడ్ నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో కార్మికుల హక్కుల సాధన, సంక్షేమం కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. "కార్మికుల ఐక్యత – మన బలం" నినాదంతో ముందుకు సాగుతూ, ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు తమ అమూల్యమైన ఓటును ుటొఖ (బాణం గుర్తు)కు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఘనంగామౌలాలిఖాదర్బీలనవడి అకీకమహోత్సవంకార్యక్రమం



నేలకొండపల్లి సెప్టెంబర్ 27 మీడియా టుడే ప్రతినిధి
నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు షేక్ మౌలాలి.ఖాదర్ బీల మనవడి అకీక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా నాయకుడుగుడవర్తి నాగేశ్వరరావు.అనాసాగరం గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దోసపాటి శేఖర్. దోసపాటి రాము. తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు మురకొండ అచ్చేశ్వరరావు.బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు పాపినేని వెంకటనారాయణ. అనాసాగరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. కర్రీ నరసయ్య. తాటికొండ కృష్ణయ్య. ఓరుగంటి నారాయణరావు.సిపిఎం నాయకులు.బొడ్డు వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ ఆశయాలే సామాజిక ప్రగతికి బాట

తెలంగాణ సాధనలో ఆయన సేవలు చిరస్మరణీయం: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే,
(పన్నాల వివేకానంద రెడ్డి) సెప్టెంబర్ 27:
తెలంగాణ సాధన కోసం ఉద్యమిస్తూ, సామాజిక అభ్యున్నతి–ప్రజా సంక్షేమానికి విశేష కృషి చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. బాపూజీ జయంతి సందర్భంగా ఆదివారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఉద్యమ స్ఫూర్తిని స్మరించిన అధికారులు:

ఈ సందర్భంగా ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ,.. తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, ప్రజా సంక్షేమం కోసం బాపూజీ చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన సేవలను స్మరించుకోవడం ద్వారా సామాజిక బాధ్యత, సమానత్వం వంటి విలువలను ప్రజల్లో మరింతగా పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి. ఝాన్సీ రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావుతో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. రజక సంఘం ప్రతినిధులు, నాయకులు పంజాగారి అంజనేయులు, కుమారస్వామి, సాంబరాజ్ కుమార్ తదితరులు హాజరై బాపూజీకి నివాళులర్పించారు.

దమ్మాయిగూడలో బాపూజీ విగ్రహానికి నివాళి:

అనంతరం జిల్లా బీసీ అభివృద్ధి అధికారి టి. ఝాన్సీ రాణి దమ్మాయిగూడలోని పద్మశాలి టౌన్‌షిప్‌లో ఉన్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ బీసీ అభివృద్ధి అధికారులు గంగాధర్, బి. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

యువతతోనే పర్యాటక రంగానికి కొత్త ఊపు

జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను సద్వినియోగం చేసుకోవాలి: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే
పన్నాల వివేకానంద రెడ్డి),సెప్టెంబర్ 27:

పర్యాటక రంగంలో ఉన్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.
ప్రపంచ పర్యాటక దినోత్సవం--2026ను పురస్కరించుకుని ఆదివారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో యువ పర్యాటక క్లబ్బుల విద్యార్థులకు జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు. “డిజిటల్ ఎజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడిజైన్ టూరిజం” అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతకు ప్రోత్సాహం:

పర్యాటక రంగంపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు వారి సృజనాత్మకతను వెలికితీయడమే పోటీల ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. సరైన మార్గనిర్దేశంతో యువత తమ ప్రతిభను అభివృద్ధి చేసుకుని భవిష్యత్తులో పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వాములు కావచ్చని పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం, శామీర్‌పేట చెరువు, కండ్లకోయ ఆక్సిజన్ పార్కు, జీనోమ్ వ్యాలీతో పాటు పలు ప్రముఖ దేవాలయాలు హైదరాబాద్‌కు సమీపంలో ఉన్నందున పర్యాటకులను ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని ఫైజాన్ అహ్మద్ తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అందరూ సహకరించాలని సూచించారు.

చిత్రకళలో విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు:

కార్యక్రమంలో నేరేడ్‌మెట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు, వివిధ జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆదిలాబాద్ ఫైన్ ఆర్ట్స్ పాఠశాల విద్యార్థులు రూపొందించిన కాన్వాస్ చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తొమ్మిది, పదో తరగతి విద్యార్థులు పర్యావరణం, పర్యాటకం తదితర అంశాలపై రూపొందించిన చిత్రాలను అధికారులు అభినందించారు.జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చిత్రకళ రూపంలో రూపొందించి, రాష్ట్రస్థాయి కళా ప్రదర్శనశాలల్లో ప్రదర్శించేలా విద్యార్థులకు తగిన శిక్షణ అందించాలని అదనపు కలెక్టర్ సంబంధిత ప్రిన్సిపాల్‌కు సూచించారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ చిత్రపటాన్ని రూపొందించి ఆయనకు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక నోడల్ అధికారి సాంబశివరావు, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కిషన్, పర్యాటక అధికారి దామోదర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, డీపీఎం అఖిలాష్‌రావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పేదరికాన్ని జయించి ఎంబీబీఎస్ సీటు

- అఖిల్‌ను సన్మానించిన విపస్సన సాధకులు ఆనందరావు షానే



భైంసా సెప్టెంబర్ 27 మీడియా టుడే జిల్లా ప్రతినిధి
భైంసా పట్టణం రాహుల్ నగర్‌కు చెందిన జాదవ్ సోమాజి కుమారుడు జాదవ్ అఖిల్ నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను అధిగమిస్తూ ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమని విపస్సన సాధకులు ఆనందరావు షానే అన్నారు. ఈ సందర్భంగా అఖిల్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.అఖిల్ తండ్రి ఆటో డ్రైవర్‌గా, తల్లి కూలీగా పనిచేస్తూ కుమారుడి చదువు కోసం కష్టపడ్డారని తెలిపారు. తల్లిదండ్రుల కష్టం, త్యాగంతో పాటు అఖిల్ పట్టుదల, కృషి ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందన్నారు. అఖిల్ విజయం పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.డబ్బు లేకపోవడం వల్ల ఏ విద్యార్థి ప్రతిభ ఆగిపోకూడదని ఆనందరావు షానే అన్నారు. పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్య, మార్గదర్శకత్వం, ఆర్థిక సహాయం అందించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.బాబాసాహెబ్ అంబేద్కర్ విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, ఆయనను స్మరించుకోవడంతో పాటు ఆయన చూపిన మార్గంలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. అనవసర ఖర్చులకు దూరంగా ఉండి, అదే మొత్తాన్ని పేద విద్యార్థుల చదువుకు ఉపయోగిస్తే అది సమాజానికి ఎంతో మేలు చేస్తుందని సూచించారు.యువత సోషల్ మీడియా, రీల్స్‌తో సమయాన్ని వృథా చేయకుండా చదువు, నైపుణ్యాల అభివృద్ధి, ఉద్యోగం, భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు చదువు ఎదుగు సమాజాన్ని ఎదిగించు అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. తాము ఎదిగిన తర్వాత తమకంటే వెనుకబడిన మరో విద్యార్థి ఎదుగుదలకు చేయూతనివ్వడమే సమాజానికి తిరిగి ఇచ్చే నిజమైన సేవ అని పేర్కొన్నారు.

ఉద్యమకారుల పోరం 9వ ఆవిర్భావ దినోత్సవంనకు హాజరైన వలిగొండ ఉద్యమకారులు



మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 27
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు తెలంగాణఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యాదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ నందుగల జిట్టా బాలకృష్ణ రెడ్డి ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవాధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు బొడిగె సుదర్శన్, బత్తిని సహదేవ్ గౌడ్, గంధమల్ల మల్లమ్మ, కొండూరు శ్రీరాములు, కొండూరు నీలమ్మ, చిలుగూరి సత్తిరెడ్డి, కొండూరి సత్తయ్య, కన్నెకంటి శ్రీనివాస్ చారి, కదిరేణి స్వామి, బత్తిని రవి, మల్లం వెంకటేశం, పల్లెర్ల రామచందర్, ఎదురుగట్ల యాదగిరి, సందయ్య, సుంకి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భద్రగిరి మార్ట్‌కు ప్రతిష్ఠాత్మక పర్యాటక అవార్డు

- 'బెస్ట్ ఇన్నోవేటివ్ టూరిజం ప్రాజెక్ట్' పురస్కారం అందుకున్న పీవో బి. రాహుల్

భద్రాచలం, సెప్టెంబర్ 27
(మీడియా టుడే):

భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలోని భద్రగిరి మార్ట్ ప్రతిష్ఠాత్మక రాష్ట్రస్థాయి పర్యాటక అవార్డును సొంతం చేసుకుంది. 'బెస్ట్ ఇన్నోవేటివ్ టూరిజం ప్రాజెక్ట్/ప్రొడక్ట్' అవార్డుకు ఎంపికైన భద్రగిరి మార్ట్ తరపున ఐటీడీఏ పీవో బి. రాహుల్ శనివారం హైదరాబాద్ శిల్పారామంలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా పురస్కారం స్వీకరించారు.గిరిజనుల సంప్రదాయ, అటవీ, ఆర్గానిక్, వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ కల్పిస్తూ భద్రగిరి మార్ట్ గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలను అందిస్తోంది. వాట్సాప్, ఆన్‌లైన్ విక్రయాల ద్వారా దేశ, విదేశాల్లోని వినియోగదారులకు ఉత్పత్తులను చేరువ చేస్తోంది.భద్రగిరి మార్ట్ ద్వారా ఇప్పటికే 100 మందికి పైగా గిరిజన మహిళలకు జీవనోపాధి లభిస్తోందని రాహుల్ తెలిపారు. ఈ అవార్డు ఐటీడీఏ అధికారులు, సిబ్బంది, గిరిజన మహిళల సమష్టి కృషికి దక్కిన గుర్తింపుగా పేర్కొంటూ వారిని అభినందించారు. గిరిజన ఉత్పత్తులకు మరింత విస్తృత మార్కెట్ కల్పించేలా భద్రగిరి మార్ట్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు.

స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఒక వినూత్న పథకం తెచ్చాం

పేదలకు కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం సంతృప్తినిచ్చింది.

మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి.



సూర్యాపేట / నేరేడుచర్ల, సెప్టెంబర్ 27. మీడియా టుడే
స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పేదలకు కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం ఎంతో సంతృప్తినిచ్చిందని రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం నేరేడుచర్ల పట్టణంలోని ఎస్కేఎస్ ఫంక్షన్ హాల్ లో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాల చెందిన అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఆయన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలో ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం తమ ప్రభుత్వమని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పథకం లేదన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదని వ్యక్తం చేశారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక 16.32,810 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు. తెలంగాణలో మొత్తం కలిపి 1,06,28,092 రేషన్ కార్డులు ఉన్నాయని, దీంతో 3,42,57,109 మంది ఆహార భద్రత లబ్ధి పొందనున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం కలిపి 3,72,658 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో మొత్తం రేషన్ కార్డుల 1,08,011 ఉండగా ఈ రోజు కొత్తగా గరిడేపల్లి మండలంలో 20,258, పాలకీడుమండలంలో 9,095, నేరేడుచర్ల మండలంలో 14035 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలకు కడుపునిండా భోజనం పెడుతున్నామని గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన దొడ్డుబియ్యం కోళ్ల ఫారాలు, బీర్ల తయారీ, రైస్ మిల్లర్లు అక్రమాలకు పాల్పడానికి ఉపయోగపడ్డాయని తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు ఇచ్చి, ప్రతి ఒక్క మనిషికి 6 కిలోల చొప్పున ఉచిత బియ్యం అందిస్తున్నామని రాష్ట్రంలో 85% మంది జనాభా కు కడుపునిండా అన్నం పెట్టే పథకం పెట్టడం చాలా సంతృప్తి నిచ్చిందని అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం హుజూర్ నగర్ లో అదేవిధంగా కొత్త రేషన్ కార్డులను తిరుమలగిరి నుండి రెండు మన జిల్లా నుండి ప్రారంభించుకోవటం చాలా సంతోషకరమైన విషయమని, అర్హులై ఉండి ఎవరికైనా కార్డు రానివారికి దరఖాస్తు చేసుకున్నచో కొత్త రేషన్ కార్డులు ఇప్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో , పేరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అగ్రికల్చర్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న, జిల్లా ఎస్పీ కే నరసింహ, హుజూర్ నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి, తహసిల్దార్ సైదులు, వాజిద్, స్రవంతి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు,ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



నర్సంపేట, సెప్టెంబర్ 27, మీడియా టుడే:
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మాదన్నపేట--నాగుర్లపల్లి గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు దేశిని ఆనందు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా గంధం శ్రీను గౌడ్, ఉపాధ్యక్షుడిగా మచ్చిక సతీష్ గౌడ్, కార్యదర్శిగా కట్ల పెద్దరాజు, కోశాధికారిగా కట్ల చిన్నరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు, కుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 27:రామన్నపేట,ప్రతినిధి
రామన్నపేట మండలంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను రామన్నపేట మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాలు, సమాజ అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్,పద్మశాలి సంఘం అధ్యక్షులు ఈదెం శ్రీనివాసరాధా,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి,కార్యదర్శి నాగభూషణం,పున్న వెంకటేశం,జెల్లా వెంకటేశం,వనం చంద్రశేఖర్,మండల చేనేత సహకారసంఘాల అధ్యక్షుడు పెండం వేణు, వనం సుధాకర్,వనం కిష్టయ్య,జిల్లా దత్తాత్తి, దొంత నాగరాజు,వనం నరసింహ,సూరెపల్లి జగన్,అశోక్,వనం విటల్,గంజి చంద్రయ్య, పాండరి,భవనాబుషి, బోడ సుదర్శన్, మహేశ్వరం అశోక్, బడుగు సదానందం, గుర్రం లక్ష్మణ్,బలరాం, రవీందర్,మురళి, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

టస్మా ఆధ్వర్యంలో పల్సం అనితకు "సేవా రత్న" అవార్డు ప్రధానం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 27:రామన్నపేట,ప్రతినిధి
రామన్నపేట మండలంలోని పల్లవి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జిల్లా టస్మా ఆధ్వర్యంలో సేవా రత్న అవార్డును ఆదివారం రోజు పల్లవి మోడల్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్, తెలుగు ఉపాధ్యాయురాలు పల్సం అనిత కు "సేవా రత్న" అవార్డు ప్రధానం చేశారు. పల్సం అనిత గత 20 సంవత్సరాలుగా ప్రైవేటు పాఠశాలలలో పనిచేస్తూ విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తున్నందుకుగాను పల్సం అనితకు జిల్లా టస్మా వారు గుర్తించి సేవా రత్న అవార్డు ప్రధానం చేసినట్లు వారు తెలిపారు.

వెల్లంకిలో ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ111వ జయంతి వేడుకలు


యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 27:రామన్నపేట,ప్రతినిధి



ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా చేనేత వృత్తిదారులు,కార్మికులు పద్మశాలీలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో గ్రామ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘ కార్యాలయ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా గట్టుప్పల గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అప్పం లక్ష్మయ్య ఆయన మనవరాలు నిహారిక పుట్టినరోజును పురస్కరించుకొని నిరుపేద వితంతువు మహిళలైన మిర్యాల అంజలి,ఈపూరి సునిత లకు ఒక్కొక్కరికి 5వేల చొప్పున ఆర్థిక సహాయం కొండ లక్ష్మణ్ బాపూజీ ట్రస్ట్ కార్యనిర్వాహకులు కొంగరి జానయ్య,చేనేత సహకార సంఘం అధ్యక్షులు మిర్యాల ఉపేందర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వనం పురుషోత్తం,రుద్ర వెంకటేశం,శంభు లింగేశ్వర స్వామి,ఆలయ కమిటీ అధ్యక్షులు గంజి నరసింహ,వనం సత్తయ్య, గంజి లక్ష్మయ్య,వనం నర్సింహ,వనం వెంకటేశం, రావేటి రమేశ్,రావేటి సతీష్,కొంగరి నిరంజన్, మిర్యాల సత్తయ్య,చిక్క బాబూరావు,గజం భాస్కర్,వనం స్వామి పాల్గొన్నారు.

ముగ్గురు మహాలక్ష్మి లు (ట్రిప్లెట్స్) డాటర్స్ డే సందర్భంగా వారి ఆనందాలు, లక్ష్యాలు

ఖమ్మం మీడియా టుడే సెప్టెంబర్ 27.



ఖమ్మం నగరవాసి జాలాది కిరణ్ కుమార్ శ్రీలక్ష్మి దంపతులకు ముగ్గురు కూతుర్లు ట్రిప్లెట్స్ ఒకే కాన్పులో జన్మించారు దీంతో ఆ దంపతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన వారి ఇంటికి ముగ్గురు మహారాణులు శ్రీ లౌఖ్య, శ్రీలేఖ్య, శ్రీలిఖ్య లు మా ఇంటికి వెలుగులు తెచ్చారని సంతోషంగా జాలాది కిరణ్ కుమార్ దంపతులు ఆనందాన్ని పంచుకున్నారు. ముగ్గురు కూతుర్లు (ట్రిప్లెట్స్) మాట్లాడుతూ మా నాన్న మాకు సైన్స్, ప్రపంచం, ఫిలాసఫీ వంటి పన్నీ నేర్పించారు మా నాన్నే మాకు ఎనర్జీ, అమ్మ మాకు ప్రేమ, కైండ్నెస్, సానుభూతి వంటివి నేర్పించారు వారు మాకు జీవితకాల గురువులే వారి స్ఫూర్తితో సమాజ సేవతో పాటు, ఉన్నత జీవనయానాన్ని కొనసాగిస్తూ తల్లిదండ్రుల కళ్ళలో ఆనందంతో సామాజిక అభివృద్ధికి తోడ్పడతామని డాటర్స్ డే శుభాకాంక్షలు మీడియా టుడే ద్వారా తెలిపారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఆదర్శనీయం

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 27:



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఉప్పల్ వివేకానంద కమ్యూనిటీ హాల్ వద్ద ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాళు లర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం బాపూజీ చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

చిత్రపటానికి పూలమాల వేసిన మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

మీడియా టుడే, హైదరాబాద్, సెప్టెంబర్ 27



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా తార్నాకలోని తమ నివాసంలో మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు మోతె శోభన్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరం, తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మెడికల్ విద్యార్థుల సక్సెస్ మీట్‌లో ఎమ్మెల్యే

భవిష్యత్ వైద్యులుగా ఎదుగుతున్న విద్యార్థులను ప్రోత్సహించాలి: బండారి లక్ష్మారెడ్డి



మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 27

నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో మెడికల్ విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రాండ్ సక్సెస్ మీట్--2026'లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య విద్యలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్ వైద్యులుగా ఎదిగి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మెడికల్ విద్యార్థులు, తల్లిదండ్రులు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవంలో విద్యార్థుల ప్రతిభ

పర్యాటక రంగ అభివృద్ధికి యువత భాగస్వామ్యం కీలకం: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మీడియా టుడే, మేడ్చల్, సెప్టెంబర్ 27: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో యువ టూరిజం క్లబ్ విద్యార్థులకు జిల్లా స్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు. 'డిజిటల్ ఎజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడిజైన్ టూరిజం' అంశంపై నిర్వహించిన పోటీల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యాటకంపై అవగాహనతో పాటు సృజనాత్మకతను పెంపొందించడమే పోటీల ఉద్దేశమన్నారు. జిల్లాలోని కీసర రామలింగేశ్వరస్వామి ఆలయం, శామీర్‌పేట్ చెరువు, కండ్లకోయ ఆక్సిజన్ పార్క్ తదితర పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు యువత సహకరించాలని కోరారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆదిలాబాద్ ఫైన్ ఆర్ట్స్ పాఠశాల విద్యార్థుల చిత్రాలు ఆకట్టుకున్నాయి. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక నోడల్ అధికారి సాంబశివరావు, డీఈఓ రేణుక, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా

మేడ్చల్--మల్కాజిగిరి, సెప్టెంబర్ 27:



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఆచార్య కండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) రైఫైజాన్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, కండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తెలంగాణ రాష్ట్ర సాధనకు విశేష సేవలు

ఈ సందర్భంగా కండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధన, సామాజిక అభ్యున్నతి, ప్రజా సంక్షేమం కోసం చేసిన సేవలను అధికారులు స్మరించుకున్నారు.

అధికారులు, రజక సంఘం ప్రతినిధుల పాల్గొనడం

కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి. ఝాన్సీ రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావుతో పాటు పలువురు జిల్లా అధికారులు, రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం దమ్మాయిగూడలోని పద్మశాలి టౌన్‌షిప్‌లో ఉన్న కండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి టి. ఝాన్సీ రాణి పూలమాల వేసి నివాళులర్పించారు. సహాయ బీసీ అభివృద్ధి అధికారులు గంగాధర్, బి. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవంలో విద్యార్థుల ప్రతిభ

పర్యాటక రంగ అభివృద్ధికి యువత భాగస్వామ్యం కీలకం:

అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

మీడియా టుడే, మేడ్చల్, సెప్టెంబర్ 27:



ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో యువ టూరిజం క్లబ్ విద్యార్థులకు జిల్లా స్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు. 'డిజిటల్ ఎజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడిజైన్ టూరిజం' అంశంపై నిర్వహించిన పోటీల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యాటకంపై అవగాహనతో పాటు సృజనాత్మకతను పెంపొందించడమే పోటీల ఉద్దేశమన్నారు. జిల్లాలోని కీసర రామలింగేశ్వరస్వామి ఆలయం, శామీర్‌పేట్ చెరువు, కండ్లకోయ ఆక్సిజన్ పార్క్ తదితర పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు యువత సహకరించాలని కోరారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆదిలాబాద్ ఫైన్ ఆర్ట్స్ పాఠశాల విద్యార్థుల చిత్రాలు ఆకట్టుకున్నాయి. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక నోడల్ అధికారి సాంబశివరావు, డీఈఓ రేణుక, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు మనది జాబితా ఎవరిది

జ్ఞానేష్.కుమార్నుబర్తరఫ్. చెయ్యాలి

ఖమ్మంజిల్లాఎస్సీఎస్టీఅట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్ - గుంతేటి వీరభద్రం



నేలకొండపల్లి సెప్టెంబర్ 27 మీడియా టుడే ప్రతినిధి

సుప్రీంకోర్టు విచారణ చేయాలి? ఎన్నికల సంఘంలో ఏమి జరుగుతోంది? 14 అధికారిక అభ్యంతరాలు'ఓట్ల చోరీ' బిజెపికి మేలుచేసే జ్ఞానేష్ కుమార్‌పై పెరుగుతున్న ప్రశ్నలు: సమత సైనిక్ దళ్.భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘానికి ఉన్న స్థానం అత్యంత కీలకం. ప్రజలు తమ ఓటు ద్వారా ప్రభుత్వాలను ఎన్నుకుంటారు. ఆ ఓటు హక్కును రక్షించడం, అర్హులైన పౌరుల పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చడం, అర్హత లేని పేర్లను తొలగించడం, ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం ఎన్నికల సంఘం యొక్క రాజ్యాంగబద్ధమైన బాధ్యత. అందువల్ల ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయంఒక సాధారణ పరిపాలనా నిర్ణయం కాదు; అది కోట్లాది మంది పౌరుల ప్రజాస్వామ్య హక్కుతో ముడిపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో గత పది నెలల్లో ఎన్నికల సంఘంలోని ముగ్గురు సభ్యుల్లో ఇద్దరు---సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి---ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఆధ్వర్యంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలపై కనీసం14 సార్లు అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేశారని భారతీయ ఎక్స్‌ప్రెస్ నిర్వహించిన పరిశోధన దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. ఆ అభ్యంతరాలు సాధారణ కార్యాలయ పరమైన విభేదాలు కావని, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటర్ల సమాచారాన్ని నిర్వహించే కేంద్రీకృత కంప్యూటర్ వ్యవస్థ, పశ్చిమ బెంగాల్‌లో అప్పీళ్లు, గోవాలో అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చడంలో ఎదురైన సమస్యలు వంటి ఎన్నికల ప్రక్రియ యొక్క గుండెకాయ అంశాలకు సంబంధించినవని ఆ పరిశోధన తెలిపింది. ఈ వివాదానికి ప్రధాన నేపథ్యం ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా పునర్విమర్శ. ఓటర్ల జాబితాలను ఎప్పటికప్పుడు సరిచేయడం ఎన్నికల సంఘం విధుల్లో భాగమే. మరణించినవారి పేర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయినవారు, పునరావృత పేర్లు వంటి వాటిని గుర్తించి జాబితాను శుద్ధి చేయాల్సిన అవసరం ఉంటుంది. అయితే ఒక అర్హుడైన పౌరుడి పేరు తప్పుగా తొలగించబడితే అతని ఓటు హక్కే దెబ్బతింటుంది. అందుకే పేరు తొలగించడానికి ముందు సరైన పరిశీలన, సంబంధిత వ్యక్తికి సమాచారం, తన అర్హతను నిరూపించుకునే అవకాశం, అప్పీల్ చేసుకునే హక్కు వంటి రక్షణలు కీలకం. భారతీయ ఎక్స్‌ప్రెస్ ప్రకారం, బీహార్‌లో ప్రారంభమైన ఈ ప్రత్యేక పునర్విమర్శ ప్రక్రియ విస్తరించిన నేపథ్యంలో 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ముసాయిదా ఓటర్ల జాబితాల నుంచి 13 కోట్లకు పైగా పేర్లు తొలగించబడ్డాయి. అయితే ఈ 13 కోట్ల పేర్లన్నీ అర్హులైన ఓటర్లవే అని చెప్పడం సరైనది కాదు. మరణించినవారు, మారిపోయినవారు, పునరావృత నమోదులు వంటి కారణాలతో అనేక పేర్లు తొలగించబడే అవకాశం ఉంది. కాబట్టి అసలు ప్రశ్న "13 కోట్ల పేర్లు ఎందుకు తొలగించారు?" అనే దానికే పరిమితం కాదు; వాటిలో ఎన్ని పేర్లు నిజమైన అర్హులైన ఓటర్లవి? ఎవరిని ఏ కారణంతో తొలగించారు? వారికి తమ హక్కును నిరూపించుకునే అవకాశం ఎంత సులభంగా లభించింది? అనే ప్రశ్నలే ప్రజాస్వామ్యపరంగా ముఖ్యమైనవి. ఈ సందర్భంలో ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు వ్యక్తం చేసిన అభ్యంతరాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కొత్త ఓటర్ల నమోదుకు ఉపయోగించే ఆరవ దరఖాస్తు పత్రంలో గతంలో లేని ఒక కొత్త అంశాన్ని చేర్చారు. కొత్త ఓటరు లేదా అతని తల్లిదండ్రులు, తాతామామల పేరు గతంలో జరిగిన ఓటర్ల జాబితా పునర్విమర్శలో ఉన్నదా అనే సమాచారాన్ని కోరే విధంగా మార్పు చేశారు. ఆ మార్పుపై వివేక్ జోషి, సుఖ్‌బీర్ సింగ్ సంధు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు భారతీయ ఎక్స్‌ప్రెస్ వెల్లడించింది. ఆ మార్పు చట్టబద్ధమైన ప్రక్రియ లేకుండా చేయబడిందని, దాన్ని తొలగించాలని సంధు అభిప్రాయ పడినట్లు కూడా పత్రాల ఆధారంగా నివేదిక తెలిపింది. ఈ అంశంలో ఎన్నికల సంఘం మాత్రం అంతర్గత అభిప్రాయాలు నిర్ణయం తీసుకునే ప్రక్రియలో సహజమైన భాగమని, తుది నిర్ణయాలు మొత్తం ముగ్గురు సభ్యుల ఏకాభిప్రాయంతోనే తీసుకున్నామని చెబుతోంది. అందువల్ల "చట్టవిరుద్ధం" అనే మాటను ప్రస్తుతం కోర్టు తుది నిర్ణయంగా కాకుండా సంబంధిత ఎన్నికల కమిషనర్ వ్యక్తం చేసిన అభ్యంతరంగా మాత్రమే చూడాలి. ఇక మరింత తీవ్రమైన ప్రశ్న ఓటర్ల సమాచారాన్ని నిర్వహించే కేంద్రీకృత కంప్యూటర్ వ్యవస్థకు సంబంధించినది. ఎన్నికల జాబితా నిర్వహణలో నియోజకవర్గ స్థాయిలోని ఎన్నికల నమోదు అధికారులు కీలక పాత్ర పోషిస్తారు. అయితే ఓటర్ల సమాచారాన్ని ఢిల్లీలోని కేంద్ర వ్యవస్థ ద్వారా క్రమంగా కేంద్రీకరిస్తున్నారని ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు భారతీయ ఎక్స్‌ప్రెస్ తెలిపింది. ముఖ్యంగ రాష్ట్ర స్థాయిలోని అధికారులు తీసుకున్న నిర్ణయాలను కేంద్రంలోని సమాచార సాంకేతిక వ్యవస్థ నమోదు చేయకపోవడం లేదా తిరిగి మార్చే అవకాశం లేకపోవడం వంటి అంశాలు ప్రశ్నలకు దారితీశాయి. ఒక పౌరుడు అన్ని పత్రాలు సమర్పించి స్థానిక ఎన్నికల నమోదు అధికారి ముందు అర్హుడిగా నిర్ధారించబడిన తరువాత కూడా కంప్యూటర్ వ్యవస్థలో ఆ నిర్ణయాన్ని నమోదు చేయడానికి అవకాశం లేకపోతే, తుది నిర్ణయం ఎవరిది? చట్టబద్ధమైన అధికారి నిర్ణయమా? లేక కంప్యూటర్ వ్యవస్థ రూపకల్పన చేసిన విధానమా? అనే ప్రశ్న ఇక్కడ ఉత్పన్నమవుతోంది. గోవాలోని97మంది ఓటర్ల వ్యవహారం ఈ ప్రశ్నకు ఒక ముఖ్యమైన ఉదాహరణగా మారింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో తమ పత్రాలను సమర్పించిన97మంది ఓటర్లను స్థానిక ఎన్నికల నమోదు అధికారులు పరిశీలించి అర్హులుగా గుర్తించినట్లు భారతీయ ఎక్స్‌ప్రెస్ నివేదించింది. వారిని తుది జాబితాలో తిరిగి చేర్చేందుకు గోవా ఎన్నికల అధికారుల కార్యాలయం ఢిల్లీలోని ఎన్నికల సంఘానికి ఏడు రోజుల్లో ఎనిమిది సార్లు సందేశాలు పంపినట్లు తరువాతి పరిశోధనలో వెల్లడైంది. అయితే కేంద్రీకృత వ్యవస్థలో స్థానిక అధికారుల నిర్ణయాలను నమోదు చేయడంలో సమస్య ఏర్పడిందని నివేదిక తెలిపింది. అయితే ఇప్పుడు గోవా ప్రధాన ఎన్నికల అధికారి ఈ 97 కేసులను ప్రత్యేకంగా పరిశీలించి చర్యలు తీసుకున్నామని, అవి ప్రత్యేకంగా పరిష్కరించబడినవని చెబుతున్నాడు. కాబట్టి ఈ అంశాన్ని "97 మంది శాశ్వతంగా ఓటు హక్కు కోల్పోయారు" అని కాకుండా, స్థానిక అధికారుల నిర్ణయాలను కేంద్రీకృత వ్యవస్థలో నమోదు చేయడంలో తీవ్రమైన సమస్య ఏర్పడిందనే ఆరోపణ, దానిపై గోవా అధికారుల తాజా వివరణ అనే రెండు కోణాల్లో చూడాలి.

పశ్చిమ బెంగాల్‌లో కూడా ప్రత్యేక పునర్విమర్శ ప్రక్రియపై ప్రశ్నలు తలెత్తాయి. ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు ఇచ్చిన వివరాల ప్రకారం ప్రత్యేక పునర్విమర్శలో సుమారు 27.16లక్షల పేర్లు తొలగించబడ్డాయి. వాటిలో 22 లక్షలకు పైగా మంది తిరిగి తమ పేర్లను చేర్చాలని అప్పీల్ చేసుకున్నారు. మొత్తం 38.31 లక్షల అప్పీలు నమోదయ్యాయని ఎన్నికల సంఘం తెలిపింది. వాటిలో 22.21లక్షలు తిరిగి చేర్చాలని కోరినవి కాగా, 16.10లక్షలు మరికొందరి పేర్లను తొలగించాలని కోరినవి. ఈ రెండవ వర్గం అప్పీళ్లను ఎవరు దాఖలు చేశారు, ఎవరి అధికారంతో దాఖలు చేశారు అనే ప్రశ్నను సుఖ్‌బీర్ సింగ్ సంధు లేవనెత్తినట్లు భారతీయ ఎక్స్‌ప్రెస్ వెల్లడించింది. ఈ ప్రశ్నలకు పూర్తిస్థాయి పారదర్శక సమాధానాలు అవసరం. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం నుంచి వచ్చిన స్పందన కూడా అత్యంత ముఖ్యమైనది. భారతీయ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన14అభ్యంతరాల ఉనికిని, వాటి తేదీలను లేదా వాటి విషయాలను ఎన్నికల సంఘం ఖండించలేదు. అయితే వాటిని తుది నిర్ణయాలపై విభేదాలుగా కాకుండా సంస్థలో జరిగే చర్చల సందర్భంగా అధికారులందరూ వ్యక్తం చేసే సూచనలుగా పేర్కొంది. గత ఏడాది కాలంలో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలన్నీ ముగ్గురు సభ్యుల పూర్తి కమిషన్ ఏకాభిప్రాయంతో తీసుకున్నవేనని స్పష్టం చేసింది. దాదాపు 40 కొత్త కార్యక్రమాలు, ఎన్నికల సంస్కరణలు చేపట్టామని కూడా ఎన్నికల సంఘం పేర్కొంది. అయితే భారతీయ ఎక్స్‌ప్రెస్ తన తదుపరి కథనంలో ఒక ముఖ్యమైన అంశాన్ని ప్రస్తావించింది---ఆరవ దరఖాస్తు పత్రంలో మార్పు ఎవరు చేశారు? పశ్చిమ బెంగాల్‌లోని 16.10 లక్షల తొలగింపు అప్పీళ్లను ఎవరు దాఖలు చేశారు? మే నుంచి ఆగస్టు వరకు పూర్తి కమిషన్ సమావేశం ఎందుకు జరగలేదు? వంటి ప్రశ్నలకు ఎన్నికల సంఘం ఇచ్చిన మొదటి సమాధానంలో స్పష్టమైన వివరణ రాలేదని తెలిపింది. ఇదే సమయంలో మరో ముఖ్యమైన పరిణామం చోటుచేసుకుంది. ఓటర్ల సమాచార సాంకేతిక వ్యవస్థపై పర్యవేక్షణకు సంబంధించిన అధికారాల విభజనలో మార్పులు చేయడంపై సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి వేర్వేరుగా కేంద్ర మంత్రివర్గ కార్యదర్శి టి.వి. సోమనాథన్‌కు లేఖలు రాసినట్లు తాజా భారతీయ ఎక్స్‌ప్రెస్ కథనం వెల్లడించింది. సమాచార సాంకేతిక వ్యవస్థపై ఉన్న పర్యవేక్షణను మరింత కేంద్రీకరించే అవకాశం ఉందని వారు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు నివేదిక పేర్కొంది. దీని తరువాత సెప్టెంబర్ 9న ముగ్గురు ఎన్నికల కమిషనర్లు నాలుగు నెలల తరువాత మొదటిసారిగా పూర్తి స్థాయి సమావేశంలో కలిశారని కూడా భారతీయ ఎక్స్‌ప్రెస్ తెలిపింది. అంటే ఈ వివాదం కేవలం ఓటర్ల పేర్ల తొలగింపుతో ఆగిపోలేదు; ఎన్నికల సంఘం అంతర్గత పరిపాలనా నిర్మాణం, అధికారాల పంపిణీ, సమాచార వ్యవస్థపై నియంత్రణ వంటి అంశాలకు కూడా విస్తరించింది. ఈ పరిణామాల తరువాత సెప్టెంబర్ 24న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో విలేకరుల సమావేశం నిర్వహించి ఈ వ్యవహారాన్ని మరింత రాజకీయంగా ముందుకు తీసుకెళ్లారు. ఎన్నికల్లో ప్రజల ఓటే ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొంటూ, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగితే ఎన్నికల ద్వారా ఏర్పడిన పార్లమెంట్, చట్టాలు, సంస్థలపై కూడా ప్రశ్నలు తలెత్తుతాయని ఆయన వాదించారు. భారతీయ ఎక్స్‌ప్రెస్ నివేదికను ప్రస్తావిస్తూ, గత కొంతకాలంగా తాను చెబుతున్న "ఓట్ల చోరీ" ఆరోపణలకు ఇప్పుడు ఎన్నికల సంఘం అంతర్గతంగా వచ్చిన అభ్యంతరాలు బలం చేకూరుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ఆయన మొత్తం విషయాన్ని వెల్లడించి ప్రభుత్వానికి సహకరించే వ్యక్తిగా మారాలని కూడా రాహుల్ గాంధీ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపైనా దర్యాప్తు జరగాలని ఆయన కోరారు. ఇవన్నీ రాహుల్ గాంధీ చేసిన రాజకీయ ఆరోపణలు, డిమాండ్లు; అవి న్యాయస్థానం లేదా ఎన్నికల సంఘం తుది నిర్ధారణలు కావు. రాహుల్ గాంధీ తన విలేకరుల సమావేశంలో మరో రాజకీయ వాదనను కూడా ముందుకు తెచ్చారు. సాధారణంగా ప్రభుత్వాలపై ప్రజల్లో ఏర్పడే అధికార వ్యతిరేకత ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని, కానీ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ విషయంలో అది కనిపించకపోవడంపై ప్రశ్నలు ఉన్నాయని ఆయన అన్నారు. ప్రధానమంత్రి, హోంమంత్రి గతంలో భారతీయ జనతా పార్టీ దీర్ఘకాలం అధికారంలో ఉంటుందని చేసిన ప్రసంగాలను చూపిస్తూ, ఎన్నికల వ్యవస్థపై అనుమానాలకు ఇవి మరింత ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆయన వాదించారు. "ఓటు దెబ్బతింటే రాజ్యాంగం దెబ్బతింటుంది; ఓటు ఆధారంగా ఎన్నికైన వారు చేసే చట్టాల చట్టబద్ధతపై కూడా ప్రశ్నలు వస్తాయి" అనే భావనను ఆయన వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వానికి ప్రజా మద్దతు, అధికార వ్యతిరేకత వంటి అంశాలపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ విశ్లేషణలో భాగం; అవి ఎన్నికల అక్రమాలకు స్వతంత్ర సాక్ష్యం కావు. రాహుల్ గాంధీ ఆరోపణలకు భారతీయ జనతా పార్టీ కూడా ప్రతిస్పందించింది. భాజపా ప్రతినిధి సుధాంశు త్రివేది ఎన్నికల సంఘం ప్రత్యేక పునర్విమర్శ ప్రక్రియ చట్టబద్ధమైనదేనని, ఎన్నికల సంఘం నిర్ణయాలు చట్టపరమైన మెజారిటీ ప్రక్రియ ఆధారంగానే జరిగాయని వాదించారు. రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఎదుర్కొన్న పరాజయాలే సమాధానమని ఆయన అన్నారు. భారతీయ ఎక్స్‌ప్రెస్ పరిశోధనలో సంబంధిత ఎన్నికల కమిషనర్ల నుంచి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సమాధానాలు పొందలేదనే అంశాన్ని కూడా ఆయన ప్రశ్నించారు. కాబట్టి ప్రస్తుతం ప్రజల ముందున్న చిత్రం మూడు వేర్వేరు వాదనలతో ఉంది: భారతీయ ఎక్స్‌ప్రెస్ పత్రాల ఆధారంగా ఇద్దరు కమిషనర్ల 14 అభ్యంతరాలను వెలుగులోకి తెచ్చింది; ఎన్నికల సంఘం అవి సాధారణ అంతర్గత సూచనలు మాత్రమేనని, తుది నిర్ణయాలన్నీ ఏకగ్రీవమని చెబుతోంది; రాహుల్ గాంధీ మాత్రం ఈ పరిణామాలను విస్తృతమైన "ఓట్ల చోరీ" కుట్రకు ఆధారాలుగా అభివర్ణిస్తున్నారు. భాజపా ఈ ఆరోపణలను తిరస్కరిస్తోంది. ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం ప్రజలు గుర్తుంచుకోవాలి. "ఓట్ల చోరీ" అనే పదం ప్రస్తుతం రాజకీయ చర్చల్లో విస్తృతంగా వినిపిస్తున్నప్పటికీ, దాన్ని ఇప్పటికే న్యాయపరంగా నిరూపితమైన వాస్తవంగా చెప్పడం సరికాదు. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రక్రియలో వ్యవస్థీకృత అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్నారు. ఎన్నికల సంఘం ఆ ఆరోపణలను అంగీకరించడం లేదు. భాజపా కూడా వాటిని తిరస్కరిస్తోంది. మరోవైపు భారతీయ ఎక్స్‌ప్రెస్ పరిశోధన మాత్రం ఎన్నికల సంఘం అంతర్గతంగా జరిగిన లిఖితపూర్వక అభ్యంతరాలు, కేంద్రీకృత ఓటర్ల సమాచార వ్యవస్థ, ఆరవ దరఖాస్తు పత్రంలో మార్పులు, గోవా 97 మంది ఓటర్ల వ్యవహారం, పశ్చిమ బెంగాల్ అప్పీళ్ల వంటి నిర్దిష్ట అంశాలను పత్రాల ఆధారంగా ప్రశ్నిస్తోంది. కాబట్టి ప్రజాస్వామ్యపరంగా సరైన మార్గం ఏమిటంటే---ఆరోపణలను నిజాలుగా ప్రకటించడం కాదు; వాటి వెనుక ఉన్న పత్రాలను పరిశీలించి, ఎన్నికల సంఘం ఇచ్చే సమాధానాలను కూడా పరిశీలించి, అవసరమైతే న్యాయపరమైన లేదా స్వతంత్ర దర్యాప్తు ద్వారా నిజానిజాలు తేల్చడం. జ్ఞానేష్ కుమార్ వ్యక్తిగత నేపథ్యం గురించి కూడా ఈ సందర్భంలో స్పష్టత అవసరం. సామాజిక మాధ్యమాల్లో ఆయనను "గుజరాత్ కేడర్‌కు చెందిన మోదీ మనిషి"గా ప్రచారం చేయడం కనిపిస్తున్నప్పటికీ, ఆయన 1988 బ్యాచ్‌కు చెందిన కేరళ కేడర్ ఐఏఎస్ అధికారి. అయితే కేంద్ర హోం మంత్రిత్వ శాఖలో ఆయన కీలక బాధ్యతలు నిర్వహించిన సమయంలో అమిత్ షా హోంమంత్రిగా ఉన్నారు. జమ్మూ కశ్మీర్, అయోధ్య వంటి అత్యంత సున్నితమైన కేంద్ర ప్రభుత్వ వ్యవహారాల్లో ఆయన పరిపాలనా బాధ్యతలు నిర్వహించారు. 2024లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఉన్న ఎంపిక కమిటీ ద్వారా ఆయన ఎన్నికల కమిషనర్‌గా నియమితులయ్యారు. 2025లో ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా ఆయన నియామకానికి సంబంధించిన ఎంపిక కమిటీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఉన్నారు. అందువల్ల ఆయనకు కేంద్ర ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థతో ఉన్న అధికారిక సంబంధాలు నిర్ధారితమైనప్పటికీ, "ఆయన వ్యక్తిగతంగా మోదీకి చెందిన వ్యక్తి" అని తేల్చడానికి ఈ వాస్తవాలు మాత్రమే సరిపోవు. అదే సమయంలో ఆయన నియామక ప్రక్రియపై ప్రతిపక్ష సభ్యులు అసమ్మతి నమోదు చేసిన విషయం కూడా రికార్డులో ఉంది. ఇదే సమయంలో సామాజిక మాధ్యమాల్లో "జ్ఞానేష్ కుమార్ అరెస్టయ్యారు" అనే ప్రచారాన్ని కూడా స్పష్టంగా వేరు చేయాలి. ఇప్పటివరకు విశ్వసనీయంగా లభించిన సమాచారంలో ఆయన అరెస్టయ్యారనే విషయం లేదు. కొందరు ప్రతిపక్ష నాయకులు ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు; మరికొందరు ఆయనను పదవి నుంచి తొలగించాలని కోరారు. అది అరెస్టు జరిగినట్లు అర్థం కాదు. కాబట్టి ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి వార్తను నిర్ధారించకుండా పంచుకోవడం ప్రమాదకరం. నిజం ఏమిటంటే---ఆయనపై రాజీనామా, తొలగింపు, దర్యాప్తు వంటి రాజకీయ డిమాండ్లు వచ్చాయి; కానీ అరెస్టు జరిగిందని చెప్పడానికి ఆధారం లేదు. ఈ మొత్తం వివాదం చివరికి ఒక వ్యక్తి లేదా ఒక రాజకీయ పార్టీ గురించి మాత్రమే కాదు. ఇది భారత ఓటరు హక్కుకు సంబంధించిన వ్యవస్థ గురించి. ఓటర్ల జాబితాను ఎవరు నిర్వహిస్తున్నారు? స్థానిక ఎన్నికల అధికారి తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర సమాచార వ్యవస్థ మార్చగలదా? ఒక అర్హుడైన పౌరుడి పేరు సాంకేతిక కారణంతో జాబితా నుంచి బయటపడితే అతనికి తక్షణ పరిష్కారం అందుతుందా? కొత్త ఓటరుగా నమోదు కావడానికి అదనపు సమాచారాన్ని అడగడానికి చట్టబద్ధమైన ప్రక్రియ పాటించబడిందా? ఎన్నికల సంఘంలోని ముగ్గురు కమిషనర్లకు సమానమైన సమాచారం అందుతోందా? వారి మధ్య విభేదాలు ఉంటే ప్రజలకు వాటి గురించి పారదర్శకంగా సమాచారం అందుతుందా? వంటి ప్రశ్నలకు సమాధానాలు రావాలి. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడటానికి కూడా, దాని మీద ప్రజలకు నమ్మకం పెంచడానికి కూడా ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు అవసరం. ప్రజాస్వామ్యంలో ఓటు కేవలం ఒక గుర్తు కాదు; అది పౌరుడి రాజ్యాంగబద్ధమైన స్వరం. అందుకే ఓటర్ల జాబితాలో ఒక పేరు ఉండటం, లేకపోవడం రెండూ సమానంగా ముఖ్యమైనవి. ప్రత్యేక పునర్విమర్శ ద్వారా నిజంగా అనర్హులైన పేర్లు తొలగించబడితే అది ఎన్నికల వ్యవస్థను శుద్ధి చేసే చర్య. అదే సమయంలో అర్హులైన పౌరుల పేర్లు తప్పుగా తొలగించబడితే అది తీవ్రమైన సమస్య. ఈ రెండింటి మధ్య నిజాన్ని గుర్తించడానికి పారదర్శకమైన సమాచారం, స్వతంత్ర పరిశీలన, అప్పీల్ వ్యవస్థ, న్యాయపరమైన పర్యవేక్షణ అవసరం. ప్రస్తుతం బయటకు వచ్చిన14అభ్యంతరాలు, కేంద్రీకృత సమాచార వ్యవస్థపై ప్రశ్నలు, గోవా97మంది ఓటర్ల వ్యవహారం, పశ్చిమ బెంగాల్ అప్పీళ్లు, ఎన్నికల సంఘం వివరణ, రాహుల్ గాంధీ ఆరోపణలు, భాజపా ప్రతిస్పందనఇవన్నీ కలిసి భారత ఎన్నికల వ్యవస్థపై మరింత ఎరదర్శకమైన ప్రజా చర్చ అవసరాన్ని సూచిస్తున్నాయి. చివరికి ప్రశ్న "జ్ఞానేష్ కుమార్ ఎవరి మనిషి?" అన్నది మాత్రమే కాదు. ఎన్నికల సంఘం ఎవరి కోసం పనిచేస్తుంది? అన్నదే అసలు ప్రశ్న. అది ఏ రాజకీయ పార్టీ కోసం కాదు; భారత రాజ్యాంగం కోసం, భారత ఓటరు కోసం పనిచేయాలి. ఎన్నికల సంఘంపై ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని రాజకీయ నినాదాలతో కొట్టిపారేయడం సరిపోదు. అదే విధంగా ఆరోపణలు వచ్చిన వెంటనే అవి నిరూపిత వాస్తవాలని ప్రకటించడం కూడా సరైంది కాదు. ప్రతి ఆరోపణకు పత్రాలు కావాలి, ప్రతి పత్రానికి వివరణ కావాలి, అవసరమైతే స్వతంత్ర దర్యాప్తు కావాలి. ఎన్నికల ప్రక్రియపై చివరి నమ్మకం ప్రజలదే. ఆ నమ్మకాన్ని కాపాడటం ఎన్నికల సంఘం బాధ్యత మాత్రమే కాదు---ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే ప్రతి సంస్థ, ప్రతి మీడియా సంస్థ, ప్రతి రాజకీయ పార్టీ, ప్రతి పౌరుడి బాధ్యత. ఓటు రక్షించబడితేనే ప్రజాస్వామ్యం రక్షించబడుతుంది. ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉంటేనే ఎన్నికల ఫలితాలపై ప్రజల నమ్మకం నిలుస్తుంది. అందుకే ఈరోజు దేశం అడగాల్సిన ప్రశ్నఎవరు గెలిచారు?" మాత్రమే కాదు;ఎన్నికలు ఎంత పారదర్శకంగా జరిగాయి?"

తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సదస్సుకు తార్నాక నుంచి ప్రత్యేక బస్సు

జెండా ఊపి బస్సును సాగనంపిన మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

మీడియా టుడే, హైదరాబాద్, సెప్టెంబర్ 27:

యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సదస్సుకు హాజరయ్యేందుకు తార్నాకకు చెందిన ఉద్యమకారులు ప్రత్యేక బస్సులో బయలుదేరారు. ఉద్యమకారుల అభ్యర్థన మేరకు మాజీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి తార్నాక చౌరస్తాలో బస్సుకు జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన పోరాటాలు, త్యాగాలు చిరస్మరణీయమన్నారు. ఉద్యమకారుల సమస్యలు, సంక్షేమం, గుర్తింపు, గౌరవంపై సదస్సులో చర్చించి కార్యాచరణ రూపొందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు తెలంగాణ ఉద్యమకారులు, నాయకులు పాల్గొన్నారు.



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు27/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సమాజం కోసం చేసిన సేవలు, ప్రజల కోసం చేసిన త్యాగాలను ఆయన ఆశయాలు, ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తి.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని, సమాజం కోసం ఆయన చేసిన సేవలను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.ఆయన చూపిన సేవా మార్గం, త్యాగం, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శం.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన సేవా స్ఫూర్తిని నేటి తరానికి అందించాలి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అందే రాములు ప్రధాన కార్యదర్శి ఎలగందుల వెంకటేశ్వర్లు మండల పద్మశాలి అధ్యక్షులు సామల సత్యనారాయణ చేనేత పారిశ్రామిక సహకార సంఘం కోశాధికారి ఉమ ఋషి, ఎలగందుల విఠల్, ఎలగందుల రామ ఋషి, గణపురం నరసింహులు, దాసి యేసు ఋషి,గణపురం సత్య నారాయణ, ఎలగందుల సిద్దులు, ఎలగందుల శివ, చింతకింది నరసింహులు, దాసి లక్ష్మి నారాయణ, ఎలగందుల రాములు, ఎలగందుల వెంకటేష్,ఎలగందుల రాశీచంద్రం, ఎలగందుల వెంకటయ్య, ఎలగందుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి నరేందర్‌కు అండగా ఉస్మానియా విద్యార్థి నాయకులు

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు27/మీడియా టుడే:



మిర్యాలగూడకు చెందిన విద్యార్థి ఆవుల నరేందర్ ప్రమాదవశాత్తు నాగార్జునసాగర్ ఎంజెపిటిసిడబ్ల్యూఆర్ గురుకుల విద్యాసంస్థ మూడంతస్తుల భవనంపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి,మలక్‌పేట్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు నరేందర్ ను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నరేందర్‌కు మెరుగైన వైద్యం, ఆర్థిక సహాయం అందించాలని తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని,కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ యేగ్గే మల్లేష్ ని, కలిసి విజ్ఞప్తి చేయగా, వారు సానుకూలంగా స్పందించి అండగా ఉంటామని, అవసరమైన ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కురుమ సంఘం రాష్ట్ర నాయకులు, విద్యార్థి నాయకులు డాక్టర్ జంగిటి కమలాకర్, డాక్టర్ కంకల ఎలేందర్, డాక్టర్ బర్ల మహేందర్, కోర కుమార్, కే శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అభయహస్తం పథకం వెంటనే అమలు చేయాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ళ రమేష్ మాదిగ డిమాండ్




ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు27/మీడియా టుడే:

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ పిలుపు మేరకు ఆదివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎమ్మార్పీఎస్ బలోపేతం కోసం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరేళ్ల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో యువసేన రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి వెంకట్ మాదిగ ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షుడు కూరెళ్ళ మత్స్యగిరి మాదిగ అధ్యక్షతన కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది.అంబేద్కర్ అభయస్తం పథకాన్ని అమలు పరచడానికి మరియు ఎస్సీల అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చాలని అలాగే అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పాలక ప్రభుత్వంపై ఒత్తిడికై అక్టోబర్ 5వ తేదీన అడ్డగూడూరు నుండి భువనగిరి వరకు జరుగు బైకు ర్యాలీని జయప్రదం చేయాలని ఆదివారం రోజు ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో కరపత్రం విడుదల చేసి మాట్లాడుతూ అంబేద్కర్ అభయహస్తం పథకం వెంటనే అమలు చేయాలని వచ్చేనెల 5 తారీకు నుండి అడ్డగూడురు మండల కేంద్రం నుండి భువనగిరి జిల్లా కేంద్రం వరకు జరుగు బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షుడు కూరెళ్ళ మత్స్యగిరి మాదిగ ఆత్మకూరు(ఎం)యువసేన అధ్యక్షుడు ఉప్పల నర్సింహ పంది రవీందర్ వస్తుపుల ఎల్లయ్య కదిరి నవీన్ ఉప్పల నాగరాజు నార్కట్ పల్లి సహదేవ్ నార్కట్ పల్లి సోమయ్య జోగు సాయిలు కత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గాంధీ పార్క్‌లో ఘనంగా కాంగ్రెస్ సేవాదళ్ జెండా ఆవిష్కరణ

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు27/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని గాంధీ పార్క్‌లో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, మహాత్మా గాంధీజీ ఆశయాలు, సేవాదళ్ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షేక్ వాజీద్, పీసీసీ జనరల్ సెక్రటరీ పోత్నుక్ కుమార్, పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జయంగీర్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర నాయకులు దరిపల్లి ప్రవీణ్ కుమార్, 34 వ వార్డు కౌన్సిలర్ సరిగడ అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సుబ్బూరి శ్రీనివాస్, కాంగ్రెస్ సేవాదళ్ మాజీ అధ్యక్షులు సామల రవీందర్, కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ నాయకులు ఆడెపు రాజేశ్వర్, కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ డాకూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ నజీర్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ రఫీయుద్దీన్ గోరే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడెల్లి రమేష్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు అంకం రాజు, బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఉప్పునూతల రాజా శేఖర్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు క్రమశిక్షణ, సేవా భావంతో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు సేవాదళ్ కార్యకర్తలు ముందుండాలని సూచించారు.భువనగిరి నుంచి కాంగ్రెస్ సేవాదళ్ కార్యకలాపాలను మరింత విస్తృతం చేస్తూ, యువతను మరియు ప్రజలను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పంచాయతీలకు సొంత భవనాలు

ముస్కానిపేటలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి భూమిపూజ



మీడియా టుడే , సెప్టెంబర్ 27

సొంత భవనాలు లేని గ్రామ పంచాయతీలకు నూతన భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఇల్లంతకుంట మండలం ముస్కానిపేట గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతోందన్నారు. గ్రామాల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

ప్రభుత్వ భూములను చెరబట్టిన బీఆర్ఎస్ నేతలు

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ కుటుంబం ప్రభుత్వ భూములను ఆక్రమించిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. అప్పటి పాలనలో అండదండలతో పలువురు ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడ్డారని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌కుమార్ తదితరులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ భూములను కబ్జా చేశారని ఆరోపించారు.ఇక్కడి మాజీ ఎమ్మెల్యే కూడా అటవీ శాఖకు చెందిన ఐదు ఎకరాల భూమిని ఆక్రమించినట్లు ఆయన పేర్కొన్నారు. సంబంధిత నేతలు ఆక్రమించినట్లు ఆరోపిస్తున్న భూముల్లో కొన్ని రిజిస్ట్రేషన్ల చట్టంలోని సెక్షన్ 22-ఏ పరిధిలో ఉన్నాయని తెలిపారు. నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయవిక్రయాలు చెల్లవని పేర్కొన్నారు. అందుకే బీఆర్ఎస్ నేతలు 22-ఏఅంశంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు.ప్రస్తుతం బీఆర్ఎస్ నేతలకు సంబంధించిన భూ వ్యవహారాలు వెలుగులోకి వస్తున్నాయని, అక్రమంగా ఉన్నట్లు తేలిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ఖాయమని ఎమ్మెల్యే కవ్వంపల్లి అన్నారు.

పలు అభివృద్ధి పనులు

ముస్కానిపేట గ్రామంలో వీవో భవనం, అంగన్‌వాడీ భవనాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న చిరుధాన్యాల గోదాం నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఎస్సీ కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు కూడా భూమిపూజ నిర్వహించారు.

ఇల్లంతకుంటలో డ్రైనేజీ పనులకు భూమిపూజ

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. బస్టాండ్ పరిసరాల్లో నెలకొన్న మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఈ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, ముస్కానిపేట గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మన్ ఉట్కూరి వెంకటరమణారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్‌రెడ్డి , గుడిసె ఐలయ్య ,పసల వెంకటి, ఎలగందుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణానికి పునాది

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ట్రాస్మా యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, దేశభక్తి వంటి గుణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.ఒక విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అందించే జ్ఞానం,మార్గదర్శనం విద్యార్థుల జీవితాలను ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని అన్నారు. సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న అనేక మంది వ్యక్తుల విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి దాగి ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక విద్యా విధానాలను అందిపుచ్చుకుని బోధనలో నూతన పద్ధతులను అనుసరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, ప్రశ్నించే తత్వాన్ని, నైపుణ్యాలను పెంపొందించేలా బోధన సాగాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, విద్యార్థులు, ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని చెప్పారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు.ఈ సందర్భంగా గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ సమాజ అభివృద్ధికి మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ట్రాస్మా జిల్లా ప్రతినిధులు, విద్యాసంస్థల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భగత్ సింగ్ దేశభక్తుడు మాత్రమే కాదు - గొప్ప హేతువాది





ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు27/మీడియా టుడే:

భారతదేశ దాస్య శృంఖలాలను తెంచడానికి నవ్వుతూ ఉరికొయ్యను ముద్దాడిన మహావీరుడు షహీద్ భగత్ సింగ్. సెప్టెంబర్ 28 ఆయన జయంతి. భగత్ సింగ్ అనగానే మనకు ఆయన ధైర్యసాహసాలు, వీరత్వం, అంతులేని దేశభక్తి మాత్రమే గుర్తుకొస్తాయి. కానీ, ఆయన కేవలం ఒక సాయుధ పోరాట యోధుడు మరియు భారత స్వాతంత్ర సమరంలో ప్రముఖ ఉద్యమకారుడు మాత్రమే కాదు... ఆయనలో ఒక గొప్ప మేధావి, సామాజిక తత్వవేత్త, ప్రగతిశీల హేతువాది ఉన్నారని చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు. గ్రుడ్డి నమ్మకాలపై గర్జన – "నేను ఎందుకు నాస్తికుడిని అయ్యాను అనే పుస్తక రచన:లాహోర్ జైలులో ఉరిశిక్ష కోసం ఎదురుచూస్తున్న ఆఖరి రోజుల్లో భగత్ సింగ్ రాసిన నేను ఎందుకు నాస్తికుడిని అయ్యాను అనే పుస్తకం ఆయన మేధోమథనానికి, హేతువాద దృక్పథానికి సజీవ సాక్ష్యం. దేవుడు, మతం, కర్మ సిద్ధాంతం పేరుతో ప్రజలను మభ్యపెట్టి, అణచివేతను సహించేలా చేస్తున్న వ్యవస్థను ఆయన తీవ్రంగా వ్యతిరేకించాడు. ఒక దేశం స్వేచ్ఛ వాయువులు పీల్చుకోవాలంటే కేవలం వలస పాలకుల నుంచి విముక్తి లభిస్తే సరిపోదని, మతం, మూఢనమ్మకాల మానసిక బానిసత్వం నుంచి కూడా ప్రజలకు విముక్తి కలగాలని ఆయన బలంగా నమ్మాడు.ప్రశ్నించడమే ప్రగతికి మూలం: పాత నమ్మకాలను గ్రుడ్డిగా అంగీకరించడం మానసిక బానిసత్వం. విమర్శనాత్మక ఆలోచన , ప్రశ్నించే తత్వం లేని సమాజం ఎప్పటికీ అభివృద్ధి చెందదు" అని భగత్ సింగ్ స్పష్టం చేశాడు. ఎవరైనా ఒక విషయాన్ని చెబితే, అది తరతరాలుగా వస్తున్న ఆచారమైనా సరే, దానిని తర్కంతో విశ్లేషించిన తర్వాతే అంగీకరించాలని ఆయన యువతకు పిలుపునిచ్చాడు.నేటి సమాజానికి భగత్ సింగ్ స్ఫూర్తి: శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచం అంతరిక్షాన్ని జయిస్తున్న ఈ రోజుల్లో కూడా, మన సమాజం ఇంకా కుల, మత జాడ్యాల్లో, మూఢనమ్మకాల చీకట్లలో మగ్గుతుండటం బాధాకరం. బాబాలు, దొంగ స్వాములు, జ్యోతిష్యం, వాస్తు, చేతబడుల పేరుతో అమాయక ప్రజలు మోసపోతూనే ఉన్నారు. గ్రహణాల పేరుతో భయాలు, పిల్లి ఎదురైతే అపశకునం లాంటి అర్థం లేని నమ్మకాలు ఇంకా ప్రజల మెదళ్లను తొలిచేస్తున్నాయి.ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో భగత్ సింగ్ హేతువాద భావజాలం నేటి యువతకు అత్యంత ఆవశ్యకం. యువత కేవలం ఆయన చిత్రాన్ని తమ టీ-షర్టులపై వేసుకుంటే సరిపోదు, ఆయన ప్రగతిశీల ఆలోచనలను మెదడులో నింపుకోవాలి.మూఢనమ్మకాల నిర్మూలన సంఘం తరపున యువతకు నేను చేసే విజ్ఞప్తి ఒక్కటే.. ప్రతి విషయాన్ని శాస్త్రీయ కోణంలో చూడండి. సమాజంలో వేళ్లూనుకుపోయిన అశాస్త్రీయ విధానాలను సాహసోపేతంగా ప్రశ్నించండి. సైంటిఫిక్ టెంపర్ (శాస్త్రీయ దృక్పథం) అలవర్చుకున్న నాడే భగత్ సింగ్ కలలు కన్న నిజమైన నవసమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. జోహార్ భగత్ సింగ్!మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం తెలంగాణ రాష్ట్ర యూత్ జాయింట్ సెక్రెటరీ గుర్రాల నాగరాజు.

విద్యతోపాటు విలువలు నేర్పాలి

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి -127 పాఠశాలల కరెస్పాండెంట్లు, ఉపాధ్యాయులకు సత్కారం

ముఖ్య అతిదులుగా విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు 27/మీడియా టుడే:

విద్యార్థులకు పాఠ్యాంశాలతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, దేశభక్తిని నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. భువనగిరిలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో ట్రస్మా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు ఆధ్వర్యంలో ఆదివారం గురుపూజోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు సరస్వతీదేవి విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.127 పాఠశాలల ప్రతినిధులకు సన్మానం జిల్లాలోని 17 మండలాలకు చెందిన 127 పాఠశాలల కరస్పాండెంట్లు, ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక బోధనా పద్ధతులను అవలంబించాలని, విద్యార్థుల్లో సృజనాత్మకత, ప్రశ్నించే తత్వం, నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమన్నారు. బడ్జెట్ పాఠశాలల కరస్పాండెంట్ల సమస్యల పరిష్కారానికి అందగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, ట్రస్మా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, గాదె సోమిరెడ్డి, జిల్లా కోశాధికారి వంగూరి పాండు, గౌరవ సలహాదారు మిర్యాల దుర్గప్రసాద్, పట్టణ అధ్యక్షుడు కాటా చిన్నప్ప, ప్రధాన కార్యదర్శి యాదయ్య, రంగారావు, భాగ్యలక్ష్మి, మంజుల, అఖిల తదితరులు పాల్గొన్నారు.

శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంఘం భవనంలో

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు27/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘ భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు తొర్ర విష్ణు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం చేనేత కార్మికుల సంక్షేమం కోసం , బీసీ వర్గాల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణం పోయే వరకు పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారికి భారత రత్న ఇవ్వాలని వారి జయంతి సందర్భంగా సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశామని అన్నారు . చేనేత సహకార సంఘాల అభివృద్ధికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి,గ్రామ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ , మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్ , పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు రచ్చ గోవర్ధన్ , ఉపాధ్యక్షులు గర్దాస్ లింగయ్య , ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్ , డాక్టర్ రచ్చ లేనిన్ , నోముల యాదగిరి , బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ , బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి , చేనేత నాయకులు,కార్మికులు, తదితరులు పాల్గొన్నారు .



ఆలేరులో కొండా లక్ష్మణ్ బాపూజీ111వ జయంతి




ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు27/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు,ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్లు,మల్లెల సరిత శ్రీకాంత్,జట్ట నీరజ సిద్దులు,వాన రాశి మరియమ్మ మార్కు ,పద్మశాలి నాయకులు చింతకింది సిద్ధులు,చింతకింది రంగా,గిరి ప్రసాద్,సిల్క్ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

ముత్యాల పోచమ్మ ఆలయంలో కవ్వంపల్లి ప్రత్యేక పూజలు



ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 27
: ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరి గ్రామంలో కొలువుదీరిన శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం 7వ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధల తో నిర్వహించారు. ఈ వేడుకలకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా పాదయాత్రలో పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులతో కలిసి వార్షికోత్సవ కార్యక్రమాల వివరాలను తెలుసుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, టెంపుల్ చైర్మన్ కోలపురి అనంతగిరి,ప్యాక్స్ చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు, ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, పి. వెంకటి, అంతగిరి వినయ్ కుమార్, భాగ్యలక్ష్మి తో పాటు ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నల్లమల అందాలు-అక్టోపస్ ఆకారంలో కృష్ణమ్మ వంపులు.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి
(సెప్టెంబర్ 27):
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని పాతాళ గంగ గ్రామ శివారులో ఉన్న నల్లమల దట్టమైన అడవుల గుండా కృష్ణానది పారుతూ పర్యాటకులకు కనువిందు చేస్తుంది. ఈ ప్రాంతంలో అన్నది ఆక్టోపస్ ఆకారంలో ప్రవహిస్తుండడంతో దీనికి ఆక్టోపస్ ఫ్యూ పాయింట్ గా పేరు పెట్టారు. శ్రీశైలం వెళ్లే పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు, తప్పనిసరిగా ఈ క్యూ పాయింటును సందర్శించి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. అని అటవీశాఖ అధికారులు వెల్లడించారు.

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు, కోలాటం



మీడియా టుడే. సెప్టెంబర్ 27
కొడిపల్లి: ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని కొడిపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామంలోని బూర్జుల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కుతుబుద్దీన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడంతో పాటు కోలాటం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల అందమైన ముగ్గులను వేశారు. అలాగే కోలాటం కార్యక్రమంలో మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. గ్రామీణ కళలు, సంప్రదాయాలను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమాలను నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో రామారావు హాజరై ముగ్గుల పోటీలను పరిశీలించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో పర్యాటక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను గుర్తించి వాటి అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరాన్ని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ కళలను కాపాడుతూ భవిష్యత్ తరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డు సభ్యుడు చెంబుని రాజు, యు. భూలక్ష్మయ్య, అశోక్, శ్రావణ్, శశి తదితర ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనిలో అవక తవకలు

మండల స్థాయి అధికారి యంత్రాంగంలో తనిఖీలు

చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు వెర్పుల రాజేష్

చిలుకూరు సెప్టెంబర్ 27 (మీడియా టుడే-:)
చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో గ్రామపంచాయతీలో ఆదివారం ఉపాధి హామీ పని పథకంలో తనిఖీలు లో భాగంగా మండల స్థాయి అధికారుల సమక్షంలో గ్రామ సభల నిర్వహించినారు, 7 వార్డు నెంబర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెర్పుల రాజేష్, మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని కొంతమంది నాయకులు కావాలని పక్కదారి పట్టించి నిధుల దుర్వినియోగానికి పడుతున్నారని ఆరోపించారు.అలాగే ఒకే ఇంట్లో మూడు జాబు కార్డులు ఎలా ఉంటాయి అని అన్నారు, ఒక వ్యక్తి ఒక జాబు కార్డు పై 27 వేల రూపాయలు ఎలా డ్రా చేస్తారు అని మండల స్థాయి అధికారులను ప్రశ్నించారు. ఈ విషయంపై మండల స్థాయి అధికారి ఈసీ ప్రసాద్, మాట్లాడుతూ అధికార యంత్రాంగం దర్యాప్తు జరిపి దోషులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. ఈ తనిఖీలు సోషల్ ఆడిట్ గ్రామ సభకు డిఆర్పి తేజ శ్రీ బిఆర్పిలు గోపమ్మ, ఈసీ ప్రసాద్, గౌరవార్డు సభ్యులు గన్న కోటేష్ వర్మ, వేర్పుల రాజేష్, వేమూరి కృష్ణయ్య, మీసాల కిషోర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భాస్కర్ విజయ్, మాజీ సర్పంచ్ గంగా లింగయ్య, వీరయ్య, సాదె నాగేశ్వరరావు , గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, బాబా, వేముల వెంకయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు,

పల్లెర్ల మిశ్రమ చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశం

పద్మశాలి జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు27/మీడియా టుడే:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో పల్లెర్ల మిశ్రమ చేనేత సహకార సంఘ భవనంలో సర్వసభ్య సమావేశం సంఘ అధ్యక్షులు పొడుగు వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు . పల్లెర్ల మిశ్రమ చేనేత సహకార సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం సంఘ భవన ఆవరణలో సహకార పతాకాన్ని ఆవిష్కరించారు . పద్మశాలి జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభించారు . చేనేత సంఘ సభ్యులు వారి సమస్యలను మహాసభ దృష్టికి తీసుకొని వచ్చారు . ఈ సందర్భంగా చేనేత సంఘం అధ్యక్షులు పొడుగు వెంకటేశం మాట్లాడుతూ ఐకమత్యంతో మన సంఘాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు . ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల సహకారంతో అర్హులైన ప్రతి చేనేత కార్మికునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పాలక వర్గ సభ్యుల సహకారంతో కృషి చేస్తానని అన్నారు . ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి భారత రత్న ఇవ్వాలని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు . సమావేశం అనంతరం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చేనేత సహకార సంఘం పాలక వర్గ సభ్యులు సంఘ ఆవరణలో శ్రమదానం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు కందగట్ల వెంకటేశం , కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ , కోశాధికారి సాయిని పురుషోత్తం , సంఘం డైరెక్టర్లు వట్నాల వెంకటేష్ , జంజీరాల సోమయ్య , గుర్రం మల్లేష్ , ఏలూరి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు , రాపోలు శ్వేత వెంకటేష్ , మాజీ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ , మాజీ ఎంపీటీసీ సభ్యులు కస్తూరి ప్రభాకర్ , మాజీ ఉపాధ్యక్షులు సాయిని అశోక్ , మాజీ డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్ , రాపోలు స్వామి , చేనేత నాయకులు ఏలే విశ్వనాథం , గుర్రం నర్సయ్య , గుర్రం నారాయణ , సాయిని వెంకటేష్ , కందగట్ల వెంకయ్య , గుర్రం సంతోష్ , పొడుగు సత్యనారాయణ , గుర్రం సురేష్ , గుర్రం భిక్షపతి , గుర్రం చైతన్య , ఏలూరి లక్ష్మయ్య , కస్తూరి సంజీవ , కస్తూరి సత్యనారాయణ , సాయిని సురేష్ , అకౌంటెంట్ వళ్ళందాస్ రమేష్, తదితరులు పాల్గొన్నారు .

జనవిజ్ఞాన వేదిక ఆరవ జిల్లా మహాసభలు

సూర్యాపేట / హుజూర్ నగర్, సెప్టెంబర్ 27, మీడియా టుడే
జన విజ్ఞాన ఆరవ జిల్లా మహాసభలు హుజూర్ నగర్ పట్టణం లో విశ్వతేజ పాఠశాల నందు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్, రాష్ట్ర బాధ్యులు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు డాక్టర్ అందే సత్యం, ఆత్మీయ అతిథిగా మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్, హుజూర్ నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ తన్నీరు మల్లికార్జునరావు హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ సమాజంలో ఎన్నో కార్యక్రమాలకు సైన్స్ ముందుంటుందని అట్టి సైన్స్ కార్యక్రమాలను ముందుకు తీసుకుపోవటంలో జన విజ్ఞాన వేదిక పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. సమాజంలో పేరుకుపోతున్న మూఢ నమ్మకాలను నిర్మూలించడం విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన సైన్స్ దృక్పథాన్ని పెంపొందించే చెకుముకి పరీక్షలను నిర్వహించడం చెకుముకి పుస్తకాలను ప్రచురించడం వాటిని వివిధ పాఠశాలలకు అందజేయడం, విద్యార్థులు ఎన్నో రంగాలలో ముందుకు తీసుకుపోవటానికి, ఎన్నో కార్యక్రమాలు సైన్స్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం, ఎంతో గొప్ప భావమని తెలియజేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు రెండు సంవత్సరాల జన విజ్ఞాన వేదిక చేపట్టిన కార్యక్రమాలను నివేదిక అందజేశారు. దీనికి హాజరైనటువంటి జనవిజ్ఞాన వేదిక సైన్స్ విజ్ఞానాభిలాషులు వారి సలహాలు సూచనలు అందిస్తూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓయూ జువాలజీలో డాక్టరేట్ అందుకున్న డాక్టర్ క్రాంతి కుమార్ ను పూల మొక్కతో సత్కరించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభలకు వేదిక ఇచ్చినటువంటి విశ్వతేజ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు షేక్ జాఫర్, జిల్లా బాధ్యులు పివి దుర్గాప్రసాద్ దేవరశెట్టి నాగరాజు



మక్బుల్ భాష తల్లాడ రామచంద్రయ్య, మహిళా ప్రతినిధులు, వివిధ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ప్రైవేట్ టీచర్స్ యూనియన్ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

ప్రపంచ పర్యాటక దినోత్సవం

విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు

విద్యార్థులకు బహుమతులు అందజేసిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: సెప్టెంబర్ 27
ప్రపంచ పర్యాటక దినోత్సవం 2026 ను పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని యువ టూరిజం క్లబ్బు విద్యార్థులకు జిల్లా స్థాయిలో వ్యాసరచన పత్రుత్వం చిత్రలేఖనం పాటలు పోటీలు నిర్వహించడం జరిగింది. డిజిటల్ డిజిటల్ ఎజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడ్ డిజైన్ టూరిజం అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలలో జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి ఎంపికైన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అవగాహన కల్పించినా వారిలో సృజనాత్మకను వెలికి తీయడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశం అని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో పర్యాటక రంగం అభివృద్ధిలో ఇప్పుడు ఉన్న యువత సరియైన మార్గ నిర్దేశంలో వారి యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చని తెలియపరిచారు మన జిల్లాలో కీసర రామలింగేశ్వర స్వామి దేవాలయము షామీర్పేట చెరువు కండ్లకోయ ఆక్సిజన్ పార్కు జీనం వ్యాలీ మరికొన్ని ప్రముఖ దేవాలయాలు తో హైదరాబాదుకు చాలా దగ్గరగా ఉండి పర్యాటకులను విశేషంగా ఆకర్షించడానికి మంచి అవకాశాలు ఉన్నాయని ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జిల్లా ఉన్నత అభివృద్ధికి అందరూ సహకరించాలని అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ తెలిపారు. ఆదివారం మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ టూరిజం దినోత్సవం లో భాగంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు నేరేడుమెట్ మరియు ఇతర జిల్లా పరిషత్ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆదిలాబాద్ ఫైన్ ఆర్ట్స్ పాఠశాల నుండి విద్యార్థులు తయారు చేసిన కాన్వాస్ పెయింటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 9 10 తరగతిలో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభాపాటవాలు చూపిస్తూ పెయింటింగ్స్ పర్యావరణము టూరిజం వంటి అంశాలపై ప్రదర్శించిన చిత్రకళ అత్యంత అద్భుతంగా ఉన్నట్లు అందరూ కొనియాడారు. భవిష్యత్తులో జిల్లాలో గల పర్యాటక ప్రాంతాల ను చిత్రకళలో తయారు చేసి వాటిని రాష్ట్రస్థాయిలో హార్ట్ గ్యాలరీలలో ప్రదర్శించే విధంగా తగిన తర్ఫీదును ఇప్పించవలసినదిగా సంబంధిత ప్రిన్సిపాల్ కు అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం పోటీలో పాల్గొన్న అందరు విద్యార్థులకు పరమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు అదనపు కలెక్టర్ యొక్క చిత్రపటాన్ని గీసి విద్యార్థులు ఆయనకు బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం నోడల్ అధికారి సాంబశివరావు, జిల్లా విద్యాధికారిని రేణుక, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కిషన్, టూరిజం అధికారి దామోదర్, లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్, డిపిఎం అభిలాష్ రావు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కాలేజీల ప్రిన్సిపాల్స్ విద్యార్థుల్ని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడే ప్రపంచ రేబిస్ దినోత్సవం

కుక్క కాటును తేలికగా తీసుకోవద్దు-సకాలంలో చికిత్సతో రేబిస్‌ను నివారించవచ్చు.

టీకా -- అవగాహన -- జాగ్రత్తలే రక్షణ-పాలెం వైద్యాధికారి డాక్టర్ ఎం. ప్రియాంక.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి
(సెప్టెంబర్ 27):
ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28వ తేదీన ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. రేబిస్ వ్యాధికి వ్యాక్సిన్ అభివృద్ధికి మార్గం సుగమం చేసిన ప్రముఖ శాస్త్రవేత్త లూయా పాశ్చర్(ప్రాన్స్) గారి జ్ఞాపకార్థం ఆయన వర్ధంతి రోజైన సెప్టెంబర్ 28న ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. రేబిస్‌పై ప్రజల్లో అవగాహన పెంచడం, కుక్కలకు టీకాలు వేయించడం, జంతువుల ద్వారా మనుషులకు వ్యాధి వ్యాప్తిని అరికట్టడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం.2026 సంవత్సరానికి ప్రపంచ రేబిస్ దినోత్సవం థీమ్ "స్ట్రెంగర్ తొగెథెర్ ". రేబిస్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలు, వైద్య సిబ్బంది, పశువైద్యులు, ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ థీమ్ తెలియజేస్తోంది.ఈ సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం. ప్రియాంక మాట్లాడుతూ రేబిస్ ఒక తీవ్రమైన వైరల్ వ్యాధి అని, ముఖ్యంగా సోకిన జంతువుల కాటు లేదా గీతల ద్వారా మనుషులకు వ్యాపిస్తుందని తెలిపారు. కుక్కలు ప్రధాన వ్యాప్తి కారకాలు కాగా, పిల్లులు, కోతులు, గబ్బిలాలు తదితర క్షీరదాల ద్వారా కూడా వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు.

రేబిస్ వ్యాధి లక్షణాలు


ప్రారంభ దశలో జ్వరం, తలనొప్పి, నీరసం, శరీర నొప్పులు, అస్వస్థత వంటి లక్షణాలు కనిపించవచ్చని తెలిపారు. వ్యాధి ముదిరినప్పుడు నీటిని మింగడంలో ఇబ్బంది, నీటిని చూసినా లేదా గాలి తగిలినా భయం/అసౌకర్యం (హైడ్రోఫోబియా), ఆందోళన, ప్రవర్తనలో మార్పులు, నాడీ సంబంధిత లక్షణాలు కనిపించవచ్చని వివరించారు.రేబిస్ లక్షణాలు బయటపడిన తర్వాత వ్యాధి అత్యంత ప్రమాదకరంగా మారుతుంది. అందువల్ల కుక్క కాటుపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కుక్క కాటుకు సంబంధించి జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మరియు జిల్లా ఆసుపత్రి నందు రేబిస్ వ్యాక్సిన్ వ్యాధి తీవ్రతను బట్టి ఎన్ని డోసులు అవసరమైతే అన్ని ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కుక్క కరిచిన ప్రదేశంలో దాదాపు 15 నిమిషాల పాటు నీరు పైనుంచి ధారగా పోస్తూ/లేదా నల్ల కింద శుభ్రంగా సబ్బుతో కడగాలని అలాగే గాయానికి ఏ విధమైన కుట్లు వేయడం గానీ పట్టీ కట్టడం గాని పసరు నూనె పసుపు మొదలగు వాటిని గాయం పైన/పూయవద్దని చేయవద్దని మరియు మోటు వైద్యాన్ని ఆకుపసర్లను నమ్మి వాణాల మీద తెచ్చుకోవద్దని సూచించారు.



రైతులకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలి

రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం.

పంటలు ఎండుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.-బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి
(సెప్టెంబర్ 27):
రైతులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని న్యాయం జరిగే వరకూ పోరాడుతామని రైతుల పంటలు ఎండుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, మాజీ మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆది వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మారెడ్డిల తో కలిసి ఆదివారం నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని దేశ ఇటిక్యాల లో పంటలను పరిశీలించారు. రైతుల వేసిన పత్తి మినుములు మొక్కజొన్న పంటల పరిస్థితిని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.రైతులకు న్యాయం జరిగే వరకూ ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. నీరు లేదు, కరెంటు లేదని, పంటలు ఎండిపోయాయని రైతులు వాపోతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు తమ సమస్యలను కేటీఆర్ తో ఏ కరువు పెట్టారు. మూడు నెలలుగా పంటలకు సాగునీరు సక్రమంగా అందడం లేదని, విద్యుత్ సరఫరా కూడా అంతంత మాత్రమే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం ఐదున్నరకు విద్యుత్తు నిలిచిపోతుందని, తిరిగి ఉదయం వస్తుందో లేదో తెలియని పరిస్థితి ఉందని రైతులు కేటీఆర్ కు వివరించారు. లక్షల్లో పెట్టుబడి పెట్టి చేతికి అందాన్ని పంటను చూసి రైతులు కన్నీరు మునీరు అయ్యారు. ప్రస్తుతం ఎండిపోయిన పంటలో పశువుల మేతకు కూడా పనికిరాని పరిస్థితి ఆవేదన వ్యక్తం చేశారు పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నని యూరియా కోసం కూడా ఇబ్బందులు పడ్డామని రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను కేటీఆర్ కు తెలిపారు. యూరియా కోసం యాప్ లో నమోదు చేసుకోవాలంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రైతులు తమ గోడును కేటీఆర్ కు విన్నవించుకున్నారు.

ఉద్యమకారుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం: ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు27/మీడియా టుడే:
యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బీర్ల అయిలయ్య తెలంగాణ ఉద్యమ చరిత్రను, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని, తెలంగాణ ప్రజల ఆకాంక్షను ప్రపంచానికి చాటి చెప్పడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులు తమ జీవితాలను, సమయాన్ని, శక్తిని ధారపోశారని పేర్కొన్నారు. ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ప్రతి ఒక్క ఉద్యమకారుడి సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీర్ల అయిలయ్య అన్నారు.

టీయూడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు



నారాయణఖేడ్: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీయూడబ్ల్యూజేఎఫ్) నారాయణఖేడ్ నియోజకవర్గ నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజేఎఫ్ మూడో మహాసభలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నారాయణఖేడ్ టీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడిగా పుట్టి సంజీవ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బిరదర్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా కైసర్ ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే సంజీవరెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నూతన కార్యవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యలు, సామాజిక అంశాలను ప్రజల దృష్టికి తీసుకురావడంలో మీడియా మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఎఫ్ నాయకులు, జర్నలిస్టులు, నూతన కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదం

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 26 న్యూస్






: కాలనీలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలు పేదలు, వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఆదివారం శేషాద్రి నగర్ కాలనీ రోడ్ నంబర్ 5లో అసోసియేషన్ అధ్యక్షులు కాసా సోమయ్య ఆధ్వర్యంలో, బి.ఎన్.రెడ్డి ఛ్రూంగి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ఛ్రూంగి శిరీష్ నేతృత్వంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత రోజుల్లో వైద్యం ఖరీదైన వ్యవహారంగా మారిందని, దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పేద ప్రజలకు స్థానికంగా నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు అందించిన నిర్వాహకులను ఆమె అభినందించారు.
ఈ శిబిరంలో 200 మందికి పైగా ప్రజలు పాల్గొని వివిధ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ ఛ్రూంగి శిరీష్ కుమార్ ఆధ్వర్యంలోని వైద్య బృందం బీపీ, +=దీ, దీవీ× పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఈసీజీ, పల్మనరీ ఫంక్షన్ టెస్టులు నిర్వహించింది.కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాదర్ గుల్, డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జి. రాజు దశదిన కర్మకు హాజరైన బండి రమేష్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27 (మీడియా టుడే ప్రతినిధి)




టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం గారి డ్రైవర్ జి. రాజు దశదిన కర్మ కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ హాజరై జి. రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బండి రమేష్ జి. రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జి. రాజు ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుష్ప రెడ్డి, గాలి బాలాజీ, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కృష్ణ రాజ్‌పుత్, శ్రీకాంత్ పటేల్, శివ చౌదరి, వాసు, డివిజన్ అధ్యక్షులు నాగార్జున, శివగౌడ్, రాజేష్ గౌడ్, అరవింద్ రెడ్డి, మహిళా నాయకురాళ్లు రమాదేవి, స్వరూప గౌడ్, బండి సుధ, జ్యోతి, కృష్ణవేణి తదితరులు పాల్గొని జి. రాజుకు నివాళులర్పించారు.

నాదర్గుల్‌లో ఘనంగా గణపతి లడ్డూ వేలం

రూ.3.23 లక్షలకు గణనాథుని లడ్డూను కైవసం చేసుకున్న పన్నాల కృష్ణారెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి)
సెప్టెంబర్ 26 న్యూస్ :



జీహెచ్ఎంసీ 57వ డివిజన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నవచైతన్య యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ గణనాథుని చేతిలోని పవిత్ర లడ్డూకు ఘనంగా వేలం నిర్వహించారు.ఈ లడ్డూ వేలంలో భక్తులు ఉత్సాహంగా పాల్గొనగా, పన్నాల కృష్ణారెడ్డి రూ.3,23,000లకు (మూడు లక్షల ఇరవై మూడు వేల రూపాయలు) గణనాథుని లడ్డూను కైవసం చేసుకున్నారు. వేలం కార్యక్రమం సందర్భంగా భక్తుల్లో ఉత్సాహం నెలకొంది.లడ్డూను కైవసం చేసుకున్న పన్నాల కృష్ణారెడ్డి మాట్లాడుతూ, గణనాథుని ఆశీస్సులు నాదర్గుల్ గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నవచైతన్య యూత్ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గణపతి లడ్డూ వేలం భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 111వ జయంతి వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న తొర్రూరు మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజినీరాజశేఖర్



తొర్రూర్,సెప్టెంబర్ 27 (మీడియా టుడే)
తొర్రూరు స్థానిక గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 111వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా తొర్రూరు మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజినీరాజశేఖర్. పాల్గొని బాపూజీ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సోమ రజినీరాజశేఖర్ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు.

బాపూజీ ఆశయాలు -- ప్రజా జీవితానికి మార్గదర్శకం...
బాపూజీ గారి ఆశయం అంటే కేవలం ప్రత్యేక తెలంగాణ సాధన మాత్రమే కాదని, ప్రతి సామాన్యుడికి గౌరవం, ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, అణగారిన వర్గాలకు న్యాయం, ప్రజలకు హక్కులు మరియు సమాజంలో సమానత్వం కల్పించాలనే విస్తృతమైన ప్రజా దృక్పథమని అన్నారు.బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ, విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక గౌరవం వంటి రంగాల్లో ప్రతి వర్గం ముందుకు రావడానికి అవకాశాలు కల్పించాలనే ఆలోచన బాపూజీ ఆశయాల్లో ముఖ్యమైన భాగమని పేర్కొన్నారు.పదవులు శాశ్వతం కావు...ఆశయాలు శాశ్వతం.అధికారం ఒక అవకాశం...ప్రజాసేవ ఒక బాధ్యత.అనే స్ఫూర్తిని బాపూజీ గారి జీవితం మనకు అందిస్తుందని అన్నారు.1969 తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రత్యేక తెలంగాణ కోసం నిలబడిన ఆయన త్యాగం, నమ్మిన సిద్ధాంతం కోసం పదవిని సైతం పక్కన పెట్టగల రాజకీయ నిబద్ధతకు ఉదాహరణగా నిలిచిందని పేర్కొన్నారు.అలాగే ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ, ప్రజల సమస్యలపై గళమెత్తడం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడడం, వెనుకబడిన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే ఆలోచనలను ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలు నేటి ప్రజా జీవితానికి కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకత్వమే బాపూజీకి నిజమైన నివాళి...ప్రజాప్రతినిధిగా పదవి అనేది కేవలం హోదా కాదని, ప్రజల మధ్య ఉండటం, వారి సమస్యలను వినడం, సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులను సమన్వయం చేయడం, ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాసేవలో ముఖ్యమైన బాధ్యతలని తెలిపారు.తొర్రూరు పట్టణ అభివృద్ధితో పాటు ప్రతి వార్డులోని ప్రజల అవసరాలను గుర్తించి, అభివృద్ధి--సంక్షేమం--సామాజిక న్యాయం అనే మూడు అంశాలకు ప్రాధాన్యతనిస్తూ తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.యువత బాపూజీ గారి జీవితాన్ని చదివి, ఆయనలోని త్యాగం, ధైర్యం, నిబద్ధత, పోరాట స్ఫూర్తి, ప్రజాసేవా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.బాపూజీ ఆశయాలు మా స్ఫూర్తి...ప్రజల హక్కులు మా బాధ్యత...సామాజిక న్యాయం మా సంకల్పం...ప్రజాసేవే మా నిరంతర ప్రయాణం.అని పేర్కొంటూ కొండా లక్ష్మణ్ బాపూజీ గారి ఆశయాలను ఆచరణలో ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.కార్యక్రమంలో కన్వీనర్ గడ్డం ఈశ్వరయ్య , కస్తూరి పులేందర్ ,బుధారపుశీను, డాక్టర్ కూరపాటి రాధిక రమేష్, సీడబ్ల్యూసీ చైర్మన్ నాగవాణి, కౌన్సిలర్స్ భూసాని జయమ్మఉప్పలయ్య, పద్మకిషన్ నాయక్ , డాక్టర్ రాజు, డాక్టర్ బిక్షపతి, సోమ శేఖర్, వనం మోహన్, కూరపాటి సోమయ్య, ఉమేష్, చిట్యాల శంకర్, ఎనగందుల సంతోష్, గుండాల నరసయ్య, సిరి శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.

బాపూజీ త్యాగాలకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవం

దండి లక్ష్మి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే
సిద్దిపేట జిల్లా సెప్టెంబర్ 27 :
హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్ పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బాపూజీ చిత్రపటానికి కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా దండి లక్ష్మి మాట్లాడుతూ.. తెలంగాణ కోసం పదవులను త్యజించిన బాపూజీ సేవలు చిరస్మరణీయమన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన 1969 తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవిని సైతం వదులుకుని ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారని తెలిపారు. మలిదశ ఉద్యమంలోనూ వృద్ధాప్యాన్ని లెక్కచేయకుండా తెలంగాణ సాధనకు కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరును ఉద్యాన విశ్వవిద్యాలయానికి పెట్టి గౌరవించిందన్నారు.వైస్‌చైర్‌పర్సన్ చిత్తారి పద్మ మాట్లాడుతూ.. బాపూజీ జీవితం ప్రజా సేవ, సామాజిక న్యాయం, తెలంగాణ ఉద్యమానికి అంకితమైందన్నారు. ఆయన ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పదవులను సైతం త్యజించిన బాపూజీ త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. తొలి, మలిదశ ఉద్యమాల్లో ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.కార్యక్రమంలో



కౌన్సిలర్లు చెన్నవేని అనూష, బొలిశెట్టి రాజు, సావుల మంజుల, పూదరి వరప్రసాద్, కేశవేని రమేష్, వైద్యం కిరణ్ ప్రసాద్, వాల సుప్రజ, బత్తుల స్వరూప, కోఆప్షన్ సభ్యుడు ఎం.డి. హసన్, మున్సిపల్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

గడ్డిపల్లిలో భాగస్వామ్య గ్రామీణ విశ్లేషణ

రైతుల సమస్యలపై అవగాహన



గడ్డిపల్లి, సెప్టెంబర్27: మీడియా టుడే:
గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో సెయింట్ థెరిస్సా కళాశాల ఫర్ ఉమెన్, ఏలూరు (అటానమస్) బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థుల ఆధ్వర్యంలో భాగస్వామ్య గ్రామీణ విశ్లేషణ (పి ఆర్ ఏ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పటాన్ని రూపొందించి, గ్రామంలోని వ్యవసాయ, సామాజిక సమస్యలను గుర్తించి వాటిపై రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు ఎదుర్కొంటున్న కూలీల కొరత, కోతుల బెడద, ఒకే పంట సాగు, వరి పంటలో గాల్ మిడ్జ్, బ్లాస్ట్, బ్యాక్టీరియల్ లీఫ్ బ్లైట్ (బి ఎల్ బి) వంటి సమస్యలను గుర్తించారు. అలాగే గ్రామానికి సంబంధించిన కొత్త అంగన్‌వాడీ భవనం, రహదారి సమస్యలు, అధిక పునరుద్ధరణ వ్యయం వంటి ఇతర సమస్యలను కూడా చర్చించారు. గుర్తించిన సమస్యలకు రైతుల సూచనలు, విద్యార్థుల అవగాహనతో సాధ్యమైన పరిష్కార మార్గాలను వివరించారు.కార్యక్రమంలో 15 మంది రైతులు పాల్గొని తమ అనుభవాలను, సమస్యలను విద్యార్థులతో పంచుకున్నారు .ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి గారు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. నాగమణి గారు, అలాగే పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గారు పాల్గొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్తలు ఎ. కిరణ్ గారు, సి హెచ్. నరేష్ గారు, డి. ఆదర్శ్ గారు, డాక్టర్ పి. అక్షిత్ గారు పాల్గొని రైతులకు, విద్యార్థులకు పలు సూచనలు మరియు సలహాలు అందించారు. గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో గ్రామ సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించడం ద్వారా ఈ పి ఆర్ ఏ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.


కండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా

మేడ్చల్--మల్కాజిగిరి, సెప్టెంబర్ 27:
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఆచార్య కండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) రైహైజాన్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, కండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు విశేష సేవలుఈ సందర్భంగా కండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధన, సామాజిక అభ్యున్నతి, ప్రజా సంక్షేమం కోసం చేసిన సేవలను అధికారులు స్మరించుకున్నారు.అధికారులు, రజక సంఘం ప్రతినిధుల పాల్గొనడంకార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి. ఝాన్సీ రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావుతో పాటు పలువురు జిల్లా అధికారులు, రజక సంఘం ప్రతినిధులు పాల్గొనగంగా కండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు మేడ్చల్--మల్కాజిగిరి, సెప్టెంబర్ 27: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఆచార్య కండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) రైహైజాన్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, కండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు విశేష సేవలుఈ సందర్భంగా కండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధన, సామాజిక అభ్యున్నతి, ప్రజా సంక్షేమం కోసం చేసిన సేవలను అధికారులు స్మరించుకున్నారు.అధికారులు, రజక సంఘం ప్రతినిధుల పాల్గొనడంకార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి. ఝాన్సీ రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావుతో పాటు పలువురు జిల్లా అధికారులు, రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం దమ్మాయిగూడలోని పద్మశాలి టౌన్‌షిప్‌లో ఉన్న కండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి టి. ఝాన్సీ రాణి పూలమాల వేసి నివాళులర్పించారు. సహాయ బీసీ అభివృద్ధి అధికారులు గంగాధర్, బి. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్, భూదాన్ భూములను పేదలకు పంపిణీ చేయాలి


తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్

మీడియా టుడే న్యూస్
సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్
సెప్టెంబర్ 27



హైదరాబాద్, రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఉన్న అసైన్డ్, ప్రభుత్వ, భూదాన్ భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. ఎర్రవెల్లి గ్రామంలోని సర్వే నంబర్ 325 పరిధిలోని 388 ఎకరాల అసైన్డ్ భూమిని 400 మంది పేదలకు పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని ఆయన స్వాగతించారు.రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్, ప్రభుత్వ భూములను గుర్తించేందుకు ఐఏఎస్ అధికారిణి దేవసేన సారథ్యంలో ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ అన్ని జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి అన్యాక్రాంతమైన భూములను గుర్తించాలని కోరారు. ముఖ్యంగా రాజకీయ నాయకుల అక్రమ ఆక్రమణల్లో ఉన్న భూములను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

హిమాయత్‌నగర్‌లో ఘనంగా ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' వీక్షణ



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ సెప్టెంబర్ 27
హిమాయత్‌నగర్,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించే 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని ఆదివారం హిమాయత్‌నగర్ బూత్ నం. 5లో బీజేపీ నాయకుడు నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. ప్రధాని మోదీ 138వ ఎపిసోడ్ ప్రసంగాన్ని ఈ సందర్భంగా శ్రద్ధగా ఆలకించారు.ఈ సందర్భంగా నర్సింగ్ గౌడ్ మాట్లాడుతూ... ప్రతి నెలా చివరి ఆదివారం ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని ప్రతి బూత్ స్థాయిలో క్రమం తప్పకుండా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ దేశ ప్రజలతో పంచుకునే స్ఫూర్తిదాయక ఆలోచనలు, వికాస సందేశాలను బూత్ స్థాయిలోని ప్రతి ఇంటికీ చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్యంగా మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతూ, పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గోపిశెట్టి ప్రమోద్, ధీరేందర్ బియాని, వంశీ, భాను, అపేక్ష, బ్రిజేష్ జైస్వాల్, సాగర్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- నృత్యాంజలి కూచిపూడి నాట్యాలయం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు

- కూచిపూడి నృత్య ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు

- శ్రీన్వితా కాసోజుకు బహుమతి అందజేత



మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 27:

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు--2026ను హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. డంపేటి అనిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నృత్యాంజలి కూచిపూడి నాట్యాలయం విద్యార్థులు, కళాకారులు కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.నాట్యాలయం గురువు కె. రాజేశ్వరి మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు, ఆశయాలను స్మరించుకుంటూ ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన శ్రీన్వితా కాసోజుకు బహుమతి అందజేసి అభినందించారు.సంప్రదాయ నృత్యకళ ద్వారా కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను, ఆశయాలను స్మరించుకోవడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, కళాకారులను వారు అభినందించారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా దేశగాని నాగరాజుగౌడ్

జనగామ జిల్లా కొడకండ్ల, మీడియా టుడే సెప్టెంబర్ 27:



కొడకండ్ల గౌడ సంఘం అధ్యక్షుడిగా దేశ గాని నాగరాజుగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రోజు గౌడ కమ్యూనిటీ భవనంలో గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా సభ్యుల ందరూ హాజరై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పల్లె ఉప్పలయ్య, దూలం సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా నర్మెట ఉప్పలయ్య గౌడ్, కోశాధికారి కారుపోతుల దయానంద్, డైరెక్టర్లు గా కోల వెంకటయ్య, కూటికంటి సమ్మయ్య, పనస అయిలయ్య, దేశగాని వెంకటయ్య, ఎరుకల సైదులు, నర్మెట ఉపేందర్ ం/శీ నర్సయ్య, దుపాటి వెంకన్న, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు అధ్యక్షుడు నాగరాజుగౌడ్ ధన్యవాదాలు తెలిపారు. సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఎల్లమ్మబండలో అభి జుఎ మోటార్స్ షోరూమ్ ప్రారంభం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 27 (మీడియా టుడే ప్రతినిధి):



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో నూతనంగా ఏర్పాటు చేసిన అభి జుఎ మోటార్స్ షోరూమ్ను గూజా చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై, తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా షోరూమ్ నిర్వాహకులకు శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ గౌడ్, జిల్లా గణేష్, వీణ ఇబ్రహీం, నరసింహ చారి, అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

లయన్స్ ఐ హాస్పిటల్ అధ్యక్షుడు మీలా మహదేవ్



సూర్యాపేట, సెప్టెంబర్ 27 (మీడియా టుడే) :


ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వ్యాపారవేత్త, లయన్స్ ఐ హాస్పిటల్ అధ్యక్షుడు మీలా మహదేవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లయన్స్ ఐ హాస్పిటల్‌లో మలక్‌పేట యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి పరీక్షలతో పాటు షుగర్, బీపీ, 2డీ ఎకో, ఈసీజీ, లిపిడ్ ప్రొఫైల్, గుండె, స్త్రీ, ఎముకలు, రక్తనాళాలు, సాధారణ వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కె.వి. ప్రసాద్, వైస్ గవర్నర్లు కోడె సతీష్, గుడిపూడి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాధి, కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, సెక్రటరీ పెండం చంద్రశేఖర్, ట్రెజరర్ సి.హెచ్. శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ మిరియాల సుధాకర్, వైస్ చైర్మన్ తోట శ్యాంప్రసాద్, పీఆర్వో రాచర్ల కమలాకర్, ప్రెసిడెంట్ యాదగిరి, చిలుముల సైదిరెడ్డి, మేనేజర్ తల్లాడ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి కోర్టు నూతన బిల్డింగ్ నిధుల మంజూరు కోసం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి స్థానిక న్యాయవాదుల వినతి

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

న్యాయవాదులకు సహకరించిన మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నామాల ఆనంద్ కుమార్



మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 27

కల్వకుర్తి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆదివారం స్థానిక మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తో కలిసి ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పులబోకెను అందజేసి,శాలువాతో ఘనంగా ఆయనను సత్కరించారు. కల్వకుర్తి కోర్టు నూతన బిల్డింగ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించాలని స్థానిక న్యాయవాదులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే స్థానిక ఆర్ అండ్ బి ఎస్.సి తో ఫోన్లో మాట్లాడి నూతన కోర్టు బిల్డింగ్ నిర్మాణ పనుల ప్రతిపాదనలు అడిగి తెలుసుకున్నారు. అలాగే బిల్డింగ్ నిర్మాణ ప్రతిపాదనలను త్వరలో తనకు అందజేయాలని ఆదేశించారు. లా విభాగం ప్రిన్సిపల్ సెక్రెటరీ తో మాట్లాడి బిల్డింగ్ నిర్మాణానికి తనవంతుగా సహకరిస్తానని తెలిపారు. ఏది ఏమైనా అతి తొందరలో కోర్టు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి కృషి చేయాలని న్యాయవాదులను కోరారు.. ఈ కార్యక్రమంలో కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. మల్లేష్, ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్, ఉపాధ్యక్షుడు నాగరాజు, సీనియర్ న్యాయవాదులు వెంకట్ రెడ్డి, చిందం కృష్ణయ్య, భాస్కర్ రెడ్డి, వెంకట్ రమణ, లక్కన్ రాజు, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కోసం పదవినే త్యజించిన బాపూజీ

నాయకుల ఘన నివాళి



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా,హుస్నాబాద్ మండలం, సెప్టెంబర్ 27 :

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం తెలంగాణ ప్రజల హక్కుల కోసం సాగిన నిరంతర పోరాటానికి ప్రతీక అని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని దేశం కోసం పోరాడిన ఆయన, అనంతరం తెలంగాణ ప్రాంత ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం బాపూజీ చేసిన పోరాటాన్ని నాయకులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంతో పాటు మలి దశ ఉద్యమంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారని, ప్రత్యేక రాష్ట్రం కోసం తన రాజకీయ పదవులను సైతం పక్కన పెట్టారని తెలిపారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యజించడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.బాపూజీ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని నాయకులు తెలిపారు. పదవులు, రాజకీయ ప్రయోజనాల కంటే ప్రజల ప్రయోజనాలకే ఆయన అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. తెలంగాణ కోసం ఆయన చేసిన పోరాట ఫలితాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే పద్మశాలి సమాజం, చేనేత కార్మికుల అభ్యున్నతికి బాపూజీ చేసిన సేవలను నాయకులు గుర్తు చేశారు. పద్మశాలి సమాజాన్ని సంఘటితం చేయడంతో పాటు చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వారి సంక్షేమం కోసం కృషి చేశారని అన్నారు. సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.బాపూజీ సేవలకు గుర్తింపుగా ఆయన పేరును పలు సంస్థలకు పెట్టడాన్ని నాయకులు ప్రస్తావించారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఆయన పేరుతో కొనసాగుతుండటం ఆయన సేవలకు లభించిన గౌరవానికి నిదర్శనమని అన్నారు. చేనేత రంగానికి సంబంధించిన హైదరాబాద్‌లోని సంస్థకు కూడా ఆయన పేరు పెట్టడం ద్వారా బాపూజీ సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బాపూజీ చేసిన త్యాగాలు, పోరాటాలను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పద్మశాలి సంఘం నాయకులు అన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం, తెలంగాణ కోసం పోరాడిన బాపూజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాల సాధన, సామాజిక న్యాయం, చేనేత కార్మికుల సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేయడమే బాపూజీకి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ వైర్‌పర్సన్ చిత్తారి పద్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. వెంకటరమణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్న రాజు, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు బూర్ల రాజయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పద్మశాలి సేవా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళిత యువకులపై పోలీసుల దాడి హేయం

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి తీవ్ర ఆగ్రహం

?యాదగిరిగుట్ట మండలం సైదాపురం ఘటనను తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్

బాధితులకు పరామర్శ.. పార్టీ అండగా ఉంటుందని భరోసా



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు27/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ?యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన దళిత యువకులపై పోలీసులు విచక్షణారహితంగా భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆదివారం బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి మనోధైర్యం కల్పించి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు దళితులపై దౌర్జన్యానికి దిగడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సైదాపురంలో అసలు ఏం జరిగింది? ?గణేష్ నిమజ్జనం శోభాయాత్ర సందర్భంగా సైదాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ దళిత యువకులు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాటలు పెట్టుకుని డ్యాన్స్ చేశారు. దీనిని జీర్ణించుకోలేని స్థానిక కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, హుటాహుటిన శోభాయాత్ర వద్దకు చేరుకున్న యాదగిరిగుట్ట పోలీసులు 9 మంది దళిత యువకులను బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్టేషన్‌లో యువకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ చితకబాదారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ?భువనగిరి ఎస్పీకి ఫిర్యాదు -- బాధితులకు అండగా కల్లూరి:?విషయం తెలుసుకున్న కల్లూరి రామచంద్రారెడ్డి తక్షణమే స్పందించి, తన అనుచరులతో పాటు బాధితులను యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ వద్దకు పంపించి, దాడికి పాల్పడిన పోలీసులపై ఫిర్యాదు చేయించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసుల దెబ్బలు, బెదిరింపులతో గ్రామంలో భయాందోళనల మధ్య బిక్కుబిక్కుమంటున్న బాధిత దళిత యువకులను, వారి కుటుంబ సభ్యులను ఆదివారం ఉదయం కల్లూరి రామచంద్రారెడ్డి స్వయంగా పరామర్శించారు. జరిగిందంతా అడిగి తెలుసుకుని, వారికి కొండంత ధైర్యాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా కల్లూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ --- "పాటలు పెట్టుకుని డ్యాన్స్ చేసినంత మాత్రానికే దళిత యువకులపై లాఠీఛార్జ్ చేస్తారా? రాజకీయ కక్షసాధింపు చర్యలను బిఆర్ఎస్ పార్టీ సహించదు. పార్టీ జెండా మోస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి బిఆర్ఎస్ రక్షణగా ఉంటుంది. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు చట్టపరంగా, రాజకీయంగా పోరాడతాం" అని స్పష్టం చేశారు.

విద్యార్థినులను ఎలుకలు కరిస్తే పరామర్శించడం కూడా రాజకీయమేనా

నరేందర్ పవర్ వ్యాఖ్యలకు -బీఆర్ఎస్ మండల పార్టీ కో-ఆర్డినేటర్ దేశగాని సతీష్ గౌడ్ ఘాటు కౌంటర్



పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే సెప్టెంబర్ 27:

పాలకుర్తి గురుకుల పాఠశాలలో విద్యార్థినులను ఎలుకలు కరిచి గాయపరిచిన ఘటనపై బాధిత విద్యార్థులను పరామర్శించి, వారి తల్లిదండ్రులకు మనోధైర్యం కల్పించేందుకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెళ్లడం కూడా రాజకీయమేనా? అని బీఆర్ఎస్ మండల పార్టీ కో-ఆర్డినేటర్ దేశగాని సతీష్ గౌడ్ ప్రశ్నించారు.నరేందర్ పవర్ ముందు అసలు విషయం అర్థం చేసుకోవాలి. విద్యార్థుల సమస్యను పరిశీలించడానికి వెళ్లిన దయాకర్‌రావు ఎవరిపై వ్యక్తిగత విమర్శలు చేయడానికి వెళ్లలేదు. ఎలుకలు కరిచిన విద్యార్థుల పరిస్థితిని తెలుసుకో వడానికి, వారికి ధైర్యం చెప్పడానికి, తల్లిదండ్రులకు అండగా నిలవడానికి, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి వెళ్లారు.అలాంటి సమయంలో విద్యార్థుల భద్రతను పరిశీలిం చేందుకు వచ్చిన నాయకుడిని అడ్డుకునేందుకు పోలీసులను మోహరించి పాఠశాల గేట్లకు తాళాలు వేయడం మరింత విద్దూరంగా ఉందని సతీష్ గౌడ్ అన్నారు. "పిల్లలను ఎలుకలు కరిస్తే మాట్లాడొద్దా? బాధిత విద్యార్థులను పరామర్శిం చొద్దా?వారి తల్లిదండ్రులకు మనోధైర్యం కల్పించొద్దా?సమస్యను పరిశీలిం చడానికి వెళ్లొద్దా?విద్యార్థుల భద్రతపై ప్రభుత్వాన్ని ప్రశ్నించొద్దా?"ఇవన్నీ రాజకీయాలైతే.. విద్యార్థుల భద్రత కోసం ప్రశ్నించడం మా బాధ్యతే అని సతీష్ గౌడ్ స్పష్టం చేశారు.నరేందర్ పవర్ దయాకర్‌రావు పై రాజకీయ విమర్శలు చేయడం కంటే ముందుగా, విద్యార్థినులను ఎలుకలు కరిచే పరిస్థితి ఎందుకు వచ్చిందో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని సూచించారు. సమస్యను ప్రశ్నించిన వారిపై ఎదురుదాడి చేయడం వల్ల విద్యార్థుల సమస్య పరిష్కారం కాదన్నారు."విద్యార్థుల గాయాల కంటే రాజకీయ విమర్శలే ముఖ్యమా? విద్యార్థుల భద్రతపై ప్రశ్నించే గొంతును అడ్డుకోవడానికి గేట్లు మూసేయవచ్చు.. కానీ విద్యార్థుల సమస్యను ప్రజల నుంచి దాచలేరు. పిల్లలకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యతను గుర్తు చేయడం ప్రతిపక్షం బాధ్యత." అని సతీష్ గౌడ్ అన్నారు.గురుకులాల్లో పారిశుద్ధ్యం, విద్యార్థుల భద్రత, వైద్య సదుపాయాలు, కనీస వసతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు."నరేందర్ పవర్ కి మా ప్రశ్న ఒక్కటే---విద్యార్థులను ఎలుకలు కరిచినప్పుడు వారి పక్షాన నిలబడటం రాజకీయమా?లేకఆసమస్యనుపట్టించుకోకుండా ఉండటమేనా?"

జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇళ్ళ స్థలాలు

ఎమ్మెల్యే సంజీవరెడ్డి -కొత్త వారందరికీ ప్లాట్లు, ఇందిరమ్మ ఇండ్లు

ఇదివరకే మంజూరు అయిన వారికి ఇళ్ళ బిల్లులు -కాలనీల్లో మౌలిక సదుపాయాలు



సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులందరిని ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. జర్నలిస్టులను సన్మానించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి జర్నలిస్టుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్:

ఖేడ్ నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తూ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయడంతోపాటు ఇదివరకు మంజూరు అయిన వారికి బిల్లులు అందేలా చూస్తానని ఎమ్మెల్యే డా.సంజీవరెడ్డి తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మూడవ మహాసభలు, డివిజన్ నూతన కార్యవర్గ ఎన్నిక అనంతరం నియోజకవర్గంలోని జర్నలిస్టులు ఆదివారం ఎమ్మెల్యేతో క్యాంపు కార్యాలయంలో సమావేశమై సమస్యలు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే గృహాలు నిర్మించుకున్న వారికి మున్సిపల్ అనుమతులు ఇప్పించడంతోపాటు ఇళ్ళ బిల్లులు మంజూరీ చేసేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రాసెస్ ప్రారంభమయ్యిందన్నారు. ఇంకా స్థలాలు పొందని వారికి ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉంటే స్థలాలు ఇప్పించడమే కాకుండా ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ స్థలం అందుబాటులో లేని పక్షంలో ప్రైవేటు స్థలాన్ని జర్నలిస్టులు కొనుగోలు చేసుకుంటే వారికి గృహాలను మంజూరు చేయించడమే కాకుండా జర్నలిస్టు కాలనీలో రోడ్లు, మురుగు కాల్వలు, తాగునీరు, విద్యుత్ తదితర వసతులు సమకూర్చే విధంగా కృషి చేస్తామన్నారు. సమావేశంలో ఆత్మ చైర్మరీ వినోద్ పాటిల్, మున్సిపల్ వైస్ చైర్మరీ దారం శంకర్, సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ

ఆపదలో అండగా నిలిచిన కానిస్టేబుల్ సత్యనారాయణ

మృతుడి ఇద్దరు కుమార్తెల భవిష్యత్తుకు ఆర్థిక భరోసా



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 27 (మీడియా టుడే):

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటు కున్నారు కానిస్టేబుల్ సత్యనా రాయణ. జగదేవ్‌పూర్ మండలం గొల్లపల్లికి చెందిన నాచారం భాస్కర్ గౌడ్ (37) గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతుడి కుమార్తెలు రక్షిత, అక్షితల భవిష్యత్తుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా ప్రతి బాలిక పేరిట ఏటా రూ.50 వేల చొప్పున 15 ఏళ్ల పాటు పొదుపు చేస్తానని ప్రకటించారు. గతంలో జగదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన సమయంలో భాస్కర్ గౌడ్‌తో ఏర్పడిన పరిచయాన్ని గుర్తు చేసుకుని, ఆయన కుటుంబానికి అండగా నిలవడం పట్ల స్థానికులు సత్యనారాయణను అభినందించారు.

రాధాకృష్ణ అవతారంలో గణనాథుడు

మట్టి విగ్రహంతో పర్యావరణ పరిరక్షణకు శివమ్ యూత్ పిలుపు



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 27: (మీడియా టుడే)

జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద శివాలయం సమీపంలో శివమ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 14 ఏళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్న యూత్ సభ్యులు.. ఈసారి రాధాకృష్ణ అవతారంలో మట్టి గణనాథుడిని రూపొందించి ప్రతిష్ఠించారు. ప్రత్యేక రూపంలో ఉన్న విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది.మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని యూత్ సభ్యులు తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహిత నిర్ణయాలకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, శేఖరరెడ్డి, వెంకట్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

సోమవారం సెప్టెంబర్ 28, 2026

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఎల్లమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా




హుస్నాబాద్ పట్టణంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా స్వచ్ఛతా హీ సేవా (ాఌా) 2026 కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఎల్లమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్‌పర్సన్ శ్రీమతి దండి లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ఎల్లమ్మ దేవాలయం హుస్నాబాద్ పట్టణానికి ముఖ్యమైన ఆధ్యాత్మిక మరియు పర్యాటక ప్రదేశమని, దేవాలయానికి వచ్చే భక్తులు దేవాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. చెత్తను ఇష్టానుసారంగా బయట వేయకుండా, దేవాలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన నిర్దేశిత ప్రదేశాల్లోనే చెత్తను వేయాలని కోరారు. పరిశుభ్రమైన హుస్నాబాద్ పట్టణం కోసం పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం చైర్‌పర్సన్ , వైస్ చైర్‌పర్సన్ , కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బందితో కలిసి ఎల్లమ్మ దేవాలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి చిత్తారి పద్మ గారు, కౌన్సిలర్లు పిల్లి తిరుపతి , బొలిశెట్టి రాజు, సంపత్ ,రమేష్ , శ్రీనివాస్ , వైద్యం కిరణ్, ప్రసాద్ , స్వరూప , కో–ఆప్షన్ సభ్యురాలు సరోజన , మున్సిపల్ అధికారులు ా× బాల ఎల్లం, జుజు రవి కుమార్, జవాన్లు సారయ్య, ప్రభాకర్, శ్రీకాంత్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ నిరసనలకు సన్నాహాలు

రేపు జిల్లా కేంద్రాల్లో ఆందోళనలు విజయవంతం చేయాలి: ఏఐసీసీ నాయకత్వం

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), సెప్టెంబర్ 27



ఓటర్ల జాబితా సవరణ (ా×=) పేరుతో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగిస్తు న్నారంటూ కేంద్ర ఎన్నికల సంఘం (జుజ×)పై కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపించారు. ఎన్నికల సంఘం ఏకపక్ష విధా నాలను నిరసిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ) తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు సెప్టెంబర్ 28న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలపై ఆదివారం ఉన్నతస్థాయి సన్నాహక జూమ్ సమావేశం నిర్వహించారు. ఏఐసీసీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (ూజజ) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డితో పాటు పలువురు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేపు జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఓట్లను తొలగించే ప్రయత్నాలను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోవాలని, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాల్లో పాల్గొని, ఓటర్ల జాబితా సవరణపై తమ అభ్యంతరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరుపై ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తూ సెప్టెంబర్ 28న జిల్లా కేంద్రాల్లో జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

బిఆర్ఎస్ గ్రామ శాఖ కన్వీనర్‌గా కాశబోయిన రాజు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నిక

చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 27



హుస్నాబాద్ నియోజకవర్గ మాజీఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం చిగురుమామిడి గ్రామ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరై పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. చిగురుమామిడి గ్రామ శాఖ నూతన కన్వీనర్‌గా కాశబోయిన రాజు యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్‌ను పార్టీ నాయకులు,కార్యకర్తలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు,పార్టీ మండల నాయకత్వానికి రాజు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. యువన్యాయవాది,మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,వార్డు మెంబర్లు పెనుకుల శ్రీనివాస్, నాగేల్లి హరీష్,మాజీ రైతుబంధు సభ్యులు పెనుకుల తిరుపతి, మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా,పార్టీ ప్రముఖులు చెరుకు సంజీవ్,బురుగు శ్రీకాంత్, బండారుపల్లి చంద్రం,పోటు సుధీర్, పోగాకుల శ్రీకాంత్, తాళ్లపల్లి అరవింద్,పెనుకుల శ్రీనివాస్, గౌరె శ్రీధర్, పెనుగుల సూర్య కిరణ్, గుడుగుల ఆంజనేయులు, సూర్య ప్రకాష్, సురేష్ తదితర బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జేరిపోతుల శ్రీనివాస్‌కు అంబేద్కర్ నేషనల్ అవార్డు

నేషనల్ అవార్డు రావడం పట్ల పలువురి హర్షం


చిగురుమామిడి మండల రిపోర్టర్: మీడియా టుడే, సెప్టెంబర్ 27



ఉల్లంపల్లి గ్రామానికి చెందిన డా.అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జేరిపోతుల శ్రీనివాస్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకి ఎంపిక అయ్యారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు ఎంపిక పత్రాన్ని శ్రీనివాస్ కు అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ శ్రీనివాస్ గత రెండు దశాబ్దాలుగా అంబేద్కర్ యువజన సంఘంలో పనిచేస్తూ అంబేద్కర్ సిద్ధాంతాన్ని అవగాహన కల్పించాలని, దళిత బహుజన ప్రజల అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాడని కొనియాడారు. నవంబర్ 15న ఢిల్లీలో జరిగే బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ సదస్సు సందర్భంగా శ్రీనివాస్ కు ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. కాగా తనకు అవార్డు రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ,అంబేద్కర్ భావజాలాన్ని మరింత వ్యాప్తి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు. తనకు అవార్డు రావడం కోసం సహకరించిన బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముక్కెర సంపత్ కుమార్ కు, జాతీయ కార్యాలయ కార్యదర్శి హెచ్. విష్ణు కు,రాష్ట్ర కార్యదర్శి కనుకుంట్ల విజయకుమార్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

భాజపా ఓబిసి మోర్చా జిల్లాకార్యదర్శిగా ఎం మొగిలి గౌడ్

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబరు 27



భూపాలపల్లి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా గణపురం మండల కేంద్రానికి చెందిన మాదాసు మొగిలి గౌడ్ ను నియమించినట్లు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన మాదాసు మొగిలి మాట్లాడుతూ ఓబీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. బీజేపీ ఓబీసీ మోర్చాను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనకు బాధ్యత అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి, జన్నె మొగిలి, వెన్నంపల్లి పాపయ్య, కన్నం యుగేందర్, నాగపూరి రాజమౌళి గౌడ్, ఎరుకల గణపతి, దుప్పటి భద్రయ్య, దొంగల రాజేందర్, శివరాత్రి వేణు, మంద మహేష్ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

వరంగల్ ఎయిర్ పోర్ట్ కు కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని సీఎంకు విజ్ఞప్తి

చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే సెప్టెంబర్ 27



తెలంగాణ ప్రజల హక్కుల కోసం,సామాజిక న్యాయం కోసం,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు వంగర మల్లేశం తెలిపారు. ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు వంగర మల్లేశం ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడితు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావడానికి తొలి దశ ఉద్యమంలో మలిదశ ఉద్యమంలో ఆయన త్యాగాలను గుర్తు చేసుకొని జయంతి కార్యక్రమం నిర్వహించారు. అలాగే వరంగల్ ఎయిర్ పోట్ కు స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మంచికట్ల కనకయ్య,ఉపాధ్యక్షుడు ఎన్నం వెంకటేశ్వర్లు,బైరీ శ్రీనివాస్,గజ్జెల రాములు, కూరపాటి కిషోర్, కూరపాటి దిలీప్,మెరుగు రాజేశం,ఇతరులు పాల్గొనారు.


అంతగిరిలో వీరనారి ఐలమ్మకు ఘన నివాళి

విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే, సెప్టెంబర్ 27



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలో ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తి చిరస్మరణీయమన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు, టెంపుల్ చైర్మన్ కోలపురి అనంతగిరి, అంతగిరి వినయ్ కుమార్, తీగల భాగ్యలక్ష్మిస్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





ఆటో-బైక్ ఢీకొని సీనియర్ జర్నలిస్టుకు తీవ్ర గాయాలు

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 26 (మీడియా టుడే):

ఆటో–బైక్ ఢీకొన్న ప్రమాదంలో సీనియర్ జర్నలిస్టు ఖాజాకు తీవ్ర గాయాలయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డు వద్ద ఆదివారం ప్రమాదవశాత్తు ఆటో–బైక్ ఢీకొనడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన చికిత్స కోసం 108 వాహనంలో మహబూబ్‌నగర్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఖాజా ఆరోగ్య పరిస్థితిని జర్నలిస్టు సంఘం ప్రతినిధులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

పిఆర్ జిటి ఏ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన జిల్లా కమిటీ ఏర్పాటు

అన్ని యాజమాన్య గురుకుల ఉపాధ్యాయుల సంక్షేమమే పి ఆర్ జి టి ఏ ప్రధాన ధ్యేయం

భూపాలపల్లి/ మీడియా టుడే , సెప్టెంబర్ 27




హనుమకొండ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్ (పి ఆర్ జి టి ఏ) ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్ గురుకుల సొసైటీలకు చెందిన ఉపాధ్యాయులతో జిల్లా కమిటీ నిర్మాణ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని యాజమాన్య గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు, హక్కులు, సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా 24 మంది సభ్యులతో పి ఆర్ జి టి ఏ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. నూతన కమిటీకి అధ్యక్షులుగా సిహెచ్. రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా బి . రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా సిహెచ్.అశోక్, అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్. శ్రీనివాస్, కార్యదర్శిగా మం ఏ. హాషీమ్ లను ఎన్నికయ్యారు. ఇతర సభ్యులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

అన్ని యాజమాన్య గురుకులఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని యాజమాన్య గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. వివిధ గురుకుల సొసైటీల ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ, వారి హక్కులు, సంక్షేమం సమస్యల పరిష్కారం కోసం పి ఆర్ జి టి ఏ ఆధ్వర్యంలో నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. ప్రధాన డిమాండ్ల సాధనకు నిరంతర పోరాటం ఈ సమావేశంలో పి ఆర్ జి టి ఏ రాష్ట్ర అధ్యక్షులు వేమిరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని యాజమాన్య గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పి ఆర్ జి టి ఏ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గురుకుల వ్యవస్థలో పరిపాలనా సమన్వయం మరింత మెరుగుపడేందుకు ఉమ్మడి గురుకులాల కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు, 010 పద్దు ద్వారా జీతాల చెల్లింపు, గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల జారీ, కేర్‌టేకర్ల నియామకం, గురుకుల ఉపాధ్యాయుల ఆత్మగౌరవం మరియు సాధికారత వంటి ప్రధాన అంశాలపై సంఘం తన కార్యాచరణను కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. మరింత బలోపేతంగా పి ఆర్ జి టి ఏ కార్యకలాపాలుజయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీ ఏర్పాటుతో జిల్లాలోని అన్ని యాజమాన్య గురుకుల ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ, వారి సమస్యలను సమర్థవంతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు పి ఆర్ జి టి ఏ మరింత బలోపేతంగా పనిచేస్తుందని రాష్ట్ర నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ జిటిఏ రాష్ట్ర నాయకులు గుర్రం రమేష్ గౌడ్, డాక్టర్ ×.నిర్మలానందం, కమటం నాగేశ్వరరావు, పానుగంటి విజయ్, సంజీవరెడ్డి, పగుడాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక రంగం అభివృద్ధికి కృషి



రాయికల్–మీడియా టుడే–సెప్టెంబర్ 27:

పర్యాటక రంగం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలోని త్రికూటాలయం (గుడికోట)లో ఆదివారం జిల్లా పర్యాటక యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ రాజా గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఇందులో జిల్లాలోని 20మండలాలకు సంబంధించిన వ్యాసరచన, పెయింటింగ్, వకృత్వ పోటీలలో గెలుపొందిన 250మంది విద్యార్థిని విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు, ప్రశంసాపత్రాలు, మెడల్స్ ను అందజేశారు. 50మంది కల్చరల్ విభాగంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు కూడా ప్రశంసా పత్రాలు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యాటక పురావస్తు శాఖ సహకారంతో ప్రణాళికలకు అనుగుణంగా గుడికోటను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యకమంలో మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్, డిఈఓ రాము, పర్యాటక క్రీడల అధికారి రవికుమార్, కమిషనర్ మనోహర్ గౌడ్, వైస్ చైర్మన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి, తహశీల్దార్ నాగార్జున, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మల్లారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీధర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పార్కింగ్ వివాదం.. బైక్‌కు పెట్రోల్ పోసి నిప్పు!

బెదిరించిన రోజే రాత్రివేళ ద్విచక్రవాహనం దహనం చేసినట్లు ఫిర్యాదు

కుటుంబ సభ్యులను దూషించి, ప్రాణహాని బెదిరింపులకు పాల్పడ్డాడని ఆరోపణ

మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 27:



రామంతాపూర్‌లో పార్కింగ్ విషయంలో జరిగిన వివాదం ద్విచక్రవాహనం దహనానికి దారితీసినట్లు ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు అందింది. రామశంకర్‌నగర్‌కు చెందిన విద్యుత్ ఇంజినీర్ భరదే సాయికిరణ్ ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 26న ఉదయం 9.30 గంటల సమయంలో తన ద్విచక్రవాహనం (టీఎస్09ఈఈ6365)ను మహ్మద్ పాషా ఇంటి ముందు గోడ పక్కన నిలిపినట్లు సాయికిరణ్ తెలిపాడు. ఈ సమయంలో అశ్వక్ అహ్మద్ పార్కింగ్ విషయమై తనతో గొడవపడి, తన తల్లి లలిత, భార్య లిఖితను దూషించడంతో పాటు బైక్‌కు పెట్రోల్ పోసి నిప్పంటిస్తానని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో భద్రత కోసం బైక్‌ను మహేశ్ ఇంటి ముందు నిలిపినట్లు తెలిపాడు. అయితే అదే రోజు రాత్రి 11.20 గంటల సమయంలో అశ్వక్ అహ్మద్ మరో వ్యక్తితో కలిసి వచ్చి పెట్రోల్ పోసి బైక్‌కు నిప్పంటించినట్లు ఆరోపించాడు. ఈ ఘటనను మహేశ్ గమనించాడని, బైక్ నుంచి వెలువడిన పొగ ఇంట్లోకి వెళ్లడంతో తన ఇంటి పైపులు దెబ్బతిన్నాయని తెలిపాడు. అశ్వక్ అహ్మద్ గతంలోనూ 2025 అక్టోబర్ 19న కవలిపురపు నాగమురళీకృష్ణకు చెందిన కారుకు పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు సాయికిరణ్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై క్రైం నంబర్ 1221/2025గా కేసు నమోదైనట్లు తెలిపాడు. తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, కాలనీలోని ఇతరులను కూడా అశ్వక్ అహ్మద్ బెదిరిస్తున్నాడని ఆరోపిస్తూ పోలీసులను ఆశ్రయించాడు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరాడు.

పలువురిని పరామర్శించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27



గణపురం మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన పలువురు వివిధ కారణాల తో మృతిచెందగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పీట్ల రంజిత్ తెలిపిన వివరాల ప్రకారం. సముద్రాల రాకేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఓదెల బసవయ్య, అనారోగ్యంతో మృతి చెందగా గంధం ఓధాకర్ అనారోగ్యంతో బాధపడుతుంటే పరామర్శించారు. మృతిచెందిన కుటుంబాలను పరామర్శించి ఎమ్మెల్యే వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, పేద కుటుంబాలకు సహాయం అందే విధంగా చూస్తానని పేద బడుగు,బలహీన వర్గాలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం పిఏసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్, సీతారాంపురం గ్రామ సర్పంచ్ తోట రాకేష్, నాయకులు మారినేని ఉపేందర్ రావు, మేకల పూర్ణచందర్, గంధం సురేష్, సముద్రాల రవి, గంధం మల్లేష్, కాసర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్ వివాదం.. బైక్‌కు పెట్రోల్ పోసి నిప్పు!

బెదిరించిన రోజే రాత్రివేళ ద్విచక్రవాహనం దహనం చేసినట్లు ఫిర్యాదు

కుటుంబ సభ్యులను దూషించి, ప్రాణహాని బెదిరింపులకు పాల్పడ్డాడని ఆరోపణ

మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్ 27:





రామంతాపూర్‌లో పార్కింగ్ విషయంలో జరిగిన వివాదం ద్విచక్రవాహనం దహనానికి దారితీసినట్లు ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు అందింది. రామశంకర్‌నగర్‌కు చెందిన విద్యుత్ ఇంజినీర్ భరదే సాయికిరణ్ ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 26న ఉదయం 9.30 గంటల సమయంలో తన ద్విచక్రవాహనం (టీఎస్09ఈఈ6365)ను మహ్మద్ పాషా ఇంటి ముందు గోడ పక్కన నిలిపినట్లు సాయికిరణ్ తెలిపాడు. ఈ సమయంలో అశ్వక్ అహ్మద్ పార్కింగ్ విషయమై తనతో గొడవపడి, తన తల్లి లలిత, భార్య లిఖితను దూషించడంతో పాటు బైక్‌కు పెట్రోల్ పోసి నిప్పంటిస్తానని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో భద్రత కోసం బైక్‌ను మహేశ్ ఇంటి ముందు నిలిపినట్లు తెలిపాడు. అయితే అదే రోజు రాత్రి 11.20 గంటల సమయంలో అశ్వక్ అహ్మద్ మరో వ్యక్తితో కలిసి వచ్చి పెట్రోల్ పోసి బైక్‌కు నిప్పంటించినట్లు ఆరోపించాడు. ఈ ఘటనను మహేశ్ గమనించాడని, బైక్ నుంచి వెలువడిన పొగ ఇంట్లోకి వెళ్లడంతో తన ఇంటి పైపులు దెబ్బతిన్నాయని తెలిపాడు. అశ్వక్ అహ్మద్ గతంలోనూ 2025 అక్టోబర్ 19న కవలిపురపు నాగమురళీకృష్ణకు చెందిన కారుకు పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు సాయికిరణ్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై క్రైం నంబర్ 1221/2025గా కేసు నమోదైనట్లు తెలిపాడు. తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, కాలనీలోని ఇతరులను కూడా అశ్వక్ అహ్మద్ బెదిరిస్తున్నాడని ఆరోపిస్తూ పోలీసులను ఆశ్రయించాడు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరాడు.

రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు

రాయికల్–మీడియా టుడే–సెప్టెంబర్ 27:



రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలో పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ మాట్లాడుతూ దేశంలో గాంధీ తర్వాత కొండా లక్ష్మణ్ ను బాపూజీ అని పిలుస్తారని... స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో పాల్గొన్న గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. తొలి దశ ఉద్యమంలో భాగంగా మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలిన విలువలు కలగిన రాజకీయ నాయకుడని కొనియాడరు. ఈ కార్యకమంలో పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం అధ్యక్షులు బోగ రాజేశం, సామల్ల సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘ సభ్యులు, అష్టమ వాడ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

రాయికల్–మీడియా టుడే–సెప్టెంబర్ 27:



రాయికల్ మండలం భూపతి పూర్ గ్రామంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య ఆధ్వర్యంలో గ్రామస్థుల సహకరంతో ఆదివారం విద్యార్థులతో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేలా అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వస్త్ర సంచులు, పేపర్ బ్యాగులు, పునర్వినియోగ వస్తువులను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన మహేందర్, ఉపసర్పంచ్ మూగల సంజీవచారి, కార్యదర్శి ఆదిత్య రాజ్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్, వార్డ్ మెంబెర్ మంత్రి కొమురయ్య, సోమ రమేష్ రెడ్డి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, అన్నవేణి వేణు, కొమురయ్య, రమేష్ రెడ్డి, సత్యనారాయణ, కృష్ణారెడ్డి, మారుతి, వేంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

వయోజనుల్లో అక్షరాస్యత పెంచేందుకు ఉల్లాస్ పరీక్ష

రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 27:



వయోజనుల్లో అక్షరాస్యతను పెంపొందించమే ఉల్లాస్ పరీక్ష లక్ష్యమని అన్నారు. రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, చైర్మన్ కట్కం రవీందర్ ఆధ్వర్యంలో ఉల్లాస్ పరీక్ష నిర్వహించారు. ఇందులో 180మంది పరీక్ష రాసినట్లు మెప్మా టీఎంసీ రాధా తెలిపారు. అక్షరాస్యతతో పాటు ఆర్థిక, డిజిటల్, జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం ద్వారా వయోజనుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాత్ర చేయాలి అంటే నాకు చాలా భయమేసింది : ప్రియదర్శి



దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో తెరకెక్కిన నాని హీరోగా నటించిన మూవీ ది ప్యారడైజ్ . మోహన్ బాబు విలన్‌గా నటించగా.. కయాదు లోహర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషించింది. ది ప్యారడైజ్‌ను తెలుగు రాష్ట్రాల్లో ఉన్న నాని అభిమానులు ఫుల్ ఎంజాయ్ చేస్తుండగా.. ప్రత్యేకించి ఈ సినిమాలో వచ్చే కేసీఆర్ పాత్ర శంకరన్నకు తెలంగాణ ప్రజలు బాగా కనెక్ట్ అవుతున్నారు. సక్సెస్ ఈవెంట్‌లో ప్రియదర్శి తాను పోషించిన శంకరన్న పాత్ర గురించి ఆసక్తికర విషయాలు చెప్పాడు. ఒక నటుడిగా నన్ను నేను ఆవిష్కరించుకోవాలని నాకు పొట్టు పొట్టు ఆకలి ఉంది. అప్పుడొక షేర్ ఫోన్ చేసిండు. ఫోన్ చేసి శంకరన్న పిలుస్తుండు రా అంటే.. మా దొర మా షేర్ శ్రీకాంత్ ఫోన్ చేసి కేసీఆర్ పాత్ర చేయాలి అంటే నాకు చాలా భయమేసింది.. కానీ భయమేసినప్పుడే కదా చాలెంజ్ విలువ ఏంటో తెలిసేది. అప్పుడే కాదనకుండా శంకరన్న పాత్ర తీసుకోవడం జరిగింది. శంకరన్న వేసుకునే బట్టలు ఎక్కడ దొరుకుతాయో వెతికి మరీ పోయి అబిడ్స్‌లో కొన్నడు. ఆ బట్టలు ఎట్లుండాలే.. ఏం చేయాలే.. చెప్పులు ఎట్లా వేసుకుంటడు. ఆ వాచ్ ఎట్లా పెట్టుకోవాలి. తర్వాత మా మేకప్ టీం.. ప్రోస్తటిక్ టీం చాలా మంది శంకరన్నను తయారు చేసిండు. అది ఒక్క రోజులో వచ్చింది కాదు.. దాని వెనుకాల చాలా రీసెర్చ్ ఉండేది. చాలా పనితనం ఉండే.. చాలా నైపుణ్యం ఉండేనని చెప్పుకొచ్చాడు ప్రియదర్శి.

హైదరాబాద్‌లో మెగాస్టార్ చిరంజీవి కొత్త మల్టీప్లెక్స్..

సంక్రాంతి 2027కి గ్రాండ్ ఓపెనింగ్?

మెగాస్టార్ చిరంజీవి సినిమాలతోనే కాకుండా థియేటర్ వ్యాపారంలోనూ అడుగులు వేస్తున్న విషయం తెలిసిందే. ఆసియన్ సినిమాస్‌తో కలిసి హైదరాబాద్‌లో భారీ స్థాయిలో మల్టీప్లెక్స్ నిర్మాణానికి ఆయన భాగస్వామ్యం కావడం ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా ప్రపంచంలోనే అతిపెద్ద తెరను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతున్నారనే వార్త బయటకు వచ్చినప్పటి నుంచి నగరంలోని సినీ అభిమానుల్లో దీనిపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో నిర్మించనున్న ఈ భారీ మల్టీప్లెక్స్ ప్రాజెక్టు పూర్తయ్యేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉండటంతో.. ఈలోగా హైదరాబాద్‌లో మరో మల్టీప్లెక్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఆసియన్ సినిమాస్, చిరంజీవి నిర్ణయించినట్లు తాజా సమాచారం. ఈ కొత్త మల్టీప్లెక్స్‌కు 'ఆసియన్ మెగాస్టార్ సినీప్లెక్స్' అనే పేరు పెట్టనున్నట్లు ప్రచారం జరుగుతోంది.నగర పర్యటనలను అన్వేషించండి సంక్రాంతి 2027 సందర్భంగా ఈ కొత్త మల్టీప్లెక్స్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ.. ఈ వార్త ప్రస్తుతం సినీ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది..తాజా సమాచారం ప్రకారం హైదరాబాద్‌లోని కుషాయిగూడ ప్రాంతంలో ఉన్న టల్లూరి థియేటర్లను ఆసియన్ సినిమాస్, చిరంజీవి భాగస్వామ్యం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఉన్న థియేటర్లను ఆధునిక హంగులతో పునరుద్ధరించి, కొత్త రూపంలో ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకురావడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం.పాత థియేటర్లను పూర్తిగా ఆధునీకరించి మల్టీప్లెక్స్ తరహాలో మార్చడం, ప్రేక్షకులకు మెరుగైన ధ్వని, చిత్ర ప్రదర్శన అనుభూతిని అందించేలా సాంకేతిక మార్పులు చేయడం వంటి పనులు చేపడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఇందులో ఎన్ని తెరలు ఉంటాయి, సీటింగ్ సామర్థ్యం ఎంత, ఏయే సాంకేతిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి వంటి వివరాలు ఇంకా పూర్తిగా వెల్లడికాలేదు. ఇదిలా ఉంటే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో నిర్మించనున్న భారీ మల్టీప్లెక్స్‌పై కూడా అంచనాలు కొనసాగుతున్నాయి. ఆసియన్ సినిమాస్‌తో కలిసి చిరంజీవి ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం కావడంతో దీనికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఏర్పడింది. ప్రపంచంలోనే అతిపెద్ద తెరను ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. అలాంటి భారీ ప్రాజెక్టు నిర్మాణానికి సహజంగానే ఎక్కువ సమయం అవసరం కావడంతో..



కుషాయిగూడలోని థియేటర్లను ఆధునీకరించి ముందుగా మరో మల్టీప్లెక్స్‌ను ప్రారంభించాలనే ఆలోచన చేసినట్లు తెలుస్తోంది. దీంతో హైదరాబాద్‌లో చిరంజీవి పేరు మీద మరో సినిమా వేదిక అందుబాటులోకి రానుందనే ప్రచారం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.చిరంజీవి అభిమానులతో పాటు హైదరాబాద్‌లోని సినీ ప్రేక్షకులు ఈ కొత్త మల్టీప్లెక్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

గాంధీ జయంతి కానుకగా

ప్రేక్షకుల ముందుకు 'ప్రేమనే ఊరిలో'!



కన్నడ నాట సంచలన విజయం సాధించిన ప్రతిష్టాత్మక చిత్రం 'ప్రేమనే ఊరిలో' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను మైమరిపించడానికి సిద్ధమైంది. మహారత్న ప్రొడక్షన్స్, ఎస్‌కే పిక్చర్స్ మరియు వనిల్లా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై ప్రముఖ నిర్మాతలు చందు శ్రీనివాస్, సురేష్ కొండేటి, మమత దేవేంద్ర ఎం సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. మనోజ్ కుమార్ అత్యంత ఆసక్తికరమైన కథ, కథనాలతో ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీరామ్, రమిక శివు, తపస్విని పూనాచ, రంగాయణ రఘు తదితరులు ముఖ్య పాత్రల్లో నటించిన ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీపై ఇండస్ట్రీలో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే సెప్టెంబర్ 25న కన్నడలో విడుదలైన ఈ చిత్రం అక్కడ బాక్సాఫీస్ వద్ద విజయం సాధించడమే కాకుండా, థియేటర్లలో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతోంది. కన్నడ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఈ చిత్రాన్ని గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. భారతీయ సినీ రంగాన్ని షేక్ చేసిన 'కేజీఎఫ్', 'కాంతార' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు డైలాగ్స్ అందించిన హనుమాన్ చౌదరి ఈ సినిమాకు బలమైన సంభాషణలు రాయడం విశేషం.ప్రపంచ పటాలు పరిశీలించండి ప్రముఖ గేయ రచయిత రాంబాబు గోసాల రాసిన అద్భుతమైన పాటలకు సునద్ గౌతమ్ అందించిన స్వరాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఇప్పటికే మార్కెట్లోకి విడుదలైన ఈ చిత్రంలోని పాటలు, టీజర్ మరియు ట్రైలర్‌కు సోషల్ మీడియాలో విశేషమైన స్పందన లభించింది. విజువల్స్ పరంగా సినిమాను అత్యంత సుందరంగా మలిచిన రాజ్‌కాంత్ ఎస్.కె సినిమాటోగ్రఫీ, హర్షిత్ ప్రభు ఎడిటింగ్ వర్క్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. కర్ణాటకలో సాధించిన ఘనవిజయం తరహాలోనే తెలుగు ప్రేక్షకులు కూడా ఈ ప్రేమకథా చిత్రాన్ని ఆదరిస్తారని మేకర్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

తమన్నా ఖాతాలో మరో డిజాస్టర్!

ముంబై నుంచి వచ్చి టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి తమన్నా భాటియా. తెలుగు సినిమాలతోనే అగ్ర కథానాయికగా ఎదిగిన ఆమెకు ప్రేక్షకులు ముద్దుగా 'మిల్కీ బ్యూటీ' అనే ట్యాగ్ ఇచ్చారు. అప్పట్లో స్టార్ హీరోల సరసన వరుస అవకాశాలు అందుకున్న తమన్నా.. దక్షిణాది సినిమాల్లో తన కెరీర్‌ను బలంగా నిర్మించుకున్నారు. అయితే బాలీవుడ్‌లో మాత్రం హీరోయిన్‌గా ఆమెకు ఆశించిన స్థాయిలో విజయాలు దక్కడం లేదనే చర్చ జరుగుతోంది. తాజాగా సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటించిన 'ది వాన్' సినిమాలో తమన్నా కథానాయికగా కనిపించారు. అయితే ఈ సినిమాకు ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని సినీ విశ్లేషకుల సమీక్షలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా సినిమాలో తమన్నా పాత్రకు పెద్దగా ప్రాధాన్యం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కథ మొత్తం హీరో చుట్టూ తిరుగుతుండగా, తమన్నా పాత్ర పరిమితంగానే కనిపించిందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ది వాన్' కథ విషయానికి వస్తే.. సిద్ధార్థ్ మల్హోత్రా ఇందులో నాస్తికుడైన వ్యక్తి పాత్రలో కనిపించారు. అడవిలో తమ కుటుంబానికి సంబంధించిన స్థలం విషయంలో అన్నదమ్ముల మధ్య వివాదం తలెత్తడంతో హీరో తన సొంతూరికి వెళ్తాడు. ఆ ప్రాంతంలో రాత్రివేళ అడవిలోకి వెళ్తే వనదేవత ఆగ్రహిస్తుందనే నమ్మకం ఉంటుంది. అలాంటి నమ్మకాలను విశ్వసించని హీరో ఎదుర్కొనే పరిస్థితుల చుట్టూ సినిమా కథ సాగుతుంది. ఇందులో తమన్నా హీరో భార్యగా నటించారు. అయితే ఈ సినిమాలో తమన్నా పాత్రకు కథలో పెద్దగా ప్రాధాన్యం లేదని కొందరు విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. సినిమా లో ఆమె కనిపించే పాటకు మాత్రం మంచి స్పందన వస్తోందని చెబుతున్నారు. కానీ కథానాయికగా ఆమె నటన గురించి పెద్దగా చర్చ జరగడం లేదనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇక తమన్నా బాలీవుడ్ కెరీర్‌ను పరిశీలిస్తే.. ప్రత్యేక పాటల విషయంలో మాత్రం ఆమెకు మంచి విజయాలు దక్కాయి. 'స్త్రీ 2', 'రైడ్ 2' వంటి సినిమాల్లో ఆమె చేసిన ప్రత్యేక పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే పూర్తి స్థాయి కథానాయికగా చేసిన సినిమాలు మాత్రం వరుసగా నిరాశపరిచిన పరిస్థితి కనిపిస్తోంది. 'లస్ట్ స్టోరీస్ 2'లో విజయ్ వర్మతో కలిసి నటించిన తమన్నా అప్పట్లో రొమాంటిక్ సన్నివేశాలతో వార్తల్లో నిలిచారు. ఆ తర్వాత 'ప్లాన్ ఎ ప్లాన్ బి', 'బబ్లీ బౌన్సర్' వంటి ప్రాజెక్టులు కూడా ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాయి. ఇప్పుడు 'ది వాన్' కూడా అదే జాబితాలో చేరిందనే చర్చ మొదలైంది.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103